జూన్ - 2019 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక



## చిన్నారి పిల్లల స్వప్నలోకం! మన బడి! ప్రభుత్వ బడి!

## నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు

# SWARNANDHRA

## COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (SCET)

(ESTD – 2001)
(AUTONOMOUS)

SEETHARAMPURAM, NARSAPUR – 534 280, W.G.DIST
ECE branch Accredited by NBA, AICTE, New Delhi & **NAAC** with **'A'** Grade (3.32 CGPA)
Approved by AICTE and Permanent Affiliation to JNTUK, KAKINADA
☎08814 -240588,240599(O) 240958 (Fax)
98491 24491 (Secretary)

**EAMCET/ECET/ICET/POLYCET CODES : SWRN& SWRN2**
**PGECET : SWRN1**

**Website : www.swarnandhra.ac.in**






**UG COURSES : EAMCET CODE : SWRN**

| | |
|---|---|
| 1. ECE | : 180 |
| 2. CSE | : 120 |
| 3. EEE | : 120 |
| 4. MECH. | : 120 |
| 5. IT | : 60 |
| 6. CIVIL | : 60 |

**2ND SHIFT : EAMCET CODE : SWRN2**

| | |
|---|---|
| 1. ECE | : 60 |
| 2. CSE | : 60 |
| 3. MECH | : 60 |

**PG COURSES : ICET CODE : SWRN**

| | |
|---|---|
| 1. MCA | : 60 |
| 2. MBA | : 60 |

**M.TECH. COURSES : PGECET CODE : SWRN1**

| | |
|---|---|
| 1. M. Tech (VLSI) | : 18 |
| 2. M.Tech (CSE) | : 18 |
| 3. M. Tech (CAD/CAM) | : 18 |
| 4. M. Tech (Power Ele.) | : 18 |
| 5. M.Tech.(Structural Engg) | : 18 |

**DIPLOMA(2ND SHIFT) : POLYCET CODE : SWRN**

| | |
|---|---|
| 1.DECE | : 60 |
| 2. DCME | : 60 |
| 3.DEEE | : 60 |
| 4.DME | : 120 |

- **2000 Computer terminals in LAN for Library, Laboratories & Internet.**
- **Central Library, Digital Library, e-classrooms & Video Lectures.**
- **Smart Boards for Teaching and Learning Process.**
- **Well experienced staff with a student, staff ratio of 1:15.**
- **Placement & Career Guidance Cell for students.**
- **Mineral Water Plants to provide safe & purified drinking water (capacity 3000 Ltrs per hour).**
- **Canteen in the college campus.**

# SWARNANDHRA

## INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY (SIET)

**(ESTD – 2007)**

SEETHARAMPURAM,NARSAPUR – 534 280, W.G.DIST.
Accredited by **NAAC** with **'A'** Grade (3.04 CGPA),
Approved by AICTE and Affiliated to JNTU, KAKINADA
☎08814 -240462,240465(O) 240466 (Fax)
9908158158

**EAMCET / ECET / ICET / POLYCET CODE : SIET**
**PGECET : SIET1**

**Website : www.swarnandhra.edu.in**





**UG COURSES : EAMCET CODE : SIET**

| | |
|---|---|
| 1. ECE | : 120 |
| 2. CSE | : 120 |
| 3. EEE | : 60 |
| 4. MECH. | : 120 |

**PG COURSES : ICET CODE : SIET**

| | |
|---|---|
| 1. MBA | : 60 |

**M.TECH. COURSES : PGECET CODE : SIET1**

| | |
|---|---|
| 1. M.Tech.(CSE) | : 18 |
| 2. M.Tech.(Communication Systems) | : 18 |
| 3. M.Tech.(Thermal Engineering) | : 18 |

**DIPLOMA(2ND SHIFT) : POLYCET CODE: SIET**

| | |
|---|---|
| 1. DEEE | : 60 |
| 2. DME | : 60 |

- **Fresh and nutritious food.**
- **Fully equipped Labs supported by UPS.**
- **Generators of 250 KVA (1 No.) & 82.5 KVA (3 Nos.).**
- **Bus facility (81 Buses for Students & Staff) from Narsapur To (Bhimavaram, Tanuku, Ravulapalem & Rajol.**
- **Separate Hostel accommodation for Boys & Girls in campus with round the clock hot water facility.**
- **100Mbps internet facility 1:1 dedicated Line, Wireless access for Campus & Hostels.**

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

జూన్ – 2019

సంపుటి-45 సంచిక : 06



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు – ప్రధాన సంపాదకులు

పి.బాబురెడ్డి – సంపాదకవర్గ సభ్యులు

షేక్ సాబ్జీ – సంపాదకవర్గ సభ్యులు

కె.సంజీవరెడ్డి – సంపాదకవర్గ సభ్యులు

యం.వెంకటేశ్వరరెడ్డి – సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | | |
|---|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - | 04 |
| పాఠశాల విద్యారంగంలో.... | - | 05 |
| నూతన జాతీయ విద్యా విధానం.... | - | 07 |
| పదవ తరగతి పరీక్షా ఫలితాలు | - | 09 |
| విద్యారంగ విధానాలు | - | 11 |
| కష్టజీవికి ఇరువైపులా.... | - | 13 |
| 2019 ఎన్నికలు | - | 15 |
| ఫిజికల్ సైన్స్ సిలబస్‌లో మార్పులు | - | 16 |
| కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలో | - | 17 |
| ప్రశ్నోత్తరాలు | - | 19 |
| ఎన్ఎఫ్‌డబ్ల్యుటి జాతీయ కార్యవర్గం | - | 20 |
| ఉద్యమవార్తలు | | |
| సదస్సులు - సమావేశాలు | - | 22 |
| ఉద్యమ శిక్షణ తరగతులు | - | 24 |
| డిపార్ట్‌మెంట్ పరీక్షల శిక్షణా తరగతులు | - | 28 |
| దాచూరి వర్ధంతి సభలు | - | 29 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - | 32 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

**Union Bank online**
A/c No.**346402010025027**
IFSC Code : **UBIN0534641**

**ఐక్య ఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya1975@gmail.com


# పాఠశాలలను సమాజంతో మిళితం చేద్దాం

నూతన విద్యాసంవత్సరం ప్రారంభం అవుతోంది. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుతీరింది. కేంద్రంలో పాత ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే బాధ్యత ప్రభుత్వాలు చేపట్టాల్సిన అవసరం వుంది. ఎన్నికలముందు ఇచ్చిన హామీలను అమలు చేసేదానికి పూనుకోవాలి. ప్రభుత్వాలు మారినప్పుడు సహజంగానే కొన్ని విధానాలలో మార్పులొస్తాయి.

ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా ప్రభుత్వ విద్యారంగానికి మేలుచేసే అంశాలను స్వాగతిస్తాం. అమ్మఒడి లాంటి పథకాలు అమలు తీరులో ఎలా వుంటుందో చూడాలి. ఈ పథకం ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం చేయాలని యుటియఫ్ కోరుతోంది.

కేంద్రస్థాయిలో నూతన విద్యా విధానం ముసాయిదా విడుదల చేశారు. వాటిలో కొన్ని అంశాలు స్వాగతించేవిధంగా ఉన్నా, కొన్నింటిపై లోతుగా చర్చ జరగాలి.

గత కొన్ని సంవత్సరాలుగా పదోన్నతులులేక చాలా పోస్టులు ఖాళీగా వున్నాయి. అనేక పాఠశాలలో మౌలిక వసతులలేమి స్పష్టంగా కనిపిస్తోంది. నూతన ప్రభుత్వమైనా ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ఎస్‌సిఇఆర్‌టి వారు అకడమిక్ క్యాలెండర్ విషయంలో సంఘాలు, విద్యారంగ నిపుణులు ఇచ్చే సూచనలను పాటించాలి. ఒకసారి విడుదలచేసిన క్యాలెండర్‌ను యధావిధిగా అమలు చేయడంలో ప్రతి సంవత్సరం వైఫల్యం కనిపిస్తోంది. ఈ సంవత్సరమైనా అలాంటిది లేకుండా అకడమిక్ క్యాలెండర్‌ను యధాతథంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

గత సంవత్సరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆ ఒరవడి ఈ సంవత్సరం కూడా కొనసాగాల్సిన అవసరం వుంది. మన పాఠశాలలవైపు విద్యార్థులు ఆకర్షితులయ్యేవిధంగా చర్యలు చేపట్టాలి.

పాఠశాలలు పున:ప్రారంభంకాగానే మన పాఠశాలల్లో పిల్లలను చేర్పించేదానికి ఉపాధ్యాయులు కర్తవ్యోన్ముఖులు కావాలి. ఆయా ప్రాంతాలలోని ప్రతి తల్లిదండ్రిని కలిసి మన పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఆ మేరకు మన కృషి వుంటుందనే భరోసా ఇవ్వాలి. పేద బిడ్డలకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం సక్రమంగా అందుతున్నాయో లేదో గమనించాలి. పాఠశాలలను ఆకర్షణీయంగా తయారు చేసుకోవాలి. విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వం చేస్తున్న రేషనలైజేషన్‌కు మన చర్యల ద్వారా సమాధానం చెప్పాలి. పిల్లల సంఖ్య పెరిగితే మన సంఖ్య పెరుగుతుంది. మన సంఖ్య పెరిగితే మన గొంతు మరింత పదునెక్కుతుంది. తద్వారా మన సమస్యలపై గళమెత్తే సామర్థ్యం పెరుగుతుందని గమనించాలి.

ప్రభుత్వ పాఠశాలలంటే మనవి అనే భావన సమాజంలో పెంపొందించాలి. పాఠశాల కార్యక్రమాలలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలి. తద్వారా మాత్రమే ప్రభుత్వ విద్యారంగాన్ని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకో గలుగుతాం. అందుకే పాఠశాలలను సమాజంతో మిళితం చేద్దాం. ☯

# జాతీయం అంతర్జాతీయం

### మధ్యాహ్న భోజన పథకం-అక్షయపాత్ర

పిల్లలకి స్కూల్లో పెట్టే భోజనం ఒకరకంగా రాజకీయీకరణ మరో రకంగా కార్పొరేటీకరణ చెందుతోంది. పిల్లలకు ఇష్టమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని, వేడిగా అందించడం కాకుండా ఒక సాంస్కృతిక అంశాన్ని వండి వార్చడం గా మధ్యాహ్న భోజన పథకం మారింది. కర్ణాటకలో 2814 స్కూళ్లలో 4.43 లక్షల పిల్లలకు ఎర్రగడ్డ, తెల్లగడ్డ లేకుండా రుచీపచీ లేని ఆహారాన్ని అక్షయ పాత్ర సంస్థ ద్వారా అందిస్తున్నారు. జనస్వాస్థ్య అభియాన్ లాంటి అనేక సంస్థలు భోజన పథకంలో మతపర అంశాలు ఏమిటి అని ప్రశ్నిస్తూ ఆ సంస్థతో కాంట్రాక్టు రద్దు చేయాలని డిమాండ్ చేసినా కదలిక లేదు. పైగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ న్యూట్రిషన్ అక్షయపాత్రను సమర్థించడంతో పిల్లలు తిన్నా తినకపోయినా కొనసాగిస్తున్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఆహార కమిషన్ 2018 డిసెంబర్‌లో "చాలామంది పిల్లలు అక్షయపాత్ర అందించే ఆహారం తినడం లేదని, తిన్న వారు కూడా చాలా తక్కువ తింటున్నారని, ఇది పిల్లల ఎదుగుదలకు నష్టమని"చెప్పినా పట్టించుకోలేదు. ఇంట్లో తినేదే వాళ్ల ఆహార సంస్కృతి. దీన్ని కొనసాగించాలని 10 సంఘాలు 94 మంది నిపుణులతో కలిసి నేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫర్ న్యూట్రిషన్ కు లేఖ రాశారు.

ఇలా ప్రక్క రాష్ట్రంలో గోలగోలగా వున్నా మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పజెప్పాలని నిర్ణయించడం ఆందోళన కలిగించే అంశం. ఇది పేద పిల్లల ఆరోగ్యంపై, చదువుపై తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తుంది.

### NEPడ్రాఫ్టును HRDకు అందించిన కస్తూరిరంగన్

జాతీయ విద్యా విధానం ముసాయిదాను మానవ వనరుల శాఖకు మే 31న కస్తూరిరంగన్ నేతృత్వంలోని కమిటీ అందజేసింది. హెచ్ ఆర్ డి నూతన మంత్రి రమేష్ పోఖ్రియల్ దీన్ని అందుకున్నారు. ఇందులో అనేక నూతన ప్రతిపాదనలు చేసింది. మానవవనరుల అభివృద్ధి శాఖను విద్యాశాఖ గా మార్పు చేయాలని సూచించింది. ప్రారంభ విద్య లో ఫార్మల్ ఎడ్యుకేషన్ ను విలీనం చేయాలని ఆర్టీఇ చట్టాన్ని 3 నుంచి 18 సం॥ల వయసు వారికి పొడిగించాలని ప్రతిపాదించింది. అలాగే స్టేజెస్‌గా ప్రైమరీ మరియు 1,2 తరగతులు (5సం); 3, 4, 5 తరగతులు 3(సం); 6,7,8 తరగతులు (3సం॥); మరియు 9,10,11,12, తరగతులు (4సం)... 5+3+3+4 ఉండాలని ప్రతిపాదించింది. ఇంకా సిలబస్ భారం తగ్గించాలని చెప్పింది. బోధన విషయాలలో చిత్రలేఖనం, క్రాఫ్ట్, సంగీతం, సామాజిక సేవలు కరికులర్ యాక్టివిటీస్‌గా ప్రతిపాదం చింది. పిల్లలకు మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం టిఫిన్ కూడా అందించాలని సూచించింది.



సిహెచ్.శ్రీహరి
రాష్ట్ర కార్యదర్శి

### న్యూజిలాండ్ టీచర్ల సమ్మె

న్యూజిలాండ్ లో ప్రైమరీ, సెకండరీ టీచర్లు 50 వేల మంది సమ్మె బాట పట్టారు. మే 28న జరిగిన ఈ సమ్మె న్యూజిలాండ్ చరిత్రలో తమ పెద్ద సమ్మెగా చెబుతున్నారు. విద్యకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేయడంతో దేశవ్యాప్తంగా ఏడు లక్షల మంది పిల్లలు చదువుతున్న స్కూల్స్ అన్నీ మూతపడ్డాయి. దీంతో దిగివచ్చిన ప్రభుత్వం 1.2 బిలియన్ల మేర బడ్జెట్ పెంపు చేస్తున్నట్లు విద్యా శాఖ మంత్రి క్రిస్ హిప్ కిన్స్ ప్రకటించారు. న్యూజిలాండ్ లో 52% ప్రాథమిక పాఠశాల లు టీచర్ల కొరతతో వున్నాయి. తక్కువ జీతాలు కారణంగా టీచర్లు గా ఎవరూ చేరడం లేదు. దీంతో క్లాస్ రూం సైజు పెరిగి పనిభారం ఎక్కువౌతోంది.

ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తులో మరిన్ని సమ్మెలకు సిద్ధపడతామని NZEI అధ్యక్షుడు లిండా స్టువర్ట్ హెచ్చరించారు. రెండేళ్లకోసారి టీచర్ల జీతాలు 16% పెంపు చేయాలని కూడా డిమాండ్ చేశారు.

### స్విట్జర్లాండ్ టీచర్లకు పని ఎక్కువ జీతం తక్కువ

స్విట్జర్లాండ్లో టీచర్లకు జీతాలు తక్కువ పని ఎక్కువ అని తాజా నివేదిక తెలిపింది. కాంట్రాక్ట్ టీచర్ల విషయంలోఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. 2009-2019 మధ్యకాలంలో టీచర్ల పని గంటలు 8 నుంచి 16 శాతం పెరిగినట్లు నివేదిక తెలిపింది. ఇది ఒఇసిడి దేశాల అన్నిటికంటే పనిగంటల కాలం స్విట్జర్లాండ్‌లో ఎక్కువగా ఉంది. టీచర్లు చేస్తున్న అదనపు పనిగంటలు లెక్కిస్తే వందల మిలియన్ల ఫ్రాంకులు గా తేలుతోంది. కానీ ఈ అదనపు కాలానికి ప్రభుత్వం ఏమీ చెల్లించకపోవడం గమనార్హం. దీనికితోడు అనేక స్కూళ్లలో సిబ్బంది తక్కువగా ఉండడం వల్ల కూడా టీచర్లపై పనిభారం పెరగడం, పిల్లలకు నేర్పే సమయం తగ్గడం జరుగుతోంది.

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటిఎఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

# పాఠశాల విద్యారంగంలో
# కొత్త ప్రభుత్వం ఏం చెయ్యాలి! ఏం చేయకూడదు?

కొత్త ప్రభుత్వం కోటి హామీలతో కొలువుదీరింది. గత ప్రభుత్వ విధానాలపట్ల ప్రజలకు తీవ్ర వ్యతిరేకత వుంటేనే ఇది సాధ్యమవుతుంది. మరి ప్రస్తుత ప్రభుత్వం నుంచి మనం ఏమి ఆశించవచ్చు? ఏమి ఆశించలేము?

మిగతా విషయాలను పక్కకు పెట్టి విద్యారంగానికి అదీ పాఠశాల విద్యారంగానికి పరిమితమై మనం మాట్లాడుకొందాం. రాష్ట్రంలో విద్యారంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం ప్రపంచీకరణలో భాగంగానే జరిగింది. కానీ దానికి మన రాష్ట్రాన్ని ప్రయోగశాలగా మార్చి ప్రభుత్వ విద్యను ప్రత్యేకించి ఉన్నత విద్యను దుంపనాశనం చేసింది మాత్రం తెలుగుదేశం ప్రభుత్వమే. పాఠశాల విద్యలోకి కూడా కార్పొరేట్ శక్తులు చొచ్చుకు రావడానికి తగ్గ పునాదిని సిద్ధం చేసింది కూడా తెలుగు దేశమే. ఆ శక్తులు రాజకీయాల్లోకి వచ్చి మంత్రులుగా పీఠాలెక్కి పాలసీల్లోకి జొరబడ్డం కూడా తెలుగు దేశంతోనే మొదలైంది. ఇదంతా వ్యవస్థీకృతం అయిపొయ్యాక ప్రభుత్వాలు మారినంత మాత్రాన ఇప్పుడు అంతా మారిపోతుందను కోవడం మన భ్రమే అవుతుంది. అయినా మనం ఆశాజీవులం. మంచి జరగాలని జరుగుతుందని మనమెప్పుడూ నమ్ముతాము.



**వి.బాలసుబ్రహ్మణ్యం**
**పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్**

ఒక మేరకు మన పాఠశాల విద్య రాష్ట్రంలో బలంగానే వుంది. మొన్నటి పదో తరగతి పరీక్షలు రాసిన ప్రైవేటు స్కూళ్ళ పిల్లలు 38.71శాతం మాత్రమే. అంతేగాదు 2018-19 విద్యా సం॥లో ప్రభుత్వ పాఠశాలల్నుంచి ప్రైవేట్ పాఠశాలలకు 1,26,686మంది వెళితే, ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలలకు 2,10,302మంది మారారు. గతంలో ఎప్పుడూ లేనంతగా 86వేలమంది పిల్లలు మన స్కూళ్ళలో పెరిగారు. అట్లని అంతా బావుందని చెప్పలేమనుకోండి.

### పైపై చర్యలతో ఫలితం లేదు

స్థూలంగా చూస్తే మన పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు అయిదు (1) నానాటికి పిల్లలు తగ్గి ప్రభుత్వ స్కూళ్ళు బలహీన పడ్డం (2) ప్రమాణాలు దయనీయంగా వుండటం (3) ప్రభుత్వ విద్య ప్రజల నమ్మకాన్ని కోల్పోవడం (4) ప్రైవేట్ కార్పొరేట్ విద్య ఏ రాష్ట్రంలో లేనంతగా విస్తరించడం (5) తీవ్రమైన అసమానతలు పాఠశాల స్థాయిలోనే నెలకొనడం.

దీనికి కారణాలు వ్యవస్థాగతమైనవి. పాలసీలపరమైనవి. రాజకీయ విధానంతో ముడిపడ్డవి.

దురదృష్టవశాత్తు ఈ కోణం నుంచి చర్చ జరగడం లేదు. చర్యలు సాగడమూ లేదు. చిన్న సంస్కరణలతో, మార్పులతో మొత్తం మారిపోతుందనుకోడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సకల సమస్యలు పరిష్కారమవుతాయనుకోడం, గణాంకాల గారడీలతో తృప్తిపడ్డం,మభ్యపెట్టడం మనకు బాగా అలవాటయింది. సీరియస్‌గా చర్చించి, లోతుగా అధ్యయనంచేసి, ఇతర రాష్ట్రాలనుంచి నేర్చుకొని, క్షేత్రస్థాయి స్థితిగతుల్ని అర్థంచేసుకొని దీర్ఘకాలిక మార్పులు తేవడానికి మన ప్రభుత్వాలు ఏమీ సిద్ధంగా లేవు. ఇప్పుడయినా ఇంతకంటే ఏదైనా జరుగుతుందా అనేది చూడాల్సిన విషయం.

### ఇతర రాష్ట్రాల్లో ఏం జరుగుతోంది?

మొదటిది మన బడ్జెట్‌లో 13-14 శాతంమించి విద్యకు కేటాయింపుల్లేవు. అదే ఢిల్లీలో 26శాతంపైగా వుంది. బీహార్, బెంగాల్, మహారాష్ట్రల్లో 18%పైగా వుంది. అతితక్కువ కేటాయింపుల రాష్ట్రాలలో మనదొకటి.

కేరళ, ఢిల్లీలాంటి రాష్ట్రాలు పెద్దఎత్తున పాఠశాలల్ని ఆధునీకరించాయి. చూడగానే ఒక నమ్మకం కల్గేలా చేశాయి. మరి మన స్కూళ్ళు చూడగానే భయమేసేలావున్నమాట వాస్తవం.

చాలా రాష్ట్రాలు వ్యవస్థాగతంగా చాలా మార్పులు తెచ్చాయి. పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలల్లోకి కొన్ని చోట్ల వస్తే, అన్ని చోట్ల 11,12 తరగతులు పాఠశాల విద్యలోనే వున్నాయి. కేరళలాంటి రాష్ట్రాలు పంచాయితీలకధికారమిస్తే, తమిళనాడు ప్రభుత్వం "ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సంఘాలకు" ఎన్నో అధికారాలిచ్చింది. ప్రమాణాల కోసం ఢిల్లీ, గుజరాత్, హర్యానాలు శ్రద్ధపెట్టి మంచి ఫలితాలు సాధించాయి. రాజస్థాన్‌లో పంచాయితీ స్థాయి విద్యాశాఖాధికారుల్ని నియమించారు. బీహార్‌లాంటి రాష్ట్రం కూడా పాఠశాల విద్యని ప్రామాణికం చెయ్యడం కోసం పరుగులెత్తుతోంది. చాలాచోట్ల ఒక ఉద్యమంలా పాఠశాల విద్యను బలోపేతం చెయ్యడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ రాష్ట్రాల్లో పిల్లలు 80-90శాతం పైగా వున్నారు. ఈ శాతం చాలా చోట్ల పెరుగుతోంది.

కానీ మనం చేస్తున్నదేమిటి? ఇంగ్లీషు మీడియం పెట్టి గొప్పలు చెప్పుకోడం! సర్వేలను చూపి బుకాయించడం! లెక్కల్ని, గ్రాఫుల్ని, యాపుల్ని నమ్ముకొని వ్యవస్థను గాలికి వదిలెయ్యడం! సాంకేతికత ముందుకొచ్చి చదువులు తరగతిలో అడుగంటడం.

### ఏం చెయ్యాలి?

కొత్త ప్రభుత్వం మొదట ఈ ధోరణినుంచి బయటపడాలి. వాస్తవానికి జాతీయ స్థూలనమోదు నిష్పత్తికంటే మన రాష్ట్రం వెనకబడి వుంది. ఇంటర్మీడియేట్‌కొచ్చేప్పటికి మన పిల్లల్లో దాదాపు 50% చదువు మానేస్తున్నారు. మనం అక్షరాస్యతలో అథో స్థానంలో వున్నాం. గిరిజన మహిళల్లో మన అక్షరాస్యత 30% కూడా లేదు. సబ్ సహారా దేశాల్లో కూడా ఈ స్థితిలేదు. మాటి మాటికీ NASలో మనం దేశంలోనే ముందున్నామని చెబుతుంటాం. కానీ అదే సర్వే ప్రకారం 10వ తరగతిలో మన పిల్లల సగటు మార్కులు గణితంలో 41, సైన్సులో 41, సాంఘిక శాస్త్రంలో 43, ఆంగ్లంలో 43, తెలుగులో 54 మాత్రమే (అయినా మనది మొదటి ర్యాంకు!) ఇక 10వ తరగతి పరీక్షల్లో

మాత్రం మన ఉత్తీర్ణత దాదాపు 95%! ఇలాంటి స్థితిలో ఆత్మవంచన చేసుకోడం మాని ధైర్యంగా మన బలహీనతలేమిటో ఒప్పుకోవాలి. అధైర్యం, నిజాయితీ మనకుండాలి.

అలాగే కార్పొరేట్ల విజృంభణ, పిల్లల చదువుల భారం, తల్లిదండ్రులపై ఫీజుల భారం పిల్లల చదువుల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం మన రాష్ట్రంలో వున్నంతగా ఎక్కడా లేదు. వీటిని అడ్డుకొనే నాథుడు లేకపోగా వాటి యజమానులే మన పాలకులయ్యారు.

అలాగే ఈశాఖలోనూ విస్తరించిన అవినీతి, దీనికి సర్వశిక్షా అభియాన్ అడ్డాగా మారడం, ఔట్‌సోర్సింగ్‌ల ఏజెన్సీల నిలువు దోపిడీ. దీనికి తోడు పర్యవేక్షణ వ్యవస్థ నిర్వీర్యంకావడం. కోర్టులచుట్టూ ఎంతకాలమైనా తిరగడం కూడ.

దీన్నుంచి బయట పడాలంటే మొదట మన పాఠశాలల్ని పెద్ద ఎత్తున ఆధునీకరించాలి. ఢిల్లీ కేరళల్లోలాగా ఆధునిక వసతులు కల్పించి ప్రజలకు నమ్మకం కల్గించాలి. దీనికి బడ్జెట్ కావాలి. సర్వశిక్షా అభియాన్‌ను సమూలంగా ప్రక్షాళన చేసి ప్రాజెక్టు అధికారుల్ని నిర్దాక్షిణ్యంగా వెనక్కి పంపాలి. ఔట్‌సోర్సింగ్ వ్యవస్థల్ని రద్దు చెయ్యాలి. విద్యాశాఖలో బహు కేంద్ర వ్యవస్థను తొలగించి 12వ తరగతిదాకా ఒకే గొడుగుకిందికి, పాలన కిందికి తేవాలి. జిల్లాకిద్దరు డిఇఓల నివ్వాలి. నియోజకవర్గానికి ఒక డిప్యూటీ డిఇఓనివ్వాలి. ప్రత్యేక విద్యా విభాగాన్ని, అధికారుల్ని మున్సిపల్ విద్యకోసం నియమించాలి. పాఠశాలల్ని తల్లిదండ్రులకి జవాబుదారీగా మార్చాలి. సమాజ భాగ స్వామ్యమే గాదు అధికారం కూడా వాటికి పాఠశాలలమీద వుండేలా చట్టాలు తేవాలి.

హడావుడి ఏకపక్ష నిర్ణయాలనుంచి బయటపడాలి. ప్రజాస్వామికంగా దీర్ఘకాలిక ప్రయోజనాల్ని దృష్టిలో వుంచుకొని నిర్ణయాలు చెయ్యాలి.

అన్నిటికంటే ముఖ్యం. ఈ రంగం పట్ల ఆసక్తి, నిజాయితీగల మంత్రినీ అధికార్లనీ నియమించాలి. ఈ విషయంలో కేరళ, ఢిల్లీలను చూసి నేర్చుకోవాలి. దీనిద్వారా ప్రభుత్వానికీరంగం పట్ల ఎంత శ్రద్ధ, ఎంత ప్రాధాన్యత వుందో లోకానికి తెలుస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం అనుకొంటే పంచాయితీకొక అత్యాధునిక ప్రాథమిక పాఠశాలను ఈ అయిదేళ్ళలో నిర్మించి చరిత్రలో మిగిలిపోవచ్చు. 'అమ్మఒడి'తో పోలిస్తే దీనికేమీ పెద్ద ఖర్చుగాదు. ఇంగ్లీషుని ఎవ్వరూ కాదనడంలేదు. కాని దీన్ని ఎప్పుడు ఎలా నేర్పాలో ఒక వ్యూహం, ప్రణాళికా, పద్ధతీ వుండాలి. ఒక దశవరకూ తెలుగు బాగా నేర్పి తర్వాత ఆంగ్లం ఆరంభించడం శాస్త్రీయం. ఏ మీడియం వారికైనా ప్రామాణికమైన ఆంగ్లం నేర్పడం కీలకం. వద్దని మొత్తుకొన్నా బలవంతాన ఇంగ్లీషు మీడియాన్ని నెత్తిన రుద్దిన చరిత్ర గత ప్రభుత్వానిది. మంచి ఇంగ్లీషు టీచర్లను నియమించుకోడం కూడా అత్యవసరం. అలాగే ఇంగ్లీషు మీడియంలో బోధించేవారు అదే మీడియం చదువుకొన్న వారైవుండాలి.

మనం బడాయి పక్కనబెట్టి నిజాయితీగా మాట్లాడుకొంటే మన పరీక్షలు పెద్ద ప్రహసనం. నిజానికి మన పిల్లలు ఏ తరగతికొచ్చినా కనీసం చదవగలవారైనా ఎంతమంది వున్నారో చెప్పలేము, కార్పొరేట్ స్కూళ్ళ పరిస్థితి కూడా దాదాపు ఇంతే. ఈ ధోరణిని సమూలంగా మార్చాలి.

అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యపై ప్రభుత్వం తన విధానాన్ని ప్రకటించాలి. అందరూ చదువుకోడం, అందరూ ఒకే బడిలో చదువుకోడం అనేవి ప్రజాస్వామిక సమాజానికి అత్యవసర మైనవి. అది గొప్ప విలువ. విద్యారంగ ప్రైవేటీకరణ గ్రామీణార్థిక వ్యవస్థను తలకిందులు చేస్తోంది. తీవ్రమైన అసమానతల్ని స్థిరీకరిస్తోంది. ప్రభుత్వం మొదట ప్రభుత్వ విద్యను పటిష్టీకరించి ఒక నమూనాను చూపించాలి. తర్వాత కార్పొరేట్లను కఠినంగా కట్టడి చెయ్యాలి. కొత్త ప్రభుత్వం వచ్చాక రెండు 'చైనా' కార్పొరేట్ సంస్థలు కోరగానే జూనియర్ కాలేజీల వేసవి సెలవుల్ని పొడిగించడం దేనికి సంకేతం?

ఒక మాట మాత్రం వాస్తవం. తీవ్రమైన మార్పులు, ప్రక్షాళన జరక్కుండా విద్యారంగం మెరుగుపడ్డం అసంభవం. ఈ రంగంలో ఎంతోకృషి చేసిన వారున్నారు. ప్రజాస్వామిక ధోరణి పాటించి వాళ్ళనీ కలుపుకొని ఒక ఉద్యమంలా ప్రభుత్వ విద్యను పట్టాలెక్కించడానికి పూనుకొంటే రెండు మూడేళ్ళలోనే 70-75శాతం పిల్లలు సర్కారు స్కూళ్ళలో చేరతారు.

## మనమూ మారాలి!

టీచర్లుగా మనం కూడా మారాలి. మనం బలంగా వున్నాం. మన సంఘాలు బలంగా వున్నాయి. మన బడిమాత్రం ఇంత బలహీనంగా ఎందుకుంది? కాలం మారుతోంది. నిరుపేదలు కూడా మంచి చదువుకోసం తహతహలాడుతున్నారు. వారి ఆకాక్షంలకు తగ్గట్టుగా మనమూ మారితీరాలి.

ఈ రంగంలో కీలకం పిల్లలు. మరీ పేద పిల్లలు. ప్రతిదీ మనం వీరివైపు నుంచి చూడ్డం నేర్చుకోవాలి. బడి పిల్లల స్వప్నలోకం. అది వారి భవిష్యత్తుని నిర్ణయిస్తుంది. ఆ బడి పిల్లలకంత ఉపయుక్తంగా, సన్నిహితంగా వుండి తీరాలి. దీనికి మనం బాధ్యత వహించాలి.


ఎన్ని మార్పులు ఎక్కడ వచ్చినా మన బడిలో మనం చెయ్యగల్గింది మాత్రం చాలా వుంటుందని మనందరికీ తెలుసు. కొంచెం కష్టపడి, కష్టపడ్డానికి ఇష్టపడితే ప్రజలు బడిచుట్టూ రక్షణ కవచంగా మారతారు. వందల అనుభవాలు మనకిలాంటివివున్నాయి. ప్రజలు తోడురాకుండా మన బడిని మనం కాపాడుకోలేము. ముఖ్యంగా బడిలో టీచరుగానూ, మొత్తంగా గురువులంగానూ మన పట్ల సమాజానికి ఏ నమ్మకం, ఏ గౌరవం వున్నాయో, వుండాలో మనమూ సమీక్షించుకోవాలి.

ప్రభుత్వాలకు, పార్టీలకు వాటి విధానం వాటికుంది. అందరూ ఒకేచోట చదువుకోవాలనేది ఒక గొప్ప సామాజిక విలువ. దీన్ని ప్రాణప్రదంగా మనమూ నమ్మాలి. బలమైన ప్రభుత్వ విద్యావ్యవస్థ, అందులో నిండుగా పిల్లలు, ప్రజలకు నమ్మకం వున్నప్పుడే మనం భద్రంగా బలంగా వుండగలం. దీన్ని మనం అంగీకరించాలి.

దీనికోసం బలమైన సామాజిక ఒత్తిడి లేకుండా ప్రభుత్వాలు తమవంతు తాము ఏదో అద్భుతాలు చేసాయనుకోడం అమాయకత్వం. దీనికి తగ్గ భూమిక తయారుచేసి వీలున్నంతమందిని మన బడికి, మన వ్యవస్థకు తోడుగా తెచ్చుకొని ఒత్తిడి పెంచడం మనం చెయ్యాల్సిన పని.

చూద్దాం. కొత్త ప్రభుత్వం మన రంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తుందని ఆశిద్దాం. స్నేహహస్తం అందిద్దాం. ప్రజానుకూల విధానాల్ని స్వాగతిద్దాం. అదే సందర్భంలో అప్రమత్తంగానూ వుందాం!

# ఎట్టకేలకు విద్యా విధానం ముసాయిదా
# పాఠశాల విద్యకు భారీ మార్పులు
# ఇంటర్మీడియేట్ విద్యకు సెలవ్!




నాలుగు సంవత్సరాలు పైగా తయారైన నూతన జాతీయ విద్యా విధానం 2019 ముసాయిదా పత్రం ఎట్టకేలకు గత మే నెల 31 న విడుదలైంది. 1986/92 విద్యా విధానం తర్వాత మూడు దశాబ్దాల కాలం గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వాలు విద్యా విధానాన్ని సవరించలేక పోయినవి, బిజెపి/ఎన్డీఏ ప్రభుత్వం సంవత్సరం తిరక్కుండానే సరికొత్త విద్యా విధానాన్ని ఆవిష్కరిస్తుందని 2014 ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆర్భాటంగా ప్రకటించారు. మార్చి 2015 లో విద్యా విధానానికి సంబంధించిన కొన్ని థీమ్స్ ను ప్రకటించి వాటిపైన దేశవ్యాప్తంగా గ్రామ పంచాయతీ నుండి పార్లమెంట్ దాకా అర్థ సంవత్సరం పైగా చర్చలు నిర్వహించి మరియు ఆఫ్‌లైన్‌లో ఆన్‌లైన్‌లో మొత్తం మూడు లక్షలు పైగా సూచనలు, సలహాలు సేకరించారు. వాటిని మదింపు చేసి ముసాయిదా నివేదిక రూపొందించే బాధ్యతను రిటైర్డ్ కేంద్ర కేబినెట్ సెక్రటరీ టీఎస్ఆర్ సుబ్రహ్మణ్యన్ కమిటీకి అప్పగించబడింది. ఆ కమిటికి యిచ్చిన గడువు మేరకు 2016 మే 30న 217 పేజీల నివేదికను యిచ్చింది. కానైతే ఆ నివేదికను అధికారికంగా బహిరంగ పర్చకుండా "సమ్ ఇన్ పుట్స్ ఫర్ డ్రాఫ్ట్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2016" పేరుతో మరోసారి ఎంహెచ్ఆర్డీ వెబ్సైట్ ద్వారా స్టేక్ హోల్డర్స్ నుండి సూచనలు సలహాలు అడిగింది. వాటి ఆధారంగా ముసాయిదా నివేదిక తయారు చేయాలని 2017 జూన్ లో ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరిరంగన్ కమిటీని కోరింది. ఆ కమిటీకి యిచ్చిన గడువు (డిసెంబర్ 2017) ముగిసిన 17 నెలల తర్వాత నివేదిక బహిరంగ పర్చబడింది. ఇంత సుదీర్ఘ కాలయాపనతో, ఇన్ని మల్లగుల్లాలు పడుతూ 484 పేజీలతో వచ్చిన భారీ ముసాయిదా గతంలో 1968, 1986/92 నివేదికల సందర్భంలో లేదు. ప్రజల నుండి వచ్చిన సూచనలు, సలహాలు మరియు ముసాయిదా నివేదికల్లోని కొన్ని విషయాలు కేంద్రంలోని పాలక పార్టీ ఆశయాలకు అనువుగా లేకపోవడమే కారణమని తెలిసింది.



**నాగటి నారాయణ**
ఏపియుటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు

ముసాయిదా నివేదిక రికమండేషన్స్ లో పాఠశాల విద్యకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయా లను, వాటి పరిణామా లను పేరాల వారీగా పేర్కొంటున్నాను.

**4.1.1 – పాఠశాల విద్య పునఃవ్యవస్థీకరణ:**

ఇప్పటివరకు 10+2గా (ఆంధ్రప్రదేశ్‌లో 10 తరగతులే) వున్న పాఠశాల విద్యను 5+3+3+4గా మార్చాలి.

- 3 సం.ల ప్రీ-ప్రైమరీతో పాటు ఒకటి, రెండు తరగతులు (ఫౌండేషన్ స్టేజ్) ఒక యూనిట్.
- 3,4,5 మూడు తరగతులను ప్రిపరేటరీ లేదా లేటర్ ప్రైమరీ దశగా పరిగణించాలి.
- 6,7,8 మూడు తరగతులను మిడిల్ లేదా అప్పర్ ప్రైమరీ స్టేజ్ అనాలి.
- 9,10,11,12 నాలుగు తరగతులను హై లేదా సెకండరీ స్టేజ్ గా నిర్వహించాలి.
- ఇలా పునర్వవస్థీకరించి 3 – 18 సం.ల వయసును మరియు ప్రీ-ప్రైమరీ నుండి 12 వ తరగతి వరకు పాఠశాల విద్య వయసు/చదువుగా నిర్ధారించాలి.

ఇందుకుగాను కొన్ని రాష్ట్రాల్లో (తెలుగు రాష్ట్రాల్లోనే) అమల్లో గల ఇంటర్మీడియట్ విద్య వ్యవస్థను విరమించాలి.

**4.2.1 – పాఠశాల విద్య కరిక్యులమ్ మార్చాలి :**

విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడే విధంగా వివిధ దశలకు తగిన కరిక్యులమ్ రూపొందించాలి. సంక్లిష్టమైన ఆలోచన, సృజనాత్మకత, తార్కిక వివేచన, సామాజిక బాధ్యత, బహుళ భాషా జ్ఞానం, డిజిటల్ లిటరసీ మున్నగు విషయాలతో బట్టీబట్టే పద్ధతిని మాన్పించాలి. అభ్యసన సామర్థ్యాలు పెంచాలి. జ్ఞానపరమైన విషయాలను తగ్గిస్తూ కళలు, క్రీడలు, సాహిత్యం మున్నగు విషయాల్లో తర్ఫీదు యివ్వాలి.

**4.4 – విద్యార్థులకు ఇష్టమైన కోర్సులు:**

సెకండరీ లెవెల్ (9–12 తరగతులు) లో విద్యార్థులకు యిష్టమైన సబ్జెక్టులతో కూడిన కోర్సులను ఎంచుకుని చదువుకునే స్వేచ్ఛ వుండాలి. సైన్స్, మేథ్స్, కామర్స్, హ్యూమానిటీస్, లిబరల్ ఆర్ట్స్, ఒకేషనల్ వగైరావైవిధ్యభరితమైన కోర్సులను ఎంపిక చేసుకునే వెసులుబాటు కల్పించాలి.

**4.5 – ఐదో తరగతి వరకు మాతృభాషలోనే విద్యా మాధ్యమం :**

రెండునుండి ఎనిమిది సంవత్సరాల వయసులోనే పిల్లలు ఎన్ని భాషలైనా నేర్చుకోగలరు. అయినా ఐదో తరగతి వరకు మాతృ భాషలోనే విద్యాబోధన చేస్తూ, 6వ తరగతి నుండి రెండో భాష (భారతీయ భాషల్లో ఒకటి), మూడో భాష (ఇంగ్లీష్) లను నేర్పాలి. సెకండరీ క్లాసుల్లో విదేశీ భాషలను (ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, చైనీస్, జపనీస్ వగైరా) కూడా నేర్చుకోవచ్చు.

ఇంగ్లీష్ భాష ప్రాధాన్యతను తగ్గిస్తూ, భారతీయ భాషలను ముఖ్యంగా సంస్కృత భాషను ప్రోత్సహించాలి.

**4.9.5 – సెకండరీ స్టేజిలో సెమిస్టర్ పద్ధతి:**

9,10,11,12 తరగతుల్లో ఒక్కో తరగతికి రెండేసి సెమిస్టర్ల పద్ధతి పాటించాలి. సెమిస్టర్ వారీగానే బోర్డు ఎగ్జామినేషన్స్ వుండాలి. ఒక విద్యా సంవత్సరంలో నేర్చుకున్నదంతా ఒకే పరీక్షలో అప్పజెప్పటం కాకుండా రెండు సార్లు చెప్పుకునే అవకాశం యివ్వాలి. విద్యార్థులపై పరీక్షల వత్తిడి తగ్గించేందుకు ఈ పద్ధతి దోహద పడుతుంది.

**5.5.1 – ఉపాధ్యాయ ఉద్యోగానికి ఇంటిగ్రేటెడ్ బి.ఇడి వుండాలి:**

నాణ్యమైన విద్యా బోధన కోసం నాణ్యమైన ఉపాధ్యాయులు కావాలి. పాఠశాల విద్యలోని అన్ని స్థాయిల్లో పనిచేసే ఉపాధ్యాయుల కూ నాలుగు సంవత్సరాల ఇంటి గ్రేటెడ్ బి.ఇడి కోర్స్ సర్టిఫికేట్ కనీస అర్హతగా వుండాలి. ఇంటి గ్రేటెడ్ బి.ఇడి కోర్సులను యూని వర్సిటీల్లోనే నిర్వహించాలి.

ఫౌండేషనల్ మరియు ప్రిప రేటరీ జనరల్ టీచర్స్, మిడిల్ మరియు సెకండరీ లెవెల్లో సబ్జెక్ట్ టీచర్స్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్, ఆర్ట్ టీచర్స్, ఒకేషనల్ టీచర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌గా నియమించాలి.

**విద్యా విధానం ముసాయిదాపై స్పందించండి :**

నూతన జాతీయ విద్యా విధానం 2019 ముసాయిదా పత్రం mhrd.gov.in వెబ్సైట్ లో వున్నది. అందులోని కొన్ని అంశాలు పాఠశాల విద్యను, ఉపాధ్యాయుల పరిస్థితిని తీవ్రంగా ప్రభావితం చేసేలా వున్నవి. ఏపీయుటిఫ్ సభ్యులు, సానుభూతిపరులు, విద్యారంగ శ్రేయోభిలాషులు అధ్యయనం చేసి సవరణలు, సూచనలను తెలియజేయాలని కోరుచున్నాము. aputf1974@gmail.com మెయిల్‌కి, వాట్సప్ 9494112533ద్వారా పంపించగలరు. అన్నీ కలిపి అవసరమైన వాటిని కన్సాలిడేట్‌గా సంఘం ద్వారా కేంద్రానికి పంపించగలము. లేదా nep.edu@nic.in ద్వారా నేరుగా కేంద్ర ప్రభుత్వానికి పంపవచ్చు. అలా పంపిన వాటిని కూడా సంఘానికి తెలియజేయగలరు.

– ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ

**7.1.1 – పబ్లిక్ స్కూల్ కాంప్లెక్సులు:**

తక్కువమంది విద్యార్థులు వుండే చిన్న పాఠశాలల సమస్యలను, అవసరాలను తీర్చడానికి అనువుగా స్కూల్ కాంప్లెక్స్ లను నిర్వహించాలి. సెకండరీ స్కూలుకు పది కిలోమీటర్ల లోపు వుండే ఫౌండేషనల్, ప్రైమరీ, మిడిల్ స్కూళ్లను కాంప్లెక్స్ లో చేర్చాలి. పాఠశాల విద్యా పరిపాలన ప్రాథమిక యూనిట్ గా వుండే కాంప్లెక్స్ ప్రిన్సిపాల్ కి పరిపాలన, ఆర్థిక, ఎకడమిక్ అధికారాలు కల్పించాలి. స్పోర్ట్స్, మ్యూజిక్, ఆర్ట్స్ టీచర్లు కాంప్లెక్స్ లోని అన్ని స్కూళ్లకు తోడ్పడాలి. కాంప్లెక్స్ స్కూల్లో వుండే లైబ్రరీ, లేబొరేటరీ, గేమ్స్ స్పోర్ట్స్ ఎక్విప్మెంట్ మున్నగు వసతులు, సదుపాయాలు అన్ని స్కూళ్లకు ఉపయోగించాలి. పాఠశాలల్లో చేరిన బాలబాలికలు అందరితో 12 వ తరగతి వరకు చదువు పూర్తి చేయించే బాధ్యత స్కూల్ కాంప్లెక్సుదే.

**8.1.3 – స్టేట్ స్కూల్ రెగ్యులేటరీ అథారిటీ ఏర్పాటు:**

పాఠశాలల పనివిధానం, పర్యవేక్షణ, ఎకడమిక్, ఎవల్యూషన్ విషయాలను చక్కదిద్దేందుకు రాష్ట్ర స్థాయి స్వతంత్ర రెగ్యులేటరీ ఆథారిటీ (ఎస్ఎస్ఆర్ఏ)ని ఏర్పాటు చేయాలి. రూల్స్, రెగ్యులేషన్స్ మున్నగు అన్ని విషయాల్లో పబ్లిక్, ప్రైవేట్ స్కూళ్లను ఒకే విధంగా ట్రీట్ చేయాలి. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (డిఎస్ఈ) పబ్లిక్ స్కూళ్ల నిర్వహణకే బాధ్యత వహించాలి. పబ్లిక్ స్కూల్ అనే మాటలను ప్రైవేట్ స్కూల్స్ ఉపయోగించకూడదు. ఫీజులు నిర్ణయించుకునే స్వేచ్ఛ ప్రైవేట్ స్కూళ్లదే. కానీ అతిగా కాకుండా రీజనబులుగా పెంచుకోవచ్చు. అది కూడా పబ్లిక్ స్ఫూర్తికి నిలబడే విధంగా వుండాలి.

**8.4.1 – విద్యాహక్కు చట్టాన్ని సవరించాలి:**

మూడు నుండి పద్దెనిమిది సంవత్సరాల వయసు పిల్లలకు ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్ అందించేందుకు అనువుగా విద్యాహక్కు చట్టాన్ని సవరించాలి. విద్యాహక్కు చట్టం ఇన్ పుట్స్ కంటే ఔట్ పుట్స్ పైన కేంద్రీకరించాలి. ఈ విధానం వెలుగులో ఆర్టీఈ యాక్ట్ ని సమగ్రంగా సమీక్షించాలి. ప్రైవేట్ స్కూళ్లలోని 25% సీట్లలో ఆర్థిక బలహీన కుటుంబాల పిల్లలకు ఉచిత విద్యను అందించాలనే నిబంధన అమలులో అసాధ్యమవుతోంది. అందువల్ల ఆ క్లాజ్ ను తొలగించాలి, లేదా అమలుకు అవసరమైన నిబంధనలు రూపొందించాలి. ప్రైవేట్ స్కూళ్లతో సహా అన్ని పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన పరిస్థితిని అసెస్మెంట్ చేసే పనిని థర్డ్ పార్టీకి అప్పగించాలి.

**మనం అబ్జర్వ్ చేయాల్సిన విషయాలు:**

పాఠశాల విద్యను, ఉపాధ్యాయులను ప్రభావితం చేసే కొన్ని విషయాలనే పేర్కొన్నాను. ముసాయిదాలో వున్న సిఫార్సులను సంక్షిప్తంగా పొందుపరిచాను. వీటిపైన సవరణలు, సూచనలు చేయదలిస్తే గమనంలో వుండాల్సిన అంశాలు కొన్ని వున్నవి.

1) విద్యాహక్కు చట్టాన్ని 3–18 సంవత్సరాల వయసు పిల్లలకు వర్తించే విధంగా విస్తరించాలని ఎస్టీఎఫ్ఐ/ ఏపీయుటిఫ్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.
2) పాఠశాల విద్య రీస్ట్రక్చర్ (5+3+3+4) తో ఉత్పన్నమయ్యే మెరిట్స్, డీమెరిట్స్, సమస్యలను పరిశీలించాలి.
3) నాలుగు స్థాయిల్లో పనిచేసే టీచర్లకూ ఒకే ప్రొఫెషనల్ క్వాలిఫికేషన్ అంటే పేస్కేల్స్ సంగతి ఏమిటి? 5.5.1 పేరా రెండో వాక్యంలో పేర్కొన్న వాటినే డెజిగ్నేషన్స్ గా పరిగణించాలా లేదా మార్చాలా?
4) స్కూల్ కాంప్లెక్స్ ప్రిన్సిపాల్ అధికారాలతో పాఠశాలలు, ఉపాధ్యాయుల పని విధానం మెరుగవుతుందా? ఇంకేమైనా మార్పులు, చేర్పులు చేయాలా?

ముసాయిదా నివేదికను మరింత నిశితంగా అధ్యయనం చేస్తే యింకా చాలా విషయాలను తెలుసుకోవచ్చును.

# 2019 పదవ తరగతి పరీక్షా ఫలితాలు - విశ్లేషణ



**ఎన్.కుమార్‌రాజా**
**రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు**

**మా**ర్చి-2019లో 10వ తరగతి పరీక్షల ఫలితాలు మే 14న విడుదల అయ్యాయి. సమగ్ర మూల్యాంకన విధానంలో ఈ సంవత్సరం కూడా జరిగిన ఈ పరీక్షా ఫలితాలు 80% బాహ్య మూల్యాంకనం ద్వారా, 20% అంతర్గత మూల్యాంకనం ద్వారా నిర్ణయించారు. ఈ పరీక్షా ఫలితాలు విశ్లేషించి పలు ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం.

2019 మార్చి ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకు రెగ్యులర్ మరియు ప్రైవేట్ విద్యార్థులు మొత్తంగా 6,30,082 మంది హాజరు అయ్యారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 6,19,494 మందిలో 94.88% ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్ విద్యార్థులు 10,588 మందిలో 58.82% ఉత్తీర్ణత సాధించారు.

రెగ్యులర్ విద్యార్థులలో బాలుర ఉత్తీర్ణత శాతం 94.68% కాగా బాలికల ఉత్తీర్ణత శాతం 95.09%గా ఉంది. అంటే బాలికల ఉత్తీర్ణత శాతం 0.41%, బాలుర ఉత్తీర్ణత శాతంకంటే ఎక్కువుగా ఉంది. ప్రైవేట్ విద్యార్థులలో బాలుర ఉత్తీర్ణత శాతం 56.72%కాగా బాలికల ఉత్తీర్ణతా శాతం 61.84%. అంటే బాలికల ఉత్తీర్ణత శాతం 5.12%. బాలుర ఉత్తీర్ణత శాతంకంటే ఎక్కువుగా ఉంది.

రెగ్యులర్ పాఠశాల విద్యార్థులలో ఈ సంవత్సరం 5,464 పాఠశాలలకు చెందిన విద్యార్థులు 100%. ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరం 17 పాఠశాలలు 0% ఫలితాలు సాధించగ ఈ సంవత్సరం కేవలం 3 పాఠశాలలు మాత్రమే 0% ఫలితాలు సాధించాయి. వీటిలో ఎయిడెడ్ పాఠశాల 1, ప్రైవేట్ పాఠశాలలు 2 ఉండటం గమనార్హం.

**జిల్లాల వారీగా ఫలితాలు**

| జిల్లా | మార్చి-2018 | మార్చి - 2019 |
|---|---|---|
| శ్రీకాకుళం | 96.58 | 95.58 |
| విజయనగరం | 96.01 | 97.28 |
| విశాఖపట్నం | 96.61 | 96.37 |
| తూర్పుగోదావరి | 93.61 | 98.19 |
| పశ్చిమగోదావరి | 83.81 | 93.29 |
| కృష్ణా | 95.85 | 93.96 |
| గుంటూరు | 95.17 | 95.35 |
| ప్రకాశం | 97.93 | 98.17 |
| నెల్లూరు | 80.37 | 83.19 |
| చిత్తూరు | 86.36 | 97.41 |
| వై.ఎస్.ఆర్.కడప | 95.37 | 92.90 |
| కర్నూలు | 96.12 | 92.10 |
| అనంతపురం | 95.87 | 95.55 |

జిల్లాల వారీగా ఫలితాలు పరిశీలిస్తే ఈ సంవత్సరం 6 జిల్లాల ఉత్తీర్ణత శాతం గత సం॥కంటే పెరిగింది. 7 జిల్లాల ఉత్తీర్ణ శాతం గత సం॥కంటే తగ్గింది. 13 జిల్లాలలో తూర్పుగోదావరి జిల్లా 98.19%తో ప్రథమ స్థానంలోను, నెల్లూరు జిల్లా 83.19%తో చివరి స్థానంలో నిలిచాయి.

**మేనేజిమెంట్ వారీగా ఫలితాలు**

| విభాగం | ఉత్తీర్ణత శాతం |
|---|---|
| ఏపిఆర్ఎస్ | 98.24 |
| బిసి వెల్ఫేర్ | 98.14 |
| ప్రైవేట్ | 98.09 |
| మోడల్ స్కూల్స్ | 97.17 |
| కెజిబివి | 95.66 |
| ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ | 95.41 |
| ఆశ్రమ | 95.32 |
| ఏపిటిడబ్ల్యుఆర్ఎస్ | 94.35 |
| జిల్లా పరిషత్ | 93.21 |
| మున్సిపల్ స్కూల్స్ | 90.35 |
| ప్రభుత్వ | 89.95 |
| ఎయిడెడ్ | 87.16 |

మేనేజ్‌మెంట్ వారీగా ఫలితాలు పరిశీలించినప్పుడు ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాలలు 98.24% ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలిచాయి. ఎయిడెడ్ పాఠశాలలు 87.16% ఉత్తీర్ణతలో చివరి స్థానంలో ఉన్నాయి. ఎయిడెడ్ పాఠశాలల్లో దీర్ఘకాలంగా సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్నా, నియామకాలు లేకపోయినా ఉన్న ఉపాధ్యాయులతో 87.16% సాధించడం హర్షనీయం. గత సంవత్సరంకంటే ఏపిఆర్ఎస్, కెజిబివి, ఏపి టిడబ్ల్యుఆర్ఎస్, జిల్లా పరిషత్ మేనేజ్‌మెంట్ పాఠశాలల ఉత్తీర్ణత శాతం పెరిగింది. ప్రభుత్వ, మున్సిపల్, ఎయిడెడ్, బిసి వెల్ఫేర్, మోడల్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ పాఠశాలల ఉత్తీర్ణత శాతం కొద్దిగా తగ్గింది. శాశ్వత ఉపవిద్యాశాధికారులు లేకపోవడం, సబ్జెక్టు టీచర్ల కొరత, విద్యా సంవత్సరం మధ్యలో సబ్జెక్టు టీచర్లను వెనుకబడిన ప్రాంత పాఠశాలల నుండి మైదానప్రాంత పాఠశాలలకు నేరుగా డిప్యుటేషన్స్ వేయడం తదితర అంశాలు ఈ ఫలితాలపై కొంతమేర ప్రభావం చూపాయని చెప్పవచ్చు.

ఇక ప్రైవేట్ పాఠశాలలు ఈ సం॥ 98.09% ఉత్తీర్ణత సాధించి మూడవ స్థానంకు చేరాయి. గత సంవత్సరంకంటే 0.02% ఉత్తీర్ణతలో వెనుక బడ్డాయి.

రాష్ట్ర ప్రభుత్వ అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాలలకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యా శాఖాధికారుల నియామకాలు, తగిన సంఖ్యలో సబ్జెక్టు టీచర్ల నియామకం, పదోన్నతులు పూర్తిచేస్తే మరింత మంచి ఫలితాలు సాధించగలవని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయి.

### 100% ఉత్తీర్ణత పాఠశాలలు

| యాజమాన్యం | మార్చి-2018 | | మార్చి-2019 | |
|---|---|---|---|---|
| | మొత్తం స్కూల్స్ | 100% స్కూల్స్ | మొత్తం స్కూల్స్ | 100% స్కూల్స్ |
| ప్రైవేట్ | 567 | 169 | 265 | 46 |
| జిల్లా పరిషత్ | 4400 | 1593 | 4579 | 1688 |
| ఏపి మోడల్ | 150 | 76 | 160 | 69 |
| మున్సిపల్ | 316 | 35 | 317 | 47 |
| ఏపి ఆర్ఇఐఎస్ | 46 | 22 | 50 | 32 |
| ఏపి సోషల్ వెల్ఫేర్ | 172 | 73 | 174 | 65 |
| ఏపి ట్రైబల్ | 158 | 53 | 52 | 18 |
| కెజిబివి | 172 | 94 | 352 | 188 |
| బిసి వెల్ఫేర్ | 25 | 17 | 32 | 20 |
| ఎయిడెడ్ | 407 | 83 | 404 | 80 |
| ప్రైవేట్ | 4945 | 3125 | 5075 | 3113 |
| ఆశ్రమ | | | 230 | 98 |
| **మొత్తం** | **11358** | **5340** | **11690** | **5464** |

100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల సంఖ్య ఈ సంవత్సరం 5464. అంటే మొత్తంగా 11.690 పాఠశాలల్లో 46.74% పాఠశాలల నూరు శాతం ఫలితాలు సాధించాయి. ముఖ్యంగా ఏపిఆర్ఇఐఎస్ పాఠశాలలు 64%, బిసి వెల్ఫేర్ పాఠశాలలు 62.5%, కెజిబివి పాఠశాలలు 53.4% నూరుశాతం ఫలితాలు సాధించడం గమనార్హం.

### 10 జిపిఏ సాధించిన విద్యార్థులు

| పాఠశాలలు | హాజరైన విద్యార్థులు | 10 జిపిఏ పొందిన వారు |
|---|---|---|
| ప్రైవేట్ | 233853 | 29016 |
| ఏపిఆర్ఎస్ | 2903 | 144 |
| మోడల్ స్కూల్స్ | 11574 | 304 |
| బిసి వెల్ఫేర్ | 1886 | 46 |
| మున్సిపల్ స్కూల్స్ | 25007 | 403 |
| జిల్లా పరిషత్ | 262393 | 3404 |
| కెజిబివి | 12823 | 161 |
| ఏపి సోషల్ వెల్ఫేర్ | 13082 | 128 |
| ఎయిడెడ్ | 19439 | 185 |
| ప్రభుత్వ | 23072 | 167 |
| ఏపి ట్రైబల్ వెల్ఫేర్ | 3502 | 14 |
| ఆశ్రమ | 9960 | - |
| **మొత్తం** | **619494** | **33972** |

ఈ సంవత్సరం పరీక్షకు హాజరయిన 619494మంది రెగ్యులర్ విద్యార్థులలో 33972మంది 10 జిపిఏ (గ్రేడ్ పాయింట్స్ ఆఫ్ ఏవరేజ్) సాధించారు. గత సంII 10 జిపిఏ సాధించిన వారి సంఖ్య 29921కంటే 4051 పెరిగింది. అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో హాజరయిన విద్యార్థుల సంఖ్య 385641మంది విద్యార్థులలో 4956 మంది 1.28% 10 జిపిఏ సాధించారు. ప్రైవేట్ మేనేజ్‌మెంట్ నుండి హాజరయిన 233853 విద్యార్థులలో 29016మంది 12.40% 10 జిపిఏ సాధించారు. అంతర్గత మూల్యాంకన మార్కుల ప్రభావం వీరిపై అత్యధికంగా ఉన్నట్లు గమనించవచ్చును.

### సామాజిక వర్గాల వారీగా ఉత్తీర్ణత

| సామాజిక వర్గం | హాజరు | ఉత్తీర్ణులు | శాతం |
|---|---|---|---|
| ఓసి | 143482 | 139550 | 97.26 |
| బిసి | 324516 | 308494 | 95.06 |
| యస్‌టి | 30841 | 28895 | 93.69 |
| ఎస్‌సి | 120655 | 110826 | 91.85 |
| **మొత్తం** | **619494** | **587765** | **94.88** |

సామాజిక వర్గాల వారీగా ఫలితాలు పరిశీలించినప్పుడు ఉత్తీర్ణతా శాతం గత సంIIకంటే అన్ని సామాజిక వర్గాలలో గణనీయంగా పెరిగింది. ఈ యేడాది ఓసి, బిసి సామాజిక వర్గాల తర్వాత యస్‌టి సామాజిక వర్గం 3వ స్థానం పొందడం గమనార్హం. యస్‌సి సామాజిక వర్గం చివరి స్థానంలో ఉంది.

### సబ్జెక్టులవారీ ఉత్తీర్ణత

| భాష | హాజరైన విద్యార్థులు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| తెలుగు | 619288 | 615695 | 99.42 |
| హిందీ | 618786 | 618645 | 99.98 |
| ఇంగ్లీష్ | 618802 | 616952 | 99.70 |
| గణిత | 619383 | 596186 | 96.25 |
| సైన్సు | 619350 | 608263 | 98.21 |
| సోషల్ | 619338 | 618345 | 99.84 |

సబ్జెక్టుల వారీ ఉత్తీర్ణత శాతం పరిశీలిస్తే ప్రథమ స్థానంలో హిందీ తర్వాత స్థానాలలో వరుసగా సోషల్, ఇంగ్లీషు, తెలుగు, సైన్సు చివరి స్థానంలో గణితం ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం తెలుగు, గణితం, సైన్సు సబ్జెక్టులలో ఉత్తీర్ణత శాతం కొద్దిగా తగ్గినది. ఇంగ్లీషులో ఉత్తీర్ణతా శాతం కొద్దిగా పెరిగింది. హిందీ, సోషల్ సబ్జెక్టుల్లో ఉత్తీర్ణతా శాతంలో మార్పులేదు.

### మీడియం వారీ ఉత్తీర్ణత

| మీడియం | హాజరైన విద్యార్థులు | ఉత్తీర్ణులు | శాతం |
|---|---|---|---|
| హిందీ | 13 | 13 | 100 |
| కన్నడ | 544 | 539 | 99.08 |
| తమిళం | 357 | 352 | 98.60 |
| ఇంగ్లీషు | 382535 | 373130 | 97.54 |
| ఉర్దూ | 2607 | 2518 | 96.59 |
| ఒరియా | 1049 | 1003 | 95.61 |
| తెలుగు | 232389 | 210210 | 90.46 |
| **మొత్తం** | **619494** | **587765** | **94.88** |

మీడియం వారీ ఉత్తీర్ణత పరిశీలించినప్పుడు ఆంగ్ల మీడియం విద్యార్థులు 97.54%తో, తెలుగు మీడియం విద్యార్థులు 90.46%తో ఉత్తీర్ణత కలిగి ఉన్నారు. గత సంవత్సరంకంటే ఇంగ్లీషు మీడియం ఉత్తీర్ణతా శాతం 0.22% పెరిగింది. తెలుగు మీడియం ఉత్తీర్ణతా శాతం 0.34% పెరిగింది. ఏది ఏమైనా తెలుగు మీడియం విద్యార్థులు ఉత్తీర్ణతలో వెనుకబడి ఉన్నట్లు గమనించవచ్చు.

మొత్తం మీద గత సంవత్సరంతో ఫలితాలతో పోలిస్తే ఈ సంవత్సరం ఫలితాలు పోలిస్తే పలు అంశాలలో మెరుగుదల కనిపిస్తున్నది. రాష్ట్రంలో పలు పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ, మీడియం వారీగా స్టాఫ్ ప్యాట్రన్ లేకపోయినా ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో సౌకర్యాల కొరత ఉన్నా ప్రభుత్వ, ప్రభుత్వరంగ పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధించడం హర్షణీయం.

ఈ సమస్యలను పరిష్కరించడంతో పాటు సర్వీస్ రూల్సు సమస్యను పరిష్కరించి ఉపవిద్యాశాఖాధికారులు పోస్టులు భర్తీ చేయడం, విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిలో సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించడం వంటి చర్యలు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే చేబడితే వచ్చే విద్యా సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. ఈ దిశగా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని ఆశిద్దాము.



# విద్యాశాఖ విధానాలు ప్రభుత్వ పాఠశాలలని రక్షిస్తాయా!

బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలి' అనే క్యాప్షన్‌తో దిన పత్రికలో వార్త వచ్చింది. ఆ క్లిప్పింగ్‌ను పోస్టింగ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వార్త మీద పెద్దఎత్తున ఉపాధ్యాయులు స్పందించారు. బయోమెట్రిక్ హాజరు వుండటం వలన టీచర్ల హాజరు మెరుగుపడింది అనేది స్పందన సారాంశం. బయోమెట్రిక్ పాఠశాల విధులకు సక్రమంగా హాజరుకాని ఉపాధ్యాయులను బడికి రప్పించటానికి ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో వారి స్వీయ అనుభవంతో తోటి ఉపాధ్యాయుల హాజరు తీరును చూసి స్పందించి వుంటారు.



**షేక్ సాబ్జీ**
**యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

సక్రమంగా బడికి హాజరయ్యే అనేకమంది ఉపాధ్యాయులు బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి ఎదుర్కొం టున్న క్రింది సమస్యలను కూడా గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం వున్నది.

1) విద్యాశాఖ సరఫరా చేసిన డివైస్‌లు అత్యంత నాసిరకం. సచివాలయంలో అయితే టచ్ చేస్తే హాజరు నమోదు అవుతుంది.

2) పాఠశాల విద్యాశాఖ సర్వర్ సామర్థ్యం చాలా తక్కువ.

3) అంతర్జాల సౌకర్యం లేని ప్రాంతాలు మరియు బలహీనంగా వున్న చోట్ల హాజరు చేయటానికి నానాపాట్లు పడుతున్నారు.

4) సర్వర్ సామర్థ్యం తక్కువగా వుండటం వలన ఆ చక్రం ఆగే వరకు దానివంక చూస్తూ కూర్చోవడం, హాజరు పడకపోతే బిపి, షుగర్‌లు పెరిగిపోయి అసహనం వచ్చి బోధనపై ప్రభావం చూపించింది.

5) ఐరీష్ వలన కంటి సంబంధిత వ్యాధులున్నవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

6) గతంలో పశ్చిమగోదావరి జిల్లాలో కలెక్టరు బయోమెట్రిక్ తప్పనిసరని ఎక్కడో ఒకచోట వేయాలని అధికారులు మెసేజ్ పెట్టడంతో పెరవలి మండలం పెరవలి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని రత్నకుమారి రెండు, మూడు చోట్ల తిరిగి పిహెచ్‌సిలో డివైస్ పనిచేస్తుందని తెలిసి హాజరు వేయాలనే హడావిడిలో హైవే దాడుతూ యాక్సిడెంట్‌లో చని పోయారు. ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేసినప్పటికి కలెక్టరు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

7) బయోమెట్రిక్ దుర్వినియోగం అయిన సందర్భాలు ఉన్నాయి.

పై సమస్యలు అన్ని పరిష్కరించి ఉన్నతశ్రేణిలో డివైస్‌లు ఇచ్చి సర్వర్ సామర్థ్యం పెంచి నెట్ సౌకర్యం కల్పించి బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తే ఉపాధ్యాయులు ఎందుకు వ్యతిరేకిస్తారు. బయోమెట్రిక్ హాజరు వలనే పూర్తి విద్యారంగం బాగుపడిపోతుందనే ఊహాజనితం మాత్రమే. నాణ్యమైన పరికరాలు ఏర్పాటు చేయలేకపోతే ఆఫ్‌లైన్‌లో బయోమెట్రిక్ తీసుకుంటే సమస్య పరిష్కారమవుతుంది.

బయోమెట్రిక్ మెషీన్ ఉపాధ్యాయులను పాఠశాలలకు సకాలంలో రప్పించగలదేమోకాని వారిలో వృత్తిపట్ల అంకిత భావం, నిబద్ధత లేకుండా ఆశించిన ఫలితాలు రావు.

పాఠశాల విద్యలో బయోమెట్రిక్ హాజరు లేని రోజులలో ఎంతోమంది ఉపాధ్యాయులు ఎంతో నిజాయితీగా వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసి సమాజం మన్ననలను పొందారు. ఇప్పుడున్న మనమంతా అటువంటి ఉపాధ్యాయుల చేతులమీదుగా జ్ఞాన సముపార్జన చేసి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దబడి ఉపా ధ్యాయ వృత్తిలోకి రాగలిగాం.

### "అమ్మఒడి ఎవరికి"? :

రాష్ట్రంలోని ఉపాధ్యాయులు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చర్చ చేస్తున్న అంశం 'అమ్మఒడి' పథకం. నూతనంగా అధికారంలోకి వచ్చిన పార్టీ తన మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన నవరత్నాల్లో 'అమ్మఒడి' పథకం ఒకటి. ఈ పథకం ప్రకారం బడికి పంపే పిల్లలున్న ప్రతి తల్లిదండ్రులకి రూ.15000/-లు నగదు చెల్లిస్తామని సారాంశం. పాఠశాల విద్యలో ప్రస్తుతం 68 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ బడుల్లో 39 లక్షలమంది పైగా చదువుతున్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఈ పథకం వర్తింపజేసేలా ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, సంఘాల నాయకులు కృషి చేయాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇప్పటికే జెఏసి నాయకత్వం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకే 'అమ్మఒడి' వర్తింపజేయాలని ప్రాతినిధ్యం చేసింది. అయితే ఈ ఒత్తిడి మాత్రమే సరిపోదు. అధికారి పార్టీ తరపున ఎన్నికైన శాసన సభ్యులందరికి ఆయా నియోజకవర్గాల్లో వున్న సంఘాల ప్రతినిధులు కూడా ప్రాతినిధ్యం చేయడం మంచిది.

'అమ్మఒడి' ప్రభుత్వ బడికి పరిమితం చేయకుండా ప్రైవేట్ బడుల్లో చదివే విద్యార్థులకు కూడా వర్తింపజేస్తే ప్రభుత్వ బడులకు నష్టంకలగడం ఖాయం. ఆర్థిక స్థోమత లేని తల్లిదండ్రుల పిల్లలే ఎక్కువ శాతం ప్రభుత్వ బడుల్లో చదువుతున్నారు. ఈ పథకంతో ఆర్థిక వెసులుబాటు కలిగితే ప్రైవేటు బడులకు వలసలు పెరిగి ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా తగ్గే అవకాశం వుంది. దీని ప్రభావం వలన భవిష్యత్‌లో ఉపాధ్యాయ నియామకాలు జరిగే అవకాశాలు తగ్గిపోతాయి. శిక్షణ పొందుతున్న, పొందిన ఉపాధ్యాయులకు తీవ్రనిరాశనిస్పృహలకు గురయ్యే అవకాశం వుంది.

తమిళనాడు అనుభవం ఒక ఉదాహరణ. విద్యాహక్కు చట్టం అనుసరించి 25% సీట్లను ప్రైవేట్ విద్యా సంస్థలు సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులను చేర్చుకోవాలని వారికయ్యే ఫీజులు ప్రభుత్వాలే భరించాలనే నిబంధనను తమిళనాడు ప్రభుత్వం అమలు చేసింది. దీనివలన ప్రభుత్వ బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ తగ్గి వేలాది ప్రభుత్వ టీచర్లు సర్‌ప్లస్‌గా మిగిలారు. ప్రస్తుతం వారంతా అంగన్వాడీ టీచర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు.

పై రెండు సమస్యలతోపాటు ఉపాధ్యాయుల్ని మానసికంగ వేధిస్తున్న మరో సమస్య బోధనేతర పనులు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పార్మెటివ్, సమ్మెటివ్ మార్కులు, మిడ్ డే మీల్ సమాచారం, ఆన్‌లైన్ చేయడం, పాఠశాలల్లో జరిగే ఎస్ఎంసి, పేరెంట్ టీచర్ సమావేశాలు, కిచెన్ గార్డెన్ పెంపకం, బాత్‌రూమ్‌ల ఫోటోలు అప్‌లోడ్ చేయడం, విద్యాశాఖ ఎప్పటికప్పుడు అడిగే సమాచారం క్రోడీకరించటం, తరచుగా హెచ్ఎం సమావేశాలు హాజరు కావడం వంటి పనుల వలన విద్యార్థుల ఉపాధ్యాయుల విలువైన బోధన సమయం తగ్గిపోయి విద్యార్థులు నష్టపోతున్నారు. దీనివలన పాఠశాల పనితీరుపై విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకం సడలిపోవడానికి దారితీస్తోంది.

రాష్ట్రంలో విద్యాశాఖలో పర్యవేక్షణ వ్యవస్థ లోపభూయిష్టంగా వున్నది. 40 ఉన్నత పాఠశాలలకు డివైఇఓ పోస్టు ఉండాల్సి వుండగా ఇప్పుడున్న డివైఇఓ పోస్టుల సంఖ్య 64 మాత్రమే. నియోజవర్గానికి ఒక డివైఇఓ పోస్టు మంజూరు కోసం పెట్టిన ఫైలు అటకెక్కింది. మండలానికి ఇద్దరు ఎంఇఓలు, జిల్లాకు ఇద్దరు డిఇఓలు ఇస్తామని హామీ ఇచ్చిన మంత్రుల మాటలు నీటిమూటలైనాయి.

పై పరిస్థితుల నేపథ్యంలో మనంకూడా మన పనివిధానం మారాలి. ప్రతియేటా విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ పాఠశాలలు మూతపడుతున్నాయి. విద్యార్థులు తగ్గి పాఠశాలలు మూతపడడానికి కారణాలు శాస్త్రీయంగా అధ్యయనం చేసి సంస్కరించే పరిస్థితి విద్యాశాఖ అధికారులకు లేదు. మనం పనిచేస్తున్న పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి మనవైపునుండి ఉన్న లోపాలను ప్రతి ఉపాధ్యాయుడు ఆత్మపరిశీలన చేసుకుని తగిన పరిష్కార మార్గాలు మననం చేసుకుని సమాజాన్ని బడిలో భాగస్వామ్యంచేసి నాణ్యమైన విద్యనందిస్తాం అనే నమ్మకాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు కలిగించాలి. అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలి. లేనిపక్షంలో పాఠశాలలు నిలబెట్టుకోవడం చాలా కష్టం. ఇది అంత సులభమైన పనికాదు. దీనికి అనేక అవరోధాలు వున్నాయి. ధృడసంకల్పంతో వాటన్నిటిని అధిగమించడమే పరిష్కారం.

మన బడిని కాపాడుకోవటం మన చేతుల్లోనే వుంది. ముందు మనం పనిచేసే గ్రామంలో సమాజ సహకారంతో బడిలో మౌలిక వసతులు కల్పించాలి. ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు వారి మధ్య విబేధాలు లేకుండా స్నేహపూరిత వాతావరణంలో కలిసి కట్టుగా పనిచేయాలి. బోధనేతర పని ఏదైనా సరే పాఠశాలేతర సమయాల్లో మాత్రమే చేయాలి. ఎట్టి పరిస్థితులలోను పాఠశాల సమయాలలో సెల్‌ఫోన్ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించ కుండా నిబద్ధతతో వ్యవహరించాలి. విద్యార్థుల తల్లిదండ్రులతో సత్సంబంధాలు కలిగివుండి వారి పిల్లల విద్యా ప్రగతి గురించి వారితో చర్చిస్తూ ఉండాలి. సాధ్యమైనంతవరకు పనిచేసే గ్రామంలో మకాంవుంటే మంచి ఫలితాలనిస్తుంది.

## సకాలంలో వార్తలు పంపండి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

**– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# "కష్టజీవి"కి ఇరువైపులా నిలచిన కవి శ్రీశ్రీ



ఏ కవి ఆవిర్భావం వల్ల ఈ ప్రపంచం ఇంకో అడుగు ముందుకు వేసిందో ఆ కవే "మహాకవి" అని సాహితీవేత్తలు చెప్పిన నిర్వచనం అక్షరాలా సరిపోయే వ్యక్తి శ్రీశ్రీ. నాయకులు పుట్టరు ప్రజలే తయారు చేసుకుంటారు. అలాగే కవులు పుట్టరు తయారు చేయబడతారు. నాటి సామాజిక సాంఘిక, ఆర్థిక పరిస్థితులలో భౌతిక వాస్తవాలతో సంఘర్షిస్తూ, మార్పుకు మద్ధతు ఇస్తూ పరిణామం చెందిన కవి. కవి అంటే కష్టజీవికి ఇరువైపులా వుండే వాడని చెప్పి శ్రామిక జీవుల పక్షం నాదని చెప్పిన సాహితీవేత్త.

ఆకాశంలో, రాజుల పొగడ్తలతో జమీందార్ల ఇంటి పెరటిలో బంధించిన సాహిత్యాబంధనాలు తెంచి ప్రజల మార్గం పట్టించి, ప్రజలలో "మరో ప్రపంచం పిలిపించి" అనే ఆ శక్తిని రేపి "అహింస ఒక ఆశయమే కాని, ఆయుధం ఎప్పుడూ కాదు. ఆశయం సాధించాలంటే ఆయుధం అవసరమే మరి" అని ఖడ్గసృష్టి చేశాడు మహాకవి శ్రీశ్రీ. మను చరిత్ర, వసు చరిత్ర వంటి కావ్యాల పాండిత్యమే సమస్తమూ అనుకొనే దశ నుండి ప్రజలకోసమే కళ, కవిత్వం అని సమాజానికి చెప్పి "కావున లోకపుట న్యాయాలూ కాల్చే ఆకలి, కూల్చే వేదన, దారిద్ర్యాలూ దౌర్జన్యాలూ పరిష్కరించే, బహిష్కరించే బాటలు తీస్తూ, పాటలు వ్రాస్తూ" కవి ముందుకు సాగాలని చెప్పిన వాడు శ్రీశ్రీ.



**ఎన్.వెంకటేశ్వర్లు**
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

**కవిత్వంలో అభ్యుదయం:**

1910 ఏప్రిల్ 30 జననం ఆ యేడాది గురజాడ "ముత్యాల సరాలు" ప్రచురితమయ్యింది. 1917 ప్రపంచ గతిని మార్చిన కార్మిక విప్లవం విజయవంతం అయ్యింది. అదనపు విలువ సృష్టించే వారికే అధికారం చేజిక్కింది. 1928లో "ప్రభవ" అనే కవిత వ్రాసినా, గురజాడ చెప్పిన" దేశమంటే మనుష్యులోయ్" కవిత శ్రీశ్రీలో అభ్యుదయాన్ని తట్టిలేపింది. నిరంతరం శ్రమించే వారికి ఎలాంటి సదుపాయాలకు నోచుకోక దోపిడీకి గురి అవుతున్న మనుష్యుల జీవితాలు శ్రీశ్రీని కదిలించాయి. భావకవిత్వం నుండి అభ్యుదయ కవిత్వానికి బాటలు వేయడమే కాదు భౌతికవాద దృక్పథం అలవర్చుకొని ప్రస్తుత సమాజ మార్పుకి "నవ కవిత"ను సృష్టించాడు శ్రీశ్రీ. "సింధూరం, రక్తచందనం, బంధూకం, సంధ్యారాగం, పులి చంపిన వేడి నెత్తురూ, ఎగరేసిన ఎర్రజెండా కావాలోయ్ నవకవనానికి" అని చాటాడు.

**సంధ్యాసమస్యలు:**

నాడు రచించిన కవిత నేటి పరిస్థితులకు అద్దం పడుతుంది. ఆ సాయంత్రం ఉడిపీ శ్రీకృష్ణ విలాస్‌లో, అటుచూస్తే బాదం హల్వా, ఇటుచూస్తే సేమ్యా ఇడ్లీ, ఎంచుకొనే సమస్య కలిగిందొక ఉద్యోగికి, అవును నేడు వాల్‌మార్ట్, రిలయన్స్, స్పెన్సర్ మానవ శ్రమను కారు చౌకగా దోచుకొని లాభాలతో మోసగించే పెట్టుబడీ దారులు ఒకవైపు, ఏ వస్తువు కొనాలోతెలియక అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్న మానవులు ఒకవైపు. జీవితాలను ఆనేడే ఊహించి వ్రాయడం మహాకవికే సాధ్యం అయ్యింది. మానవుడా! కవితలో సమాజం నిరంతరం మారుతుంది. మారేది అభివృద్ధివైపు వుంటుంది. ఈ మార్పు సమాజం భిన్నదృవాల ఘర్షణ వల్లే జరుగుతుంది. మార్పుకి తెగబడేది మానవుడే. మానవుడే చరిత్ర నిర్మాత అని చెప్పిన ధీశాలి. "దేశ చరిత్రలు" కవితలో ఏ దేశ చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం, నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం అంటూనే "అంతా తమ ప్రయోజకత్వం, తామే భువికధినాధులమని, స్థాపించిన సామ్రాజ్యాలు, నిర్మించిన కృత్రిమ చట్టాలే, ఇతరేతర శక్తులేస్తే పడిపోయెను పేకమేడలై, పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుట్టెను". చరిత్ర రాజుల, రాణుల పురణాలు కాదు, ఇతిహాసపు ఊహాలు కాదు ఆనాడే "మనకు అంతా తెలుసు" అని చెప్పేవారి అశాస్త్రీయతను తూర్పారబట్టి చరిత్ర ప్రజలు నిర్మిస్తారు. "నైలునది నాగరికతలో సామాన్యుని జీవన మెట్టిది, తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు, ప్రభువెక్కిన పల్లకి కాదోయ్, అది మోసిన బోయీలెవ్వరు" అని ప్రశ్నించాడు. గుప్తులకాలం స్వర్ణయుగం అని చెబుతున్న కాలంలో ఏ దేశంలో లేని కులవ్యవస్థకు పునాది పడింది భారత దేశంలో ఎవరి స్వార్ధం ఎంతో ఇప్పుడు తేల్చకపోతే నగ్నంగా కులపేరుతో బానిసలుగా చేసి వెట్టిచాకిరి చేయించిన మనుధర్మం ఇంకానా ఇకపై సాగదని శ్రీశ్రీ కవితా స్ఫూర్తితో మనమందరం గళమెత్తాలి కదా!

**మరో ప్రపంచం:**

మరో ప్రపంచం సాధ్యమే కాని ఈ సాధ్యాన్ని సాధించాలంటే మిద్యావాదం ఎలా అడ్డుపడుతుందో, మిద్యావాదపు విష పుత్రికలు

కులం, మతం మానవ సమిష్టి తత్వాన్ని చీల్చి చెండాడుతున్నాయో కళ్ళకు కట్టినట్లు "మిధ్యావాదం" కవితలో చెబుతాడు.

"మాయంటావా? అంతా మిధ్యంటావా? నా ముద్దులవేదాంతీ? జమీందారు రోల్సు కారు, మహారాజు మనీపర్సు మాయాంటావా! పాలికాపు నుదటిచెమట, కూలివాని గుండెచెరువు, మాయంటావా అని ప్రశ్నించాడు. నేటి సమాజంలో కర్మలకొద్ది ఫలం, పాపం, పుణ్యం స్వర్గం, నరకం పేరుతో దోపిడీని గుర్తించనీయకుండా విజ్ఞానం పెరిగిన కాలంలో అజ్ఞానపు ఆలోచనలను ముందుకు తెస్తూ కుండలలో మానవుని పుట్టారని నమ్మించడానికి ప్రయత్నం చేయడం ఎంత సాహసం. చమట మానవ జీవనాన్ని సుఖవంతం చేయటంలో కీలక భూమిక పోషిస్తుంది అని "పొలాలనన్నీ, హలాలదున్నీ.... బలంధరిత్రికి బలికావించే, కర్షక వీరులకాయంనిండా, కాలువ కట్టే "ఘర్మజలానికి" ఖరీదు లేదోయ్" చెప్పాడు. "లేదు సుఖం, లేదు సుఖం, బ్రతుకు వృదా, చదువు వృదా, సందులలో పందువలవలె" చేదుపాట కవితలో చెప్పిన అంశాలు నేటికీ అనువర్తింపచేయవచ్చు. ఐటి పేరుతో లక్షలమంది ఇంజనీర్లను తయారుచేసి, ఇంజనీరు కళాశాలల యాజమాన్యాలకు ఉపయోగపడే విధానాలు అమలుచేసి, ఒక గవర్నమెంట్ ఇంజనీరు ఉద్యోగాన్ని సృష్టించలేదు. ఆశ్చర్యం ఏమంటే నవ్యాంధ్ర రాజధాని నిర్మాణంలో మన దేశ ఒక్క ఇంజనీరు పనికిరాకపోవడం. అవునుకదా మనం బానిసలం, చదువు వృదాగా మారిపోయింది. ఈ చదువు నిరుద్యోగభృతి తీసుకొనే స్థాయికి ఎదిగిందా? ఆలోచించాలి. మనిషిని చంపి జంతువులను పూజిస్తున్నారు. జాగ్రత్త సుమీ! ఈ రోజు నీదాకా రాకపోవచ్చు మనకెందుకులే అనుకోవచ్చు రేపు నీదాకా వస్తుంది, వెనక్కి తిరిగి చూస్తే శ్మశానమే కనబడుతుంది.

**కవితకు వర్గ దృక్పథం :**

ఏ సమాజంలోనైనా కవిత్వంలో ఎవరిదో ప్రయోజనం వుంటుంది. ఆ మాటకొస్తే ఏ వర్గ ప్రయోజనం లేకుండా కవిత్వమే వుండదు. కవిత్వానికి స్వతంత్ర బావాలు, ఏదో ప్రకృతి వర్ణనలు వుంటాయి అనిపిస్తుంది. రాజకీయాలు కవిత్వానికి ఆపాదించవద్దని చెప్పడం పెద్ద రాజకీయం. రాజులకాలంలో రాజులను పొగడటమే కవిత్వం. బానిసకాలంలో యజమానులను సంతోషపెట్టడమే శత్రువుల లక్ష్యం. భూస్వాముల పెత్తందారుల కాలంలో భూస్వాముల గొప్పతనాన్ని కీర్తించడమే విజ్ఞానం. ఏ కాలం అయినా నాటి పాలకుల ప్రయోజనాలను రక్షించి కీర్తించడం సాంస్కృతిక రంగం ప్రధాన పనిగా వుంటుంది. దీనిని దిక్కరించి పాలితవర్గాల గొంతుకగా నిలిచిన గురజాడ, కందుకూరి, ఉన్నవ లక్ష్మీనారాయణ లాంటి వారి అభ్యుదయ అంశాలను పుణికిపుచ్చుకొని "నేను సైతం ప్రపంచాగ్నికి, సమిధనొక్కటి ఆహుతిచ్చాను" అనే జయభేరి కవిత అందించడంలో వర్గ దృక్పథం వుంది. కవితా వస్తువు కోసం అన్వేషణ అవసరం లేదు. "కుక్క పిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్ళా, కవితా మయమేనోయ్ అన్నీ" చుట్టూ వున్న ప్రకృతి, మనిషి, సంబంధాలు వీటిని కవితా వస్తువులుగా వాడి అద్భుతమైన కవిత్వాన్ని సృష్టించ వచ్చుని చెప్పడం "మహాకవి శ్రీశ్రీ"కే సాధ్యం అయ్యింది.

గ్రామాలకు గ్రామాలు వ్యసాయం కుదేలు అయ్యి ఖాళీ అయ్యిపోయి, పట్టణాలకు వలస కార్మికులుగా మారి బ్రతుకులేక హీనంగా బ్రతుకు నెట్టుకొస్తున్న "బాటసారి" దుర్భర పరిస్థితులు నేటి సమాజానికి అనువర్తింపచేయవచ్చు. కూటికోసం, కూలికోసం, పట్టణంలో బ్రతుకుదామని, తల్లి మాటలు చెవిని పెట్టక, బయలు దేరిన బాటసారికి..." ఈ కవితలో తల్లడిల్లే తల్లికి అని పదప్రయోగం ఎంతహృదయ విదారకంగా వుంటుంది. మేమెస్తే ఉద్యోగం, మాతోనే సాధ్యం అని పాలకులు ఎంతచెప్పినా ఆచరణలో కొలువు గగనం అవుతున్న రోజుల్లో ఎంఏ చదివి ఆటోరిక్షావాలాగా మారుతున్న దీన పరిస్థితి ఇప్పటికీ కనిపిస్తుంది.

అందరం కలిసిచేసిన ఈ అందమైన వస్తు సముదాయం అంతా, ఎక్కడో ఒక్కడే వచ్చి, ఎత్తుకుపోతూవుంటే చూచి, అన్యాయం అన్యాయం అని మేమంటే, అనుభవించాలి మీ కర్మం అంటాడు అని కర్మ సిద్ధాంత పేరుతో జరుగుతున్న మోసాన్ని ప్రపంచానికి చాటాడు "పొద్దుపొడిచి పొద్దు గడిచేదాకా, ఎద్దుల్లాగా పనిచేసే మమ్మల్ని, మొద్దుల్నీ, మొరటుల్నీ చేసి, ముద్దుకు కూడా దూరం చేసాడు, ఘోరం ఇది దారుణం ఇదంటే, ఆచారం అడుగు దాట రాదంటాడు" అని ఆచారాల, మనోభావాల పేరుతో జరిగే రాక్షస రాజకీయ క్రీడను "వాడు" కవితలో చెప్పాడు. సంస్కృతి, సాంప్ర దాయాల పేరుతో నిరూపించబడని అశాస్త్రీయతను ముందుకు తెచ్చి ప్రజల మధ్య విచ్ఛిన్నతను సృష్టించడాన్ని ఆనాడే గుర్తించిన కవి శ్రీశ్రీ.

ఆరోగ్యంగా, గౌరవంగా జీవించే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించింది. బావప్రకటన స్వేచ్ఛ పౌరుల హక్కు. ఈ హక్కులకు భంగం కలిగితే మానవ జీవనానికి వినాశనం అని చెప్పిన "వ్యత్యాసం" కవిత ఆలోచింపజేస్తుంది.

**శైశవ గీతం :**


పాపం పుణ్యం ప్రపంచ మార్గం, కష్టం సౌఖ్యం శ్లేషార్థాలు, మెరుపు మెరిస్తే వాన కురిస్తే... మీదమీదే సమస్త విశ్వం, మీరే లోకపు భాగ్య విధాతలు" అని శైశవ గీతంలో చెబుతూ పిల్లలలో శాస్త్రీయత నింపితే ఈ సమాజం భవిష్యత్‌లో విజ్ఞానవంతమైన సమాజంగా మారుతుంది. ఉపాధ్యాయులు శాస్త్రీయ భావాలను, విద్యార్థులకు బోధించడం ద్వారా భాగ్యవిధాతలను తయారు చేయవచ్చు.

**జగన్నాథ రథ చక్రాలు – భూ మార్గం :**

పతితులారా! భ్రష్టులార, బాధా స్పర్శదష్టులారా! ఏడవకండేడవ కండి! ఆకాశపు దారులవెంట హడావుడిగ వెళ్ళిపోయే జగన్నాథుని రథ చక్రాల్, భూమార్గం పట్టిస్తాను, భూకంపం పుట్టిస్తాను" అని కష్ట జీవుల, కార్మికులకు ఆశాజనక గీతాన్ని రచించబడడమేకాదు ఆ రథ చక్రాల క్రింద నలిగిపోయే దోపిడీ దారులు, దోషాలను తుడిచి పెడుతుంది. స్వాతంత్ర్యం, సమభావన, సౌభ్రాతృత్వం పునాదులుగా ఇళ్ళులేస్తాయని అంటాడు శ్రీశ్రీ. ఈ పోరాటం జరిగేటప్పుడు ఎవరూ తప్పించుకోలేరు "ఎటో ఇటో ఎటో" కలిసి పోవాల్సిందే. నీవే వర్గమో తేల్చుకోవాల్సిందే. నిశ్చలముగా వుండటం ఆసాధ్యం రానున్నాయి మంచి రోజులు ఒకిరికి ఒకరం తోడై దోపిడీకి చరమగీతం పాడదాం రండి శ్రీశ్రీ 1983 జూన్ 15న మరణించినా కష్ట జీవికి తోడు అయ్యే కవిత్వ ఆయుధాన్ని అందుకొందాం.

శ్రీశ్రీ చెప్పినట్లు "సాధారణ పరిస్థితులు సామ్యవాదాన్ని తీసుకు రాలేవు, కాలం ఇంకా కళాపెళా ఉడకాలి, సరిఅయిన వంట వాళ్ళు దొరకాలి" ఈ వంట వాళ్ళను తయారుచేద్దాం. మనకే సాధ్యం.

# 2019 ఎన్నికలు




మొత్తానికి మే 23న ఎన్నికల ఫలితాలు వచ్చాయి. రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వం యెడల, చంద్రబాబు పాలనయెడల ఎంత తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారో ఫలితాలు తెలియజేస్తున్నాయి. ఒక మేరకు విశాఖపట్నం, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాలలో తెలుగుదేశం ప్రతినిధులు కనపడుతున్నారు తప్ప తక్కిన రాష్ట్రం అంతా జగన్ ప్రభంజనం గట్టిగా ఒక ఊపుఊపింది. 85% సీట్లను కైవసం చేసుకోవడం విశేషం. ఓడిపోయినా, తెలుగు దేశానికి 39% ఓట్లు వచ్చాయి. వైఎస్సార్ సిపికి 49.5% వచ్చాయి. ఎన్నికలముందు పసుపు-కుంకుమ, అన్నదాత సుఖీభవ అన్నక్యాంటీన్లు, పెన్షన్ల పెంపు వంటి ఎన్ని ఎత్తులువేసి ప్రలోభపెట్టినా ప్రజలు వాటి ప్రభావంలో పడలేదు. నిస్సందేహంగా ఈ ఎన్నికలు చంద్రబాబు ప్రజావ్యతిరేక పాలనపై ఓటర్లు ఇచ్చిన తీర్పు. ఆ వ్యతిరేకత ఒక్కసారి జగన్‌కు అవకాశం ఇచ్చి చూద్దాం అనేలా చేసింది.



ఎం.వి.ఎస్.శర్మ
మాజీ శాసనమండలి సభ్యులు

ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, రాష్ట్రానికి నిధుల కేటాయింపు, రైల్వేజోన్, కడప స్టీలు ప్లాంట్ వంటి అనేక అంశాలలో రాష్ట్రానికి బిజెపి నమ్మకద్రోహం చేసింది. దీనిని ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. ఆ పార్టీతో నాలుగేళ్లపాటు అంటకాగిన టిడిపి మీదకు కూడా ఆ ఆగ్రహాన్ని మళ్లించారు. దేశంలో అన్ని రాష్ట్రాలలోనూ ఓటింగ్ బలాన్ని పెంచుకున్న బిజెపి ఆంధ్రలో మాత్రం పెంచుకోలేక పోయింది. కేవలం 0.84% ఓటింగ్ వచ్చింది.

తెలుగుదేశం, వైయస్ఆర్‌సిపిల మధ్య జరిగిన తీవ్రమైన పోటీలో డబ్బు, మీడియా, కులమత దురభిమానాలు, బెదిరింపులు, స్థాయికి తగని పరస్పర దూషణలు - అన్నీ అస్త్రాలు అయ్యాయి. ముఖ్యంగా డబ్బు నీళ్లలా ప్రవహించింది. ఇంత తీవ్రమైన పోటీలో మూడో శక్తిగా అడుగిడిన జనసేన-బిఎస్‌పి-వామపక్షాలు కూటమి ప్రభావం చాలా పరిమితం అయిపోయింది. యువతలో పలువురు ఈ కూటమి తరపున హడావుడి చేసినా ఓటింగ్‌లో నిలబడలేదు. కేవలం 6.48 శాతం ఓట్లు ఈ కూటమికి వచ్చాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ ఓడిపోయారు.

కొత్త ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని వున్నారు. ప్రమాణ స్వీకారం చేయగానే పెన్షన్లను నెలకు రూ.250 చొప్పున పెంచడం, మధ్యాహ్న భోజన కార్మికులకు, ఆశావర్కర్లకు వేతనాలు పెంచుతూ ఉత్త ర్వులు జారీ చేయడం మంచిదే. దాదాపు ఏడాదిన్నర కాలం సాగించిన పాదయాత్రలో 'నేనున్నాను' అంటూ ప్రజలకు జగన్ ఇచ్చిన భరోసాను ఇప్పుడు నిలబెట్టుకోవాలి. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను సాధించడం. విభజన హామీలను అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవడం అవసరం.

మన సిపిఎస్ రద్దు విషయంలో ఇచ్చిన హామీని తొందరగా నెర వేర్చాలని, పిఆర్‌సి అమలుకై చర్యలను వేగవంతం చేయాలని ఆశిద్దాం. ప్రజా సంక్షేమం వైపుగా, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల సంక్షేమం దిశగా కొత్త ప్రభుత్వం వేసే ఒక ముందడుగుకు మనం రెండు అడుగులను ముందుకువేద్దాం. ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం అందిద్దాం.

చంద్రబాబు ప్రభుత్వం ఇంతగా తోసిపోవడానికి గల కారణాలను జగన్ గుర్తు పెట్టుకోవాలి. ప్రజా ఉద్యమాలపట్ల తీవ్రమైన అసహనంతో చంద్రబాబు వ్యవహరించారు. తనను ప్రశ్నించే వారంతా అభివృద్ధి నిరోధకులని ఆరోపించారు. చట్టబద్ధమైన ఉద్యమాలను సైతం నిరంకుశంగా అణచివేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ద్వైపాక్షిక చర్చల పద్ధతి కీలకం. సంఘాల అభిప్రాయాలను గౌరవించడం అవసరం. కాని చంద్రబాబు ఈ ప్రక్రియను ఘోరంగా నిర్లక్ష్యం చేశారు. ఉపాధ్యాయులంతా తనకు విధేయతతో ఉండి రాజకీయంగా తనవెంట నిలవాలని భావించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విధేయులుగా ఉంటారేతప్ప, రాజకీయంగా అమ్ముడుబోరు. ఒకరిద్దరు నాయకుల్ని పదవులతో ప్రలోభపెట్టగలరేమోగాని ఉపాధ్యాయులందరినీ ప్రలోభపెట్టలేరు. 2019 ఎన్నికలు బహుశా చంద్రబాబుకు గట్టి పాఠాన్నే నేర్పాయనుకోవాలి. అయితే దీనినుంచి ముందు నేర్చుకోవలసింది కొత్త ముఖ్యమంత్రిగారే. తాను ఏం చేయకూడదో ఆయన నేర్చుకోవాలి. ప్రజాస్వామ్య ప్రక్రియలో రాజకీయ పార్టీలు శిష్యులైతే, ఓటర్లే గురువులు. ఎప్పటికప్పుడు తిరుగులేని పాఠాలు నేర్పగలరు వారు.

కేంద్రంలో మరింత బలంపెంచుకుని రెండోసారి వరసగా నెగ్గిన బిజెపి ప్రభుత్వం తన ఉద్దేశాన్ని బైటపెట్టడంలో ఏ మాత్రమూ తాత్సారం చేయడంలేదు. దేశ ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసే చర్యలు వేగంపుంజుకున్నాయి. గాంధీ మహాత్ముని హంతకుడిని హీరోగా చూపించే ఎంపీలు తయారయ్యారు. మత సామరస్యం, లౌకిక తత్వం వంటి పదాలు దేశద్రోహంకింద జమకట్టే ప్రచారం ఊపందుకుంది. ఇది చాలా ప్రమాదం. మన దేశంలో ఈ విభేధాలు, విద్వేషాలు పెచ్చుమీరినప్పుడే మనం స్వతంత్రత కోల్పోయి 200 సం॥లు పరాయి పాలనలో మగ్గవలసి వచ్చింది. అన్ని మతాల, అన్ని కులాల, అన్ని ప్రాంతాల, అన్ని భాషల ప్రజలు జాతీయోద్యమ స్రవంతిలో ఏకమై పోరాడినప్పుడే మనకి తిరిగి స్వాతంత్ర్యం సిద్ధించింది. ఇప్పుడు మళ్లీ విద్వేషపూరిత, విచ్ఛిన్నకర చర్యలు ప్రభుత్వ ప్రమేయంతోటే జరగడం దేశానికి రానున్న ప్రమాదాలకు సంకేతం. ఇంకోపక్క ప్రభుత్వరంగ సంస్థలను అమ్మెయ్యడానికి, కార్మిక సంఘాల హక్కులను కుదించే చట్టాలు రూపొందించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. నయా ఉదారవాద విధానాల ప్రమాదం పెరిగింది.

ఈ సవాలును దేశంలోని ఇతర ప్రజాస్వామిక, లౌకిక శక్తులతో పాటు ఉపాధ్యాయులు కూడా గట్టిగా ఎదుర్కోవడం ఎంతైనా అవసరం.

# ఫిజికల్ సైన్స్ సిలబస్‌లో మార్పులు



ఆర్. శివనాగేశ్వరరావు
ఎస్.ఏ., అత్తోట, కొల్లిపర
(మం), గుంటూరు జిల్లా

జాతీయ విద్యా ప్రణాళిక చట్రం-2005 సూచనలు, విద్యా హక్కు చట్టం-2009. రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం-2011 ఆశయాల మేరకు మన రాష్ట్రంలో నూతన పాఠ్యపుస్తకాలు రూపొందించిన విషయం మనందరికీ తెలిసినదే. ఇందులో భాగంగా 2013 సం॥లో 8,9 మరియు 2014 సం॥లో 10వ తరగతి నూతన పాఠ్య పుస్తకాలు ప్రవేశ పెట్టారు. పాఠశాల విద్యలో పదవ తరగతి అత్యంత కీలకమైనది. దీనిని పాఠశాల విద్యలో చివరి మెట్టుగా భావిస్తాము. విద్యార్థి పదవ తరగతి పూర్తి చేసిన తర్వాత చదవబోయే ఇంటర్ మీడియట్ కోర్సుకు గాని లేదా ఇతర పోటీ పరీక్షలకు ఉప యోగపడే విధంగా 8,9 మరియు 10వ తరగతి పాఠ్యాంశాలను అనుసంధానము చేయవలసిన అవసరం ఉన్నది. ఇందుకు తగినట్టుగా రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రంలో పేర్కొన్నట్లు పాఠ్య పుస్తకాలు క్రింది అంశాలను ప్రతిబింబించే విధంగా రూపొందాయి.

1. బట్టీ విధానానికి స్వస్తి పలకాలి.
2. నేర్చుకోవడం పాఠ్యపుస్తకాలకే పరిమితం కారాదు.
3. తరగతి గదిలో నేర్చుకున్న అంశాన్ని దైనందిన జీవితంలో ఉపయోగించుకోగలగాలి.
4. పిల్లల సామర్థ్యాలను వెలికి తీసేలా మూల్యాంకనం విధానా లుండాలి.

కాని 8,9,10 తరగతుల భౌతిక రసాయన శాస్త్ర పాఠ్య పుస్తకాలను భారత్వపరంగా పరిశీలించినట్లయితే 8,9 తరగతులలో ఒక్కొక్క దానిలో 10 పాఠ్యాంశాలు, 10వ తరగతిలో 14 పాఠ్యాంశాలు ఇవ్వడం జరిగినది. దీనివలన విద్యార్థులలో 10వ తరగతిలో భౌతిక శాస్త్రం విషయంలో ఒత్తిడికి గురికావలసి వస్తుంది. పైగా క్లిష్టమైన పాఠ్యాంశాలను ఈ తరగతిలో ఇవ్వడం వలన మానసికంగా ఒత్తిడికి గురికావలసి వస్తుంది.

10వ తరగతిలో ఎక్కువమంది విద్యార్థులు గణితం, సైన్సు సబ్జెక్టులలోనే తప్పుతున్నారు. సబ్జెక్టుపై పట్టులేకపోవడం వలన విద్యార్థులు సైన్సులో వెనుకబడిపోతున్నారని విద్యా విషయ నిపుణుల పరిశీలనలో తేలినది. భౌతిక శాస్త్రంపై విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు పాఠశాల విద్యాశాఖ అధికారులు దృష్టి సారించారు. హైస్కూలు పోస్టులో విద్యాప్రమాణాలపై ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్న ఎస్‌సిఈఆర్‌టి నిపుణులు మన రాష్ట్రంలో భౌతిక రసాయన శాస్త్ర విషయ నిపుణుల బృందం సూచనల మేరకు దిద్దుబాటు చర్యలు చేపట్టారు.

2019-20 విద్యా సంవత్సరంలో ఇందుకనుగుణంగా బోధనలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చేలా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా 8,9,10వ తరగతి భౌతిక రసాయన శాస్త్ర పాఠ్యాంశాలలో మార్పులు, చేర్పులు చేశారు.

పదో తరగతిలో ప్రస్తుతం ఉన్న 2,3 పాఠ్యాంశాలు రసాయన చర్యలు - సమీకరణాలు, కాంతి పరా వర్తనం అనే పాఠ్యాంశాలను తొలగిం చారు. ఇందులో రెండు పాఠ్యాంశాలు తగ్గించడంతో ఇక నుంచి విద్యార్థులు 12 పాఠ్యాంశాలను చదవవలసి ఉంటుంది. తద్వారా విద్యార్థులకు కొంతభారం తగ్గినట్లవుతుంది.

తొమ్మిదో తరగతిలో ఇప్పటివరకు 10 పాఠ్యాంశాలు ఉండేవి. ఇందులో 1వ పాఠ్యాంశము-మన చుట్టూ ఉన్న పదార్థం తొలగించి పదవ తరగతిలో తొలగించిన 'రసాయన చర్యలు - సమీకరణాలు' ను 6వ పాఠ్యాంశముగాను, కాంతి పరావర్తనము అను పాఠ్యాంశ మును రెండు భాగాలు చేసి రెండవ భాగమైన "వక్రతలాల వద్ద కాంతి పరావర్తనం"ను 7వ పాఠ్యాంశము గాను చేర్చిరి. ఈ తరగతిలో నూతనంగా "ప్రమాణాలు- గ్రాఫ్‌లు" 12వ పాఠ్యాం శముగా చేర్చ బడినది.

8వ తరగతిలో తొమ్మిదో తరగతిలో తొలగించిన "మన చుట్టూ ఉన్న పదార్థం'ను 1వ పాఠంగాను, పదిలో తొలగించిన కాంతి పరావర్తనంలో తొలి భాగం "సమతలాల వద్ద కాంతి పరావర్తనం'ను 10వ పాఠంగాను చేర్చబడినది. ఇక నుంచి 8వ తరగతి విద్యార్థులు 12 పాఠ్యాంశాలను చదవాల్సి ఉంటుంది.

పాఠాల చివరలో ఇప్పుడున్న అంశాలు...

(1) కీలక పదాలు (2) మనం ఏం నేర్చుకున్నాం? (3) అభ్యసనాన్ని మెరుగుపరచుకుందాం... అనే అంశాలతో పాటు పాఠ్యాంశాలలో వచ్చే కృత్యాలలో ఉపయోగించు 'పరికరాల జాబితా' అనే అంశాన్ని ప్రవేశ పెట్టారు. అలాగే తెలివైన విద్యార్థులు 'ప్రయత్నించండి' అనే అంశంలో క్రితం పుస్తకంలో 'అభ్యసనాన్ని మెరుగుపరుచుకుందాంలో కఠినమైన ప్రశ్నలు ఇవ్వడమైనది.

పదవ తరగతి పాఠ్య పుస్తకంలో విద్యార్థుల స్థాయికి మించిన కొన్ని కఠినమైన అంశాలను 'ఇన్‌బాక్స్'లలో ఉంచడమైనది. ఇవి విద్యార్థులు పరీక్షలు దృష్టితో చదవాల్సిన పనిలేదు.

3వ పాఠం - ప్రయోగశాలా కృత్యం-1లో ప్రో సర్కిల్ తయారీ, 'స్నెల్' నియమము ఉత్పాదన, 4వ పాఠము వక్రతలాల వద్ద కాంతి వక్రీభవనములో 'ప్రతిబింబము ఏర్పడే విధానం-వక్రతలాలకు వక్రీభవన సూత్రం' ఉత్పాదన, కనుక సూత్ర ఉత్పాదన మరియు కటక తయారీ సూత్రం ఉత్పాదన ఇన్ బాక్స్‌లో ఉంచడం జరిగినది. 7వ పాఠము - మూలకాల వర్గీకరణ ఆవర్తన పట్టికలో పాత మెండలీఫ్ ఆవర్తన పట్టికకు క్రింద సవరించబడిన మెండలీఫ్ ఆవర్తన పట్టిక చేర్చడమైనది. 9వ పాఠము విద్యుత్ ప్రవాహంలో ప్రయోగశాలా కృత్యం-ఓమ్ నియమము సరిచూచుటలో 'రియోస్టాట్' తయారి చేర్చడమైనది. 10వ పాఠం-విద్యుదయాస్కాంతత్వంతో - ఫారడే నియమము ఉత్పాదన ఇన్ బాక్స్‌లో ఉంచడమైనది. 12వ పాఠం - కార్బన్ - దాని సమ్మేళనాలలో నామీకరణములో కొన్ని సవరణలు చేసి సులభమైన రీతిలో ఇవ్వడమైనది.

అలాగే పాఠశాల విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్ వారు భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా గత సంవత్సరం నుండి ప్రారంభించబడిన 'ఎనరైంగ్ టెక్ట్స్ బుక్స్' అనేది విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ఉపయుక్తకరమైన అదనపు సమాచారము డిజిటల్ టెక్నాలజీ ద్వారా పాఠ్య పుస్తకాలలో నిక్షిప్తము చేయబడినది.

ఈ విద్యా సంవత్సరం పాఠశాలలకు చేరిన పాఠ్య పుస్తకాలలో పై మార్పులు, చేర్పుల వలన భౌతిక రసాయన శాస్త్రము చదివే విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు అనువుగా, అనుకూలంగా ఉండగలదని, విద్యార్థులకు పరీక్షలలో మంచి ఫలితాలు వస్తాయని ఆశిద్దాము.

# కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలో



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

వేసవి సెలవులు ముగిసాయి. కొత్త విద్యా సంవత్సరం మొదలయింది. బడుల్లో చదువుల సందడి ప్రారంభమయింది.

విద్యార్థుల తల్లిదండ్రుల్లో అనేక ప్రశ్నలు. ఏది మంచి బడి ఎక్కడ మంచి చదువు దొరుకుతుంది? ఎక్కడ తక్కువ ఫీజులు ఉంటాయి? తక్కువ ఫీజులుంటే చదువు కూడా నాసిరకంగా ఉంటుందేమో? ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నారంటే చదువు కూడా బాగా ఉంటుందేమో? ప్రభుత్వ స్కూల్లో కూడా బాగా చెబుతున్న మాట నిజమేనా? ఇలాంటి ప్రశ్నలైతే మనసులో ఉంటాయిగాని అంతా కార్పొరేట్ స్కూళ్ళ ప్రచార ఆర్భాటాల్లో కొట్టుకొనిపోయేవారే. ఎక్కడ వెనుకబడి పోతామోనని ప్రతి తల్లికి తండ్రికి భయం వెంటాడుతూ ఉంటుంది. ఈ భయమే విద్యా వ్యాపారులకు పెట్టుబడి.

కాని మంచి చదువు గురించి, పిల్లల గురించి ఎవరూ ఆలోచించరు. మంచి చదువు ఎలా ఉంటుంది? పిల్లలు ఎలా నేర్చుకుంటారు? ఈ విషయాల గురించి టీచర్లు ఆలోచించగలిగితే పిల్లలకు కొంతైనా మేలు జరుగుతుంది.

**ఏది మంచి చదువు :**

మంచి చదువంటే బుర్రలు బద్దలుకొట్టుకొనేంత క్లిష్టమైన విషయం కాదు. అది ఎలాంటి విషయమైనా గావచ్చు పిల్లలను ఆలోచింపజేయగలిగేదే మంచి చదువు. ఒక విషయాన్ని అర్థం చేసుకొనేప్పుడు శాస్త్రీయంగా ఆలోచించగల్గితే చాలు. ఇలా ఆలోచించడం కూడా ప్రత్యేకంగా నేర్పనవసరం లేదు. ఎందుకంటే ఇది మనిషికి సహజగుణం – సందేహించడం, ప్రశ్నించడం, తెలుసుకోవడం అనేవి విద్యార్థుల్లో సహజంగానే ఉండే లక్షణాలు– వాటిని అలా ఉంచగల్గితే చాలు. అయితే ఇందుకోసం పిల్లలకు కొన్ని నైపుణ్యాలు ఉండాలి. చదవడం, రాయడం తెలియకపోతే చేయగలిగిందేమీ లేదు.

**బేసిక్స్ తెలియని చదువులు :**

కనీస భాషాజ్ఞానం, కనీస గణిత అవగాహన లేకుండానే పదవ తరగతి కూడా దాటేస్తున్న విద్యార్థుల సంగతి మనకు తెలుసు. ఇదంతా బహిరంగ రహస్యం. ప్రతియేటా క్లాసులు ఎగబాకి పైకి పోతూఉంటారు. టీచర్లు పాఠాలు సిలబస్ పూర్తి చేయడంలో తలమునకలైపోయి ఉంటారు. ఏదైనా చేయాలని మనస్సులో ఉన్నా నిస్సహాయులైపోతారు. ఇది ఒక్కరితో జరిగేదికాదు. పాఠశాల మొత్తంగా ఒక ప్రణాళిక ప్రకారం జరగాలి.

**బడికి ఒక ప్రణాళిక :**

పై నుండి ఎన్ని ప్రణాళికలు వచ్చినా ప్రతి బడికి ఒక ప్రత్యేక ప్రణాళిక ఉండాలి. ఆ బడిలో ఉన్న పిల్లల సంఖ్య, టీచర్ల సంఖ్య, పిల్లల స్థాయి, మొదలయిన విషయాలును బట్టి హెడ్మాష్టరూ టీచర్లూ కలిసి తమ బడికి తగిన విధంగా ఒక ప్రత్యేక ప్రణాళికను తయారు చేసుకోవాలి. ఈ పని చేయడానికి ప్రధానోపాధ్యాయుడు కొంత స్వేచ్ఛను చొరవను తీసుకోవాలి.

**బేసిక్స్ నేర్పడానికి :**

మనం యుద్ధం చేయాలంటే ఆయుధాలు కావాలి. ఇలాగే పిల్లలు చదువుకొని పైకి వెళ్లాలంటే చదవడం, రాయడం గణితం నాలుగు ప్రక్రియలు రావాలి. ఇవి లేకుండా చదవమని పిల్లల మీద ఒత్తిడి చేయడం న్యాయంగాదు. కాబట్టి బేసిక్స్ నేర్పడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.

**బడి తెరిచిన ప్రారంభంలో**

బడి తెరవగానే పాఠాలు మొదలు పెట్టకుండా బేసిక్స్ నేర్పడానికి ఒక ప్రణాళిక తయారుచేసుకోవాలి. ఏదో మొక్కుబడిగా కాకుండా సీరియస్‌గా కార్యక్రమాన్ని నిర్వహించాలి. పిల్లలకు మేము నేర్చుకోక తప్పదనే అభిప్రాయం కల్గించాలి. ఇందుకోసం క్లాసు మొత్తంగా తీసుకోవాలా? ఇలాంటి వారిని వేరుచేసి ప్రత్యేకంగా చెప్పాలా? సాయంకాలం ఒకటి రెండు గంటలు అదనంగా నేర్పాలా అనేది ఆ స్కూలు పరిస్థితినిబట్టి ఏర్పాటు చేసుకోవాలి. 6వ తరగతికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి. కనీసం 3 నెలలు ఇలా చేయండి.

**ఫలితం ఎలా ఉంటుంది? :**

ఫలితం యాభైశాతమే కన్పిస్తుంది. నిరుత్సాహపడనవసరం లేదు. ఈ యాభై శాతం పునాది మీద పిల్లలు స్వయంగా ప్రయత్నించి రెండు మూడు సంవత్సరాలలో సంపూర్ణంగా నేర్చుకొంటారు. పిల్లలు రాసే తప్పులు చూసి భయపడనవసరం లేదు. సరిచేసుకొంటారు.

**దేనికెంత ప్రాధాన్యత ఇవ్వాలి :**

తెలుగైనా ఇంగ్లీషైనా మొదట బాగా చదవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఒక పాఠాన్ని ఒకసారి చదివి వదిలేయకూడదు. వేగంగా స్పష్టంగా చదవగలిగే వరకు చదవడం నేర్పాలి. ఇందుకోసం క్లాసులో చురుకైన విద్యార్థుల సహాయం తీసుకోవాలి. ఈ పాఠంలోని వాక్యాలను రాయడం నేర్చుకోడానికి ఉపయోగించుకోవాలి. ముఖ్యంగా స్వంత విషయాలు, అభిప్రాయాలు, ఆలోచనలు, స్వంత మాటల్లో రాయించడం అలవాటు చేయాలి. తప్పులు రాసినపుడు ఆ తప్పులు వాళ్ళ చేతనే గుర్తింపచేయండి. ప్రతిసారి వేలెత్తిచూపి భయకంపితులను చేయగూడదు.

**పరీక్షలు – మార్కులు :**

12 సం॥లలోపు పిల్లలకు చెప్పే పాఠాలు భాషా పరిజ్ఞానాన్ని పెంచుకోడానికి మాత్రమే ఉపయోగపడతాయి. విషయం పిల్లల బుర్రలకు ఎక్కదు. అంతా మరిచిపోతారు. 8వ తరగతి నుండి మాత్రమే అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తారు. కాబట్టి 7వ తరగతి లోపు పిల్లల మార్కుల గురించి ర్యాంకుల గురించి చింతించనవసరం లేదు. చదవడం రాయడం వచ్చా?లేదా? గణితం నాలుగు ప్రక్రియలు (+,− ×,÷) తెలుసాలేదా ఇవే ముఖ్యం.

పిల్లల భవిష్యత్తుకోసం ఈ మాత్రం చేయలేమా!

# SRI Y.N. COLLEGE(Autonomous), NARSAPUR, W.G.Dt.,

*(Estd.1949)*

**(Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram)**

**THRICE ACCREDITED BY NAAC WITH "A" GRADE**

Recognised by UGC as " COLLEGE WITH POTENTIAL FOR EXCELLENCE "

## COURSES OFFERED

**P.G.COURSES**: M.B.A., M.C.A., M.Sc. (Maths), M.Sc (Biotech), M.Sc.(Org. Chemistry) M.A. (English) & M.A. (Public Admn.)

**Research Centre**: M.Phil & Ph.D. in Public Administration & Management Studies (MBA)

**U.G. COURSES** (Autonomous ) :

**B.Sc.** : MPC (EM & TM), MPE (EM), MPCs (EM), MECs (EM), MCCs BZC(TM)., Chemistry - Biotech - Microbiology (EM), Mathematics, Statistics & Computer Science (EM) Chemistry, Zoology & Aqua Culture Technology (EM) and Chemistry, Zoology & Paramedical Technology (EM)

**B.A.** : H.E.P., H.P. Spl. Eng., and H.G.T.,(Tourism)

**B.Com.** : (EM & TM) and Vocational (EM) ,

**BBA** : Bachelor of Business Administration (EM)

*Job Oriented Certificate courses included in the syllabus for Autonomous degree students*

**B.Ed.,:** Bachelor of Education

**D.Ed.,:** Diploma in Elementary Education

**SRI Y.N. JUNIOR COLLEGE: EET (Electronics Technician) , CSE(Computers), (Vocational) ET (Electrical Technician), MLT (Medical Lab Technician) (EM)**

**SRI Y.N. DIAMOND JUBILEE JUNIOR COLLEGE :**

M.P.(EM & TM), Bi. P.(EM & TM), HEC (EM & TM), CEC (EM & TM)

## HRD Centre

***(Skill Development & Placement Cell) – (****Registered with APSSDC)*

- ***Training in Employability Skills, Communication Skills & Competitive Exams***
- ***Offering Skill Development Courses • Organizing Campus Placements***

## UGC - NSQF Courses

**Diploma Courses: 1) Web Technology & Multimedia**
**(Diploma 1 year, Adv. Diploma – 2 years)**
**B.Vocational Degree Courses: 1) Fashion Technology & Apparel Designing**
**(3 years) 2) Health Care & Nursing**

- NCC, NSS, Sports & Games, Fine Arts •Yoga & Health Centre • Community Service Centre
- Decent Women's Hostel in the Campus and Women Empowerment Cell

| G.V.K.RAMA RAO<br>Vice President | Dr. C.SATYANARAYANA RAO<br>Secretary & Correspondent | Sri P.SREE RAMA RAO<br>Treasurer |
|---|---|---|

Dr. KARNA VENKATESWARLU
**Principal**

Dr. N. CHINTA RAO
**Director, Dr.C.S.Rao P.G. Centre**

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ:**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: ikyopadhyaya1975@gmail.com

ప్రశ్న : నేను ఎస్‌జిటిగా ఉద్యోగంలో చేరి 8,16 సం॥ల స్కేళ్ళు పొంది తదుపరి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందాను. ఎస్‌ఏ కేడర్‌లో 6,12,18 సం॥ల స్కేలు తీసుకుని పెన్షన్ ప్రతిపాద నలు పంపంగా ఎ.ఎ.ఎస్. గరిష్టంగా 4సార్లు మాత్రమే తీసు కోవాలని, కావున అదనంగా చెల్లించిన సొమ్ము రికవరీ కొరకు యాభైవేలు నిలిపివేస్తూ పెన్షన్ ప్రతిపాదనలు ఆమోదిస్తూ ఏ.జి. కార్యాలయం వారు ఉత్తర్వులు పంపారు సమంజసమేనా?

– వరలక్ష్మి, జంపని

జవాబు : సరియైనది కాదు. ఆర్థిక శాఖ లేఖ నం.1453/140/ పిసి-2/2008-2; తేది.18.04.2009 ప్రకారం కనీసం 3 తీసుకోవాలనేదే ఎ.ఎ.ఎస్. ఉద్దేశ్యం తప్ప గరిష్ఠ పరిమితి లేదు అని పేర్కొన్నారు. కావున ఏ.జి. వారి అభ్యంతరం సరియైనది కాదు.

ప్రశ్న : ఎస్‌జిటి ఉపాధ్యాయుడు వైద్య కారణములపై సెలవుపెడితే మెడికల్ సర్టిఫికెట్ ఎం.బి.బి.ఎస్. డాక్టర్ మాత్రమే ఇవ్వాలని ట్రెజరీ వారు అభ్యంతరం తెలియజేస్తున్నారు. సరియైనదేనా?

– చిన్నబ్బాయి, విశాఖపట్నం

జవాబు : ఆంధ్రప్రదేశ్ ఫండమెండ్ రూల్స్ రూల్ 74కు సంబంధించిన అనెక్సర్-2 నందలి రూల్ 16 ప్రకారం నాన్ గెజిటెడ్ ఉద్యోగికి రిజిష్టర్ మెడికల్ ప్రాక్టీషనర్ వైద్య ధృవపత్రం ఇస్తే సరిపోతుంది.

ప్రశ్న : నేను ఎస్‌జిటిగా 18.06.2019కి 24 సం॥ల సర్వీసు నిండు తుంది. డిపార్ట్‌మెంట్ టెస్టులు పాస్ అయివున్నాను. తదుపరి ప్రమోషన్లలో నాకు ప్రమోషన్ వచ్చే అవకాశం వుంది. 24 సం॥ల స్కేలు పొందితే వచ్చే నష్టం తెలియజేయ గలరు.

– ఎం.బ్రహ్మానందం, తణుకు

జవాబు : మీరు 24 సం॥ల స్కేలు తీసుకొని పదోన్నతి పొందితే పదోన్నతి పోస్టులో ఎఫ్‌ఆర్ 22 ఎ(i) ప్రకారం ఒక ఇంక్రిమెంట్ మంజూరు చేయబడుతుంది. పదోన్నతి తదుపరి మీకు 6 సం॥లలోపు సర్వీస్‌వుంటే 24 సం॥ల స్కేలు తీసుకున్నా, తీసుకోకపోయినా ఎలాంటి తేడా వుండదు. ఇది లాభనష్టాలతో బేరీజు వేసే అంశం కాదు.

ప్రశ్న : నేను 4 నెలలు మెడికల్ లీవు పెట్టి జాయిన్ అయ్యాను. ఇంక్రిమెంట్ లీవు మధ్యలో వుంది. ఇంక్రిమెంట్ ఎప్పుడు మంజూరు చేస్తారు. అరియర్ ఎప్పటినుండి ఇస్తారు?

– గోవిందరెడ్డి, నందికొట్కూరు

జవాబు : ఇంక్రిమెంట్ తేదీనాడు క్యాజువల్ లీవు మినహా మిగిలిన ఏ సెలవులో వున్నా ఆర్థిక లాభం తిరగి విధులలో చేరిన తేదీ నుండి మాత్రమే చెల్లిస్తారు. అరియర్స్ ప్రసక్తి లేదు.

ప్రశ్న : నాకు ముగ్గురు బిడ్డలు చైల్డ్‌కేర్ లీవు మొదటి బిడ్డకు వాడుకో లేదు. మిగిలిన ఇద్దరి పిల్లలకు వాడుకోవచ్చా? ఇద్దరు పిల్లలు ఉన్నవారికి మాత్రమే అంటున్నారు. వాస్తవమేనా?

– పి.ప్రసన్నలక్ష్మి, మార్టూరు

జవాబు : జిఓ నం.132 ఆర్థిక; తేది.06.07.2016 ప్రకారం ఇద్దరు పిల్లలకు రెండు నెలల చైల్డ్‌కేర్ లీవు వాడుకోవచ్చు అని మాత్రమే ఉంది. ఇద్దరు పిల్లలు మాత్రమే కలిగి వుండాలని లేదు. కావున మీరు మిగిలిన ఇద్దరు పిల్లలకు వాడుకోవచ్చు.

ప్రశ్న : నాకు ప్రస్తుతము 56 సం॥ల వయస్సు. నేను రెండు సం॥ల క్రితం ఏపిజిఎల్ఐ పెంపుదల చేశాను. కాని బాండుకు దరఖాస్తు చేయలేదు. ఇప్పుడు దరఖాస్తుచేస్తే 55 సం॥లు దాటినాయని తిరస్కరించారు? నేను జమచేసిన సొమ్ము ఏమవుతుంది?

– సి.జి.కె.మూర్తి, విజయనగరం

జవాబు : ప్రీమియం 55 సం॥లోపు పెంపుదల చేసి బాండుకు కూడా ఆలోగానే దరఖాస్తు చేయాలి. 55 సం॥ల పూర్వం ప్రీమియం పెంచినప్పటికీ 55 సం॥ల వయస్సుదాటిన తర్వాత దరఖాస్తు చేస్తే బాండు ఇవ్వబడదు. మీరు పెంచిన ప్రీమియం తాలూకూ సొమ్ము ఎటువంటి బోనస్ లేకుండా చెల్లింపు చేయబడుతుంది.

ప్రశ్న : ఇరువురు ఉపాధ్యాయులు ఎస్‌జిటి నుండి స్కూల్ అసిస్టెంట్ గా ఒకేసారి వేరు వేరు సబ్జెక్టులలో పదోన్నతి పొందారు. హెచ్‌ఎం సీనియార్టీ లిస్ట్‌లో ఎవరిపేరు ముందు చేర్చాలి?

– రాము, మచిలీపట్నం

జవాబు : ఎస్‌డిస్ నం.2907/డి3-2/05 డిఎస్‌ఇ; తేది.28.02.2006 ప్రకారం ఫీడర్ క్యాటగిరీ అయిన ఎస్‌జిటిలో ఎవరు సీనియర్ అయితే వారే స్కూల్ అసిస్టెంట్ సీనియార్టీలో ముందుంటారు.

ప్రశ్న : నేను 24 సం॥ల సర్వీసు పూర్తిచేసే సమయానికి డిపార్ట్‌మెంట్ టెస్టులు పాస్ కాలేదు. తదువరి పాసైవున్నాను. అప్పటినుండి 24 సం॥ల స్కేలు మంజూరు చేయవలసినదిగా దరఖాస్తు చేయగా ట్రెజరీవారు తిరస్కరించుచున్నారు. సరియైనదేనా?

– పి.విష్ణుమూర్తి, నెల్లూరు

జవాబు : సరియైనది కాదు. జిఓ ఎంఎస్ నం.270 జిఏడి; తేది.30.04.1984 ప్రకారం మీరు డిపార్ట్‌మెంట్ పరీక్ష వ్రాసిన మరుసటిరోజు నుండి మీకు ఆ స్కేలు ఇవ్వాలి.

# నూతన ప్రభుత్వాలు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి



## NFWT జాతీయ కార్యవర్గం

నేషనల్ ఫోరం ఆఫ్ ఉమెన్ టీచర్స్ జాతీయ కార్యవర్గ సమావేశం మే 26న విజయవాడలో ఎంబి విజ్ఞాన కేంద్రంలో ఎన్ఎఫ్‌డబ్ల్యుటి జాతీయ చైర్మన్ ఎం.సంయుక్త అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన ప్రభుత్వాలు కొలువుదీరిన తరుణంలో విద్యారంగంపట్ల, సమాజంలో మహిళల పట్ల వారి బాధ్యత ఏపాటిదో పరిశీలించాల్సిందే. ఏమైనా కేంద్రంలో ఏర్పాటు అయిన ప్రభుత్వం ఇప్పటి వరకు మహిళా వ్యతిరేక విధానాలను అమలు చేసిందని, కనుక ఉపాధ్యాయినులుగా మనం అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు రాజేంద్రన్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న అనేక పరిణామాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తూ ఉపాధ్యాయ ఉద్యమంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు.

ఎన్ఎఫ్‌డబ్ల్యుటి జాతీయ కన్వీనర్ పి.డి.శ్రీదేవి 2018 సెప్టెంబర్ నుండి జరిగిన కార్యకలాపాల రిపోర్టును ప్రెజెంట్ చేశారు. భవిష్యత్‌లో ఎన్ఎఫ్‌డబ్ల్యుటి గా ఉపాధ్యాయినులు, విద్యార్థినులు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ మహిళా టీచర్ల సమస్యలపై దృష్టి కేంద్రీక రించాలని అన్నారు. సిపిఎస్ పోరాటంలో తెలుగు రాష్ట్రాలతోపాటు, తమిళనాడులోను మహిళా టీచర్లు మంచి పాత్ర పోషించారని అన్నారు.

అనంతరం ఎస్‌టిఎఫ్ఐ ఉపాధ్యక్షులు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఆంధ్రలో చేసి ఐక్య, స్వతంత్ర ఉద్యమాలలో మహిళల పాత్ర పెరిగిందని, సిపిఎస్ పాదయాత్రలో పాల్గొన్నారని, మన ఉద్యమాలు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎమ్మెల్సీలు గా గెలుపొందడానికి ఉపయోగపడ్డాయని అన్నారు.

ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి, ఎన్ఎఫ్‌డబ్ల్యుటి కో–కన్వీనర్ ఎన్.అరుణకుమారి భవిష్యత్ కర్తవ్యాలను ప్రకటించారు. మరో కో–కన్వీనర్ చారులత, మణిమేఘల సందేశాలనిచ్చారు.

అనంతరం కన్వీనరు రిపోర్టు, భవిష్యత్ కర్తవ్యాలు, ఆయా రాష్ట్రాలలో కార్యక్రమాలపై కె.విజయగౌరి (ఆంధ్రప్రదేశ్), సిహెచ్. దుర్గాభవానీ (తెలంగాణ), బదరున్నీషా (కేరళ), సి.జి.ప్రసన్న (ఒరిస్సా), ఆర్.వి.లత (తమిళనాడు), సోనియా (జమ్ముకాశ్మీరు), రషీదాఖతన్ (పశ్చిమబెంగాల్)లు చర్చలలో పాల్గొని రిపోర్టుపై, కార్యక్రమాలపై మాట్లాడారు. 11 ఆర్గనైజేషన్స్ నుండి మరికొంత మంది చర్చలలో పాల్గొన్నారు.

**సమావేశం ఆమోదించిన తీర్మానాలు :**

1. సావిత్రిభాయిపూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి.
2. ప్రస్తుతం మహిళలకున్న 5 లక్షల ఆదాయపన్ను రాయితీని 7 లక్షలకు పెంచాలి.
3. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల ఆత్మరక్షణ కోర్సు శిక్షణకై రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలి.
4. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని బాలికలకు రాష్ట్ర ప్రభుత్వం శానిటరీ నాప్‌కీన్స్‌ను పంపిణీ చేయాలి.
5. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా ఉద్యోగులకు, మహిళా టీచర్లకు 2 సం॥ల శిశు సంరక్షణ సెలవు అమలు చేయాలి.
6. అన్ని రాష్ట్రాలలో కెజిబివి టీచర్లకు రెగ్యులరైజ్ చేయాలి. విద్యా యాజమాన్యాలలో ఔట్‌సోర్సింగ్ వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి.

పై తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. డిమాండ్ల సాధనకై భవిష్యత్ కార్యాచరణను జూన్‌లో ప్రకటిస్తారు.

**ఎన్ఎఫ్‌డబ్ల్యుటి ఆధ్వర్యంలో మహిళా టీచర్ల రాష్ట్ర సదస్సు**

మే 26న రాష్ట్రస్థాయి మహిళా సదస్సుకు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి అధ్యక్షత వహించగా ప్రధాన వక్తగా ఐద్వా జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.పుణ్యవతి మాట్లాడారు. మహిళా ఉద్య మాలలో ఉపాధ్యాయినుల పాత్ర ఏ విధంగా ఉండాలో తెలియ జేశారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ యుటియఫ్ మహిళా ఉద్యమం బలోపేతానికి చేస్తున్న కృషిని, ప్రస్తుత విద్యారంగ పరిణామాలను విస్తృతంగా వివరించారు. ఉదయంపూట జరిగిన సదస్సులో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, కోశాధికారి కె.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎ.కె.సుందరరావులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన సదస్సుకి ఎన్ఎఫ్‌డబ్ల్యుటి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.విజయగౌరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఉద్యమాలకు పరిమితులు ఉండ కూడదని, రెట్టింపు ఉత్సాహంతో మనమంతా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సిపిఎస్ అన్ని రకాల పోరాటాలలో 40% మహిళా టీచర్లు భాగస్వామ్యం అయ్యారని అన్నారు. ఈ

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

సందర్భంగా 69 కి.మీ. 3 రోజులపాటు నడిచిన యుటియఫ్ రాష్ట్ర మహిళా కన్వీనరు విజయగౌరి, ఎల్‌డికె రాజేశ్వరి, అనిత, శ్రీలక్ష్మి, సుభాషిణి, కనకదుర్గలను సభకు పరిచయం చేశారు.

ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు కె.రాజేంద్రన్ సదస్సులో సందేశం ఇస్తూ ప్రజాస్వామ్య, లౌకిక విలువలను కాపాడు కోవడంలో, విద్యారంగాన్ని పరిరక్షించడంలో మన పాత్ర చాలా కీలకమన్నారు.

ఎన్ఎఫ్‌డబ్ల్యుటి చైర్మన్ ఎం.సంయుక్త మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మన జోక్యం పెరగాలన్నారు.

కేరళ నుండి బదరున్నీషా మాట్లాడుతూ ఆ రాష్ట్రంలో విద్య లోపేతానికి ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ఎమ్మెల్యే, ఎంపిల పిల్లలు మన బడులలో చదువుతారని, 45000 మంది అన్‌ఎయిడెడ్ నుండి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేసారని, కేరళ విద్యారంగాన్ని వివరించారు.

సదస్సులో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి, ఎన్ఎఫ్‌డబ్ల్యుటి నాయకులు చారులత, మణి మేఖల, అరుణకుమారి, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి లు సందేశాలిచ్చారు.

సదస్సుకు ఎన్ఎఫ్‌డబ్ల్యుటి కర్తవ్యాలను, తీర్మానాలను ప్రధాన కార్యదర్శి కె.విజయగౌరి తెలియజేశారు. 13 జిల్లాల నుండి మహిళా సబ్ కమిటీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సహాధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, సభ్యులు 200మంది పాల్గొన్న ఈ సదస్సులో సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలతో ఉత్సాహపరిచారు. ☯

## 203 ఉపాధ్యాయ కుటుంబాలకు రూ.1.50 కోట్ల విరాళాలు

ప్రకాశం జిల్లాలోని ఉపాధ్యాయులు అకస్మాత్తుగా మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకునేందుకు యు.టి.యఫ్ జిల్లా కుటుంబ సంక్షేమ పథకం ద్వారా ఇప్పటివరకు 203 కుటుంబాలకు 1కోటి 50లక్షల 51వేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు పథకం జిల్లా చైర్మన్ కొమ్మోజు శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ పథకం ప్రారంభించి 25సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం స్థానిక యు.టి.యఫ్ కార్యాలయంలో నిర్వహించిన పథకం జిల్లాబోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. యు.టి.యఫ్ నిర్మాత దాచూరి రామిరెడ్డిగారి ఆలోచన ద్వారా వచ్చిన ఈ పథకం ఉపాధ్యాయులు అకస్మాత్తుగా మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకునేందుకు గాను ఉపయోగపడే విధంగా ఈ పథకానికి రూపకల్పన చేశారన్నారు.

ఈ పథకంకింద జిల్లాలో ఇప్పటి వరకు 6,200మంది ఉపాధ్యాయులు చేరారన్నారు. 203 కుటుంబాలకు విరాళాలు ఇచ్చి ఆదుకున్న యు.టి.యఫ్ కార్యకర్తలు, కుటుంబ సంక్షేమ పథక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. యు.టి.యఫ్ సీనియర్ నాయకులు కె.ఆదినారాయణ మాట్లాడుతూ చనిపోయిన వారికి సంఘీభావంగా విరాళం ఇచ్చే ఈ పథకంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు.

పథకం ప్రారంభించి 25సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ విజయోత్సవ సభ నిర్వహించాలని. ఈ ఏడాది జనవరి నుంచి మరణించిన తొమ్మిది మంది ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి లక్షా 50వేల రూపాయల చొప్పున చెల్లించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో జె.కేశవరాజు, ఎం.శ్రీనివాసులు రెడ్డి, ఎస్.రవి, ఓ.వి.వీరారెడ్డి, కె.లక్ష్మినారాయణ, ఆర్.రంగనాయకులు, బి.ఆంజనేయులు, జి.ఎస్.శ్రీనివాసరావు, బి.వి.ఎస్. గుణప్రసాద్, ఎం.ఎస్ చిట్టిబాబు, బి.నాగేంద్రరావు, అబ్దుల్, ఎస్.కె.ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక

**ఇ-మెయిల్ ikyopadhyaya1975@gmail.com** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందా నంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

**- సంపాదకవర్గం**

# సదస్సులు - సమావేశాలు

**పశ్చిమగోదావరి జిల్లా**

### మేడే దినోత్సవం

**యలమంచిలి :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి సెంటరునందు మేడే నిర్వహించడమైనది. యుటియఫ్ కార్యదర్శి మంచెం వెంకటేశ్వరరావు యుటియఫ్ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడే యొక్క ఆవశ్యకతను, కార్మిక చట్టాల గురించి అవి అమలు చేసే పాలకుల యొక్క స్వార్ధపూరిత ఆలోచనల వలన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియజేశారు. యుటియఫ్ మండల శాఖ ప్రధానకార్యదర్శి బి.మాణిక్యాలరావు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, కార్మికులకు 8 గంటల పనివేళలు అని చట్టంలో వున్నా అవి నేటికి అమలుకు నోచుకోక పోవడం వల్ల కార్మికుల యొక్క శ్రమను దోపిడీ చేస్తున్నారని, ఇవన్నీ త్రిప్పికొట్టాలంటే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు అందరూ ఐక్యంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలియజేశారు.

సిఐటియు నాయకులు డి.సుధాకర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి చికాగో నగరంలో శ్రామికులు రక్తం చిందించిన రోజు మేడేగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.శ్రీనివాసు, గుత్తిందేవి శ్రీనివాస్, వి.సందీప్ కుమార్, కె.వి.రవికుమార్, జి.వి.సుబ్రహ్మణ్యం,పి.వి.సత్యనారాయణ, బి.మధుబాబు మరియు ప్రజాసంఘాల నాయకులు బాతిరెడ్డి జార్జి, కానేటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### 23వ టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రధానోత్సవ సభ




**యలమంచిలి :** 5,10 తరగతులకు 23వ టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రధానోత్సవ సభ యలమంచిలి మండలం కలగంపూడిలో ఏప్రిల్ 28న అత్యంత ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవలసిన బాధ్యత ఉపాధ్యాయులందరి పైన ఉందని తెలియజేశారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ప్రభుత్వ పరీక్షలలో ఎన్నో అవకతవకలు జరుగుతున్న ఈ రోజులలో ఎటువంటి రిమార్కు లేకుండా 23 సం॥లుగా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అనేది యలమంచిలి శాఖ యొక్క కృషికి నిదర్శనమని ఇటువంటి టాలెంట్ టెస్టు నిర్వహించడం వలన విద్యార్ధులలో దాగివున్న ప్రతిభను వెలికితీయవచ్చునని తెలియజేశారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, అధ్యక్షులు పి.జయకర్ యలమంచిలి మండల శాఖ చేస్తున్న కృషిని కొనియాడారు. జిల్లా కార్యదర్శి మరియు మండలంలో సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులందరికీ, విజేతలకు, బ్యాగులు, మెమెంటోలు పొత్తూరి బాపిరాజు, శ్రీరామాంజనేయ, బోంబే స్వీట్సు భీమవరం వారు అందజేశారు. అలాగే కలగంపూడి సర్పంచ్ పొత్తూరి బుచ్చిరాజు, కళ్యాణ మంపడం మరియు అథితులకు డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పొలిశెట్టి క్రాంతి కుమార్, బొక్కా మాణిక్యాలరావు, ఎ.కె.వి.రామ భద్రం, ఇ.డి.వి. ప్రసాద్, యస్. కపీషా, ఎమ్.అనురాధ, కె.వి.రవి కుమార్, జి.ప్రభాకరరావు, కాపా శ్రీనివాస్, గుత్తిందేవి, శ్రీనివాస్, జి.వి.సుబ్రహ్మణ్యం, వి.సందీప్ కుమార్, ఎ.వి.ఆర్.కె.పార్ధసారధి, ఎ.శ్రీనివాస్, పి.నాగశ్రీనివాస్, కె.శరత్‌బాబు, ఎస్.లక్ష్మీ, మద్దింశెట్టి శ్రీనివాస్ మరియు ప్రజా సంఘాల నాయకులు వి.శ్రీరామమూర్తి, డి.సుధాకర్, పాలకొల్లు టౌన్, రూరల్, పోడూరు, మొగల్తూరు, నర్సాపురం అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాల్గొన్న వారందరికీ యలమంచిలి మండలశాఖ పక్షాన ధన్యవాదములు తెలియజేశారు.

**చిత్తూరు జిల్లా**

### రెమిడియల్ టీచింగ్‌ను బహిష్కరించండి

**తిరుపతి :** వేసవి సెలవుల్లో, మండుటెండల్లో రెమిడియల్ టీచింగ్ దీక్షా యాప్ ద్వారా శిక్షణ తదితర కార్యక్రమాలు పెట్టాలని అధికారులు నిర్ణయించటాన్ని ఫ్యాప్టో బహిష్కరిస్తుందని, రోజు రోజుకు వేసవి తాపం పెరుగుతున్నందున విద్యార్ధులకు, ఉపాధ్యా యులకు ఇబ్బందికరమని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాలరెడ్డి అన్నారు. యుటియఫ్ తిరుపతి భవనంనందు జరిగిన తిరుపతి డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై కార్యక్రమాన్ని బహిష్కరించాలని కోరారు. ఏపిజిఎల్ఐనందు పెంచిన ప్రీమియంలకు కొత్త బాండ్ల కొరకు ఆప్లై చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి బండి మధుసూదనరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.ఎస్.నాయుడు, ఉదయలక్ష్మి, మునిరామయ్య, పట్టాభి, రెడ్డప్పరెడ్డి, కొత్తపల్లి ఆనంద్ పాల్గొన్నారు.

### ఎన్నికల విధులలో చిరుద్యోగులు బలి

**చిత్తూరు :** ఇటీవల జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్లక్ష్యంగా నిర్వహించారనే కారణంతో పదిమంది చిరు ఉద్యోగులను కేంద్ర ఎన్నికల సంఘం బలిపశువులను చేసిందని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ

మేరకు మే 22న ఆయన యుటియఫ్ నేతలతో కలిసి స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్నికల విధులలో భయ, భక్తులతో విధులు నిర్వహించి నప్పటికీ ప్రైవేట్ వ్యక్తులు చేసిన పొరబాట్లకు 10మంది ఉపాధ్యాయులపై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ సస్పెండ్ చేశారని, ఈ వ్యవహారంలో ఎలాంటి తప్పు చేయని ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఉత్తర్వులను వెంటనే రివోక్ చేయాలని ఆయన కోరారు. ఇలాంటి ఒత్తిడుల నేపథ్యంలో భవిష్యత్‌లో జరగబోయే ఎన్నికలనందు ఉద్యోగ, ఉపాధ్యాయుల సహాయ నిరాకరణ చేసే ప్రమాదం వుందని ఆయన తెలిపారు.



ఈ విలేకరుల సమావేశంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ, నేతలు రాధాకృష్ణ, సోమశేఖర్‌నాయుడు, బాషా, రెడ్డెప్ప నాయుడు, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## అనర్హులచే సార్వత్రిక మూల్యాంకనం చోద్యం చూస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి



మే ఒకటి నుంచి పది వరకు జరిగిన సార్వత్రిక పాఠశాల పది మరియు ఇంటర్ పరీక్షల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలతో ఇంటర్ మూల్యాంకనంలో కూడా నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యార్థుల జీవితాలతో ముడిపడిన ఫలితాలను ఇష్టారాజ్యంగా మూల్యాంకనం చేయిస్తున్నారని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ, జిల్లా అధ్యక్షులు ఎస్.వి.సుబ్బరాజు పేర్కొన్నారు.

స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ప్రాంతీయ మండలాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సార్వత్రిక పాఠశాల (ఓపెన్ స్కూల్) పరీక్షలు మరియు మూల్యాంక నంను జిల్లా విద్యాశాఖాధికారులు ఆదాయవనరుగా మార్చుకున్నారని విద్యార్థుల భవిష్యత్ ప్రయోజనాలను ఏ మాత్రం లెక్కచేయకుండా ఇష్టమైన రీతిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 15 నుంచి కడప మున్సిపల్ పాఠశాల (మెయిన్)నందు జరుగుచున్న ఇంటర్ మూల్యాంకనంలో అనర్హులచేత మూల్యాంకనం చేయిస్తూ నిబంధనలను తుంగలో త్రొక్కారని పేర్కొన్నారు. ఒక్కొక్క ఉపాధ్యాయుడు రోజుకు 40 పేపర్లు దిద్దవలసి వుండగా త్వరగా మూల్యాంకనం ముగించాలనే ఉద్దేశంతో రోజుకు 60 పేపర్లు పైన దిద్దిస్తున్నారని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, మస్తానయ్య, సి.వి.రమణ, దావుద్దీన్, మురళి, నాయకులు లక్ష్మీనారాయణ, వెంకట సుబ్బయ్య, నాగరాజు, సుజితో, గంగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

## ఉప విద్యాశాఖాధికారిని నియమించాలి



**ఎమ్మిగనూరు :** ఆదోని డివిజన్ ఉప విద్యాశాఖాధికారిని వెంటనే నియమించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప డిమాండ్ చేశారు. యుటియఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఐదు నెలలుగా ఆదోని డివిజన్ విద్యాశాఖాధికారి పోస్ట్ ఖాళీగా ఉందని, జిల్లా విద్యాశాఖ అధికారి ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నందున డివిజన్‌లో పాఠశాలల, ప్రధానోపాధ్యాయుల సమస్యలన్నీ అపరిష్కృతంగా వున్నాయన్నారు. ముఖ్యంగా టిసి పుస్తకం కోసం దరఖాస్తుచేసే ప్రధాన ఉపాధ్యాయులు రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. డివిజన్ ఉప విద్యాశాఖాధికారి కార్యాలయంలో పని చేస్తున్న ఒక క్లర్కు; 150 రూపాయలు బ్యాంకుకు చెల్లించాల్సి వుండగా బ్యాంకు రూ.500 అక్రమంగా వసూలు చేస్తున్నారని విమర్శించారు. సకాలంలో టిసి, పుస్తకాలు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డివిజన్‌లోని ప్రధానోపాధ్యాయులకు సంబంధించిన ఇంక్రిమెంట్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, పిఎఫ్ లోన్ల సంతకాల కొరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

జిల్లా ఉప విద్యాశాఖాధికారి పోస్ట్ ఖాళీగా ఉండటం వల్ల పాఠశాలలో పర్యవేక్షణ కరువైందన్నారు. డివిజన్‌లోని సీనియర్ మండల విద్యాశాఖాధికారిని తాత్కాలికంగా ఉప విద్యాశాఖ అధికారిగా నియమించి ఇటు పాఠశాలల పర్యవేక్షణకు, అపరిష్కృతం గా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటియఫ్ నాయకులు హను మంతు, రాఘవేంద్ర, హనీఫ్, పాపయ్య, లక్ష్మన్న, రామాంజ నేయులు, విరుపాక్షి, ప్రసాద్, అశోక్, సుధాకర్, కొలన్న, జ్ఞాన ప్రకాష్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ శిక్షణా తరగతులు

## విశాఖపట్నం జిల్లా

జిల్లా ఉద్యమ తరగతులు మే 15,16 తేదీలలో రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. ప్రారంభ సభలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కామన్ స్కూల్ విధానం అమలు చేసినప్పుడే సమాజంలో అందరికీ విద్య అందుబాటులోకి వస్తుం దన్నారు. విద్యకు అధిక నిధులు కేటాయించాలని కోరారు.

శిక్షణ తరగతులలో భాగంగా మొదటి రోజు 'సమకాలీన రాజ కీయాలు ఉపాధ్యాయుల పాత్ర' అంశమును బోధించారు. 'సరళీకరణ విధానాలు–విద్యారంగంపై ప్రభావం' అంశాన్ని రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు బోధించారు.

రెండవరోజు 'నిబంధనాలవళి–నిర్మాణం–పని పద్ధతులు' అంశాన్ని రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి 'జిల్లా ఉద్యమం–కర్తవ్యాలు' రాష్ట్ర కార్యదర్శి డి.రాము, అనంతరం ఇ–సర్వీస్ రిజిష్టర్, లీవ్‌రూల్స్ అంశాన్ని ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు బోధించారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జాకీర్ అలీ, చిన్నబ్బాయి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.నాగమణి, జిల్లా సహాధ్యక్షులు శ్రీలక్ష్మి, బోని సన్యాసి నారాయణ, పద్మనాభం, మండలశాఖ అధ్యక్షుడు టి.కృష్ణ, ప్రధానకార్యదర్శి యు.రాము తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా



ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ విశిష్టమైనదని, విభిన్న మైనదని, సంస్థ ఆశయాలకై కార్యకర్తలు కృషి చేయాలని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. మే 7,8 తేదీలలో అమలాపురం ఎంప్లాయిస్ హోమ్‌నందు జరిగిన జిల్లా ఉద్యమ శిక్షణా తరగతులకు హాజరై ఆయన మాట్లాడారు. రెండు రోజుల శిక్షణా తరగతులకు జిల్లా సహాధ్యక్షురాలు యం.విజయ గౌరి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. రెండు రోజుల శిక్షణా తరగతులను రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ ప్రారంభిస్తూ సందేశాన్నిచ్చారు. మొదటి రోజు తొలి సెషన్‌నందు వర్తమాన రాజకీయ పరిస్థితులు' పాఠాన్ని డివైఎఫ్ఐ నాయకులు పలివెల వీరబాబు బోధించారు. రెండవ సెషన్ నందు 'ఉపాధ్యాయులపై ప్రపంచీకరణ ప్రభావం' పాఠాన్ని రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు బోధించారు. మూడవ సెషన్ నందు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు 'ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ విశిష్టత' అనే అంశాన్ని ప్రజెంట్ చేశారు. 'సర్వీస్ మేటర్స్' అంశాన్ని ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.యస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు అవగాహనపరిచారు.

రెండవ రోజు రెండవ సెషన్‌నందు 'నిర్మాణం–పని పద్ధతులు' పాఠాన్ని రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ బోధించారు. 'అక్కౌంట్స్ మరియు ఆడిట్' క్లాసు కె.సత్తిరాజు బోధించారు.

శిక్షణా తరగతులలో యం.విజయగౌరి, బి.ఎన్.శివకుమార్, కె.అర్జునరావు, అనిత, బి.చిట్టితల్లి అభ్యుదయ గీతాలతో అలరించారు. శిక్షణార్థుల నుండి నూకరాజు, నాగరాజు, సతీష్, వి.వి.రమణ, పెద్దిరాజు, అనితలు క్లాసులపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. మే 7వ తేదీన తొలుత మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించడం జరిగింది.

యుటియఫ్ జిల్లా బాధ్యులు డి.వి.రాఘవులు, టి.వి.జి.జి. ఆర్.ఆర్. చక్రవర్తి, ఇ.వి.యస్.యస్.ఆర్.ప్రసాదరావు, కె.సురేష్ కుమార్, వై.మురళీమోహన్, టి.దుర్గాప్రసాద్, కె.వి.వి.నాగేశ్వరరావు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శి యస్.జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు. యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు భవిష్యత్ కర్తవ్యాలను ప్రతిపాదించగా, జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

## పశ్చిమగోదావరి జిల్లా



జిల్లా ఉద్యమ తరగతులు జూన్ 1,2 తేదీలలో ద్వారకా తిరుమలలోని వైష్ణవి కళ్యాణ మండపంలో జరిగాయి. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

శిక్షణా తరగతులకు జిల్లా అధ్యక్షులు పి.జయకర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర అంశాన్ని రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ బోధించారు. ఆడిట్ అకౌంట్స్ నిర్వహణ అంశాన్ని రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.కుమార్‌రాజా బోధించారు.

రెండవ రోజు శిక్షణా తరగతులలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి. బాబురెడ్డి 'విద్యారంగ పరిణామాలు' అంశాన్ని బోధించారు.

అనంతరం 'సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర' అంశాన్ని రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు బోధించారు. జిల్లా కార్యదర్శి బి.గోపిమూర్తి భవిష్యత్ కర్తవ్యాలను వివరించారు. రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహారావు, జిల్లా సహాధ్యక్షులు ఎ.కె.వి.రామభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.జగన్మోహనరావు, ఆర్.రవికుమార్, జిల్లా కార్యదర్శులు పి.విష్ణుమూర్తి, ఎం.వెంకటేశ్వరరావు, బి.సుభాషిణి, పి.శివప్రసాద్, ఎన్.సువర్ణరాజు, సిహెచ్.పట్టాభిరామయ్య, ఐ.వి. సత్యం, కె.వెంకటేశ్వరరావు, టి.జె.జయకుమార్, సిహెచ్.వి. సత్య నారాయణ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.బి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లు వి.శంకరుడు, ఆర్.రాజశేఖర్, వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా



జిల్లా ఉద్యమ తరగతులు మే 12,14 తేదీలలో విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగాయి. ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజంలో మమేకం కావాలని, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

శిక్షణా తరగతులకు జిల్లా అధ్యక్షులు జె.లెనిన్‌బాబు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. 'వర్తమాన రాజకీయ పరిణామాలు – విద్యారంగం' అంశాన్ని మాజీ శాసనమండలి సభ్యులు, ప్రజాశక్తి సంపాదకులు ఎంవిఎస్ శర్మ బోధించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి 'నిబంధనావళి–నిర్మాణం–పని పద్ధతులు' అంశాన్ని బోధించారు. రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణ సుందరరావు ఆడిట్ నిబంధనలకు వివరించారు.

రెండవ రోజు శిక్షణా తరగతులలో 'ఈ–ఫైలింగ్' అంశాన్ని గుంటూరు జిల్లా కార్యదర్శి కె.రవిచంద్రశేఖర్, 'ఇ–సర్వీస్ రిజిష్టర్' అంశాన్ని ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు, 'విద్యారంగ–పరిణామాలు' అంశాన్ని రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు వివరించారు. జిల్లా ఉద్యమ స్థితి, భవిష్యత్ కర్తవ్యాలను జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ వివరించారు.

శిక్షణా తరగతుల ముగింపు సభలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, సమాజ సంక్షేమంతో ముడిపడి వుంటుందన్నారు. సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు కె.భగీరధీ, టి.సీతా రామయ్య, కోశాధికారి మరీదు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా



జిల్లా ఉద్యమ తరగతులు గుంటూరులోని వైన్ డీలర్స్ కళ్యాణ మండపంలో మే 8,9 తేదీలలో జరిగాయి. తరగతులకు జిల్లా అధ్యక్షులు ఎం.డి.గౌస్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.

ప్రారంభ సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి పాల్గొన్నారు.

మొదటి రోజు 'నిబంధనావళి–పని పద్ధతులు' అంశాన్ని రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి బోధించారు. తదుపరి 'ప్రజా సంఘాలతో సంబంధాలు' అంశాన్ని సిఐటియు నాయకులు వై. నేతాజి బోధించారు. అనంతరం 'భారత దేశంలో ఎన్నికల సంస్కరణలు – ఆవశ్యకత' అంశాన్ని ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు బోధించారు.

రెండవరోజు 'సమాజం–ఉపాధ్యాయుడు' తరగతిని ప్రజాశక్తి సంపాదకులు, మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ బోధించారు.

అనంతరం 'విద్యారంగ పరిణామాలు' అంశాన్ని రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు బోధించారు. ఇ–సర్వీస్ రిజిష్టర్ – నిర్వహణ' అంశాన్ని ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్. ఎల్.ఎన్.మల్లేశ్వరరావు బోధించారు.

చివరి అంశంగా 'వర్క్‌షాప్–కర్తవ్యాలు' అంశాన్ని రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ బోధించారు. జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఐక్యఉపాధ్యాయ చందాలను పెంచటానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

మొదటి రోజు 200మంది, రెండవ రోజు 150మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస రెడ్డి, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎన్.జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా



ప్రకాశం జిల్లా ఉద్యమ తరగతులు జూన్ 1,2 తేదీలలో ఒంగోలులోని రంగా భవన్‌లో జరిగాయి. ప్రారంభ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎస్.రవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా

పాల్గొన్న ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో కామన్ స్కూల్ విధానం అవలంభిస్తుంటే మన దేశంలో మాత్రం అమలులోకి రావడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

శిక్షణా తరగతులకు జిల్లా సహాధ్యక్షులు జె.కేశవరాజు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. మొదటి రోజు శిక్షణా తరగతులలో భాగంగా 'విద్యారంగ పరిణామాలు' అంశాన్ని ఎమ్మెల్సీ వి.బాల సుబ్రహ్మణ్యం, 'నిర్మాణం - పని పద్ధతులు - నిబంధనావళి' అంశాన్ని రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి బోధించారు.

రెండవ రోజు 'రాజకీయ భూగోళం' అంశాన్ని సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ సామాజిక విశ్లేషకులు కె.వెంకటరావు, 'పెన్షన్ సమస్యలను' జె. కేశవరాజు బోధించారు. అనంతరం రాష్ట్ర కోశాధికారి కొమ్మోజి శ్రీనివాసరావు 'భవిష్యత్ కర్తవ్యాల'ను తెలిజేయశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, జిల్లా సహాధ్యక్షులు పి.రాజసులోచన, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చిత్తూరు జిల్లా



జిల్లా ఉద్యమ తరగతులు తలకోనలో మే 11,12 తేదీలలో జరిగాయి. ప్రారంభ సభకు జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సుశిక్షులైన కార్యకర్తలు ఉద్యమ తరగతుల ద్వారానే తయారవుతారని అన్నారు. జిల్లాలో సంఘం బలోపేతానికి ఈ ఉద్యమ తరగతులను వినియోగించుకోవాలని కోరారు.

శిక్షణా తరగతులకు జిల్లా గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. సంఘ నిర్మాణం-నిబంధనావళి-పని పద్ధతులు అంశాన్ని రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ బోధించారు. అనంతరం ఇ-సర్వీస్ రిజిష్టర్, లీవ్‌రూల్స్ అంశాన్ని ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.మల్లేశ్వరరావు బోధించారు.

రెండవ రోజు శిక్షణా తరగతులలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ఉద్యమ చరిత్రను బోధించారు. తదుపరి 'విద్యారంగ పరిణామాలు' అంశాన్ని రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి బోధించారు. భవిష్యత్ కర్తవ్యాలను జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు డి.నిర్మల, కోశాధికారి పి.రమేష్‌నాయుడు, జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, బి.వి.రమణ, ఎస్ఎస్ నాయుడు, టి.రఘుపతిరెడ్డి, వి.మధు, సదాశివరెడ్డి, శివారెడ్డి, కె. శేఖర్, టి.సుధాకర్‌నాయుడు, సి.పి.ప్రకాష్, బండి మధుసూదనరెడ్డి, మణిగండన్, కె.శ్రీదేవి, ఎన్.శేఖర్, ఎన్.యువరాజు, ఎస్‌పి భాష, సి.జగన్మోహన్‌రెడ్డి, దామోదరం చెట్టి, అక్రంభాషా తదితరులు పాల్గొన్నారు.

### కడప జిల్లా




కడప నగరంలోని యస్.వి.డిగ్రీ కాలేజిలో మే 9,10 తేదీలలో జిల్లా ఉద్యమ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఉద్యమ తరగతులకు జిల్లా అధ్యక్షులు ఎస్.వి.సుబ్బరాజు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. తరగతులను ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ఈ ఉద్యమ తరగతుల ద్వారా నిబద్ధత కలిగిన కార్యకర్తలు తయారవు తారని అన్నారు.

మొదటి రోజు 'నిబంధనావళి పని పద్ధతులు, నిర్మాణం-సంఘ ఉద్యమ చరిత్ర' అంశాన్ని పి.బాబురెడ్డి, 'ఇ-సేవా పుస్తకము' అంశమును రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ బోధించారు.

రెండవ రోజు శిక్షణా తరగతులలో 'మారుతున్న సమాజం-ఉపాధ్యాయుల పాత్ర' అంశమును రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, 'ప్రపంచీకరణ-విద్యారంగం' అంశమును రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు బోధించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, జిల్లా ప్రధానకార్యదర్శి జాబీర్, సహాధ్యక్షులు హరిప్రసాద్, డి.రూతు ఆరోగ్యమేరి, కోశాధికారి డి.కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శులు వై.మస్తానయ్య, వై.రవికుమార్, రామాంజనేయులు ఆడిట్ కమిటీ కన్వీనర్ రమణ, రాష్ట్ర కౌన్సిలర్‌లు యం.విజయకుమార్, గంగన్న, మాధవి, జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి దేవదత్తం, హాఫీజుల్లా, గంగ రాజు, చంద్రమోహన్ రెడ్డి, రమేష్‌జోషి, చెన్నయ్య, మురళీ, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా



జిల్లాస్థాయి ఉద్యమ తరగతులు మే 10,11 తేదీలలో రెండు

రోజులు కర్నూలు సాయిశ్రీనివాస్ గార్డెన్స్‌లో జరిగినవి. జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప తరగతులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.

మొదటి రోజు 'ప్రపంచీకరణ–ఉపాధ్యాయులపై ప్రభావం' అంశాన్ని రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి బోధించారు. తదుపరి రాష్ట్ర గౌరాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్, 'ఇ–సర్వీస్ రిజిష్టర్–నిర్వహణ – సర్వీస్ నిబంధనలు' అంశమును బోధించారు.

రెండవ రోజు 'వర్తమాన సామాజిక ఆర్థిక పరిస్థితులు–ఉపాధ్యాయులపై ప్రభావం' అంశాన్ని రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, 'సంఘ నిర్మాణం–నిబంధనావళి–పని పద్ధతులు' అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ బోధించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, జిల్లా నాయకులు ఎస్ఎం జయరాజు, జి.హేమంత్‌కుమార్, ఎన్.నర్సింహుడు, తిమ్మన్న, యుఆర్ఏ రవికుమార్, నవీన్‌పాటిల్, రఫిక్, శాంతిప్రియ, మాధవీలత, లతీఫ్, జాకీర్, ప్రసాద్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**



అనంతపురం జిల్లా ఉద్యమ శిక్షణా తరగతులు మే 13,14 తేదీలలో అనంతపురంలోని ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కాలేజిలో జరిగాయి. ప్రారంభ సభకు జిల్లా అధ్యక్షుడు యం.సుధాకర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఉద్యమ తరగతులలో పాల్గొనటం ద్వారా పటిష్టమైన సంఘ నిర్మాణం చేసుకోవచ్చని తెలిపారు.

శిక్షణా తరగతులకు జిల్లా సహాధ్యక్షులు గోవిందరాజులు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. మొదటి రోజు తరగతులలో భాగంగా 'సమాజంలోని ఉపాధ్యాయుని పాత్ర' అంశాన్ని షేక్ సాబ్జీ, 'నిర్మాణం – నిబంధనావళి – పని పద్ధతులు' అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ బోధించారు.

రెండవ రోజు తగతులలో ఉపాధ్యాయుల 'ఈ సేవా పుస్తకం–సిఎఫ్ఎంఎస్' అంశాన్ని రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్, 'ప్రపంచీకరణ–విద్యా' అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్, సిఐటియు నాయకులు రామ్మోహన్ బోధించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, గౌరవాధ్యక్షులు జయచంద్రారెడ్డి, సహాధ్యక్షులు సరళ, జిల్లా కార్యదర్శులు నాగేంద్ర, రఘురామయ్య, ప్రమీల, మోహన్‌బాబు, నరసింహప్ప, ఈశ్వరయ్య, అనిల్‌కుమార్, దేవేంద్రమ్మ, కోటేశ్వరప్ప, రామప్పచౌదరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు యుటియఫ్ చేయూత



**అయినవిల్లి :** ఇటీవల తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లి మండలం మూలపాలం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు మే 20న యుటియఫ్ అయినవిల్లి మండల శాఖ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు చేతులమీదుగా బియ్యం, దుప్పట్లు, బట్టలు, వంట సామాగ్రి 9 కుటుంబాలకు అందజేసింది. ఈ సందర్భంగా ఐ.వి. మాట్లాడుతూ బాధితులకు అండగా వుంటామని వారికి పక్కా ఇళ్ళు నిర్మించుకొనుటకు ప్రభుత్వం నుండి సహకారం అందేలా కృషి చేస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ట్రెజరర్ పి.వెంకటేశ్వర రావు, మండల గౌరవాధ్యక్షులు బి.శ్రీనివాసరావు, అధ్యక్షులు జి.బంగర్రాజు, కార్యదర్శి జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో వింత నిర్ణయాలు తగదు – యుటియఫ్

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయని ప్రభుత్వమే ప్రకటిస్తున్నా విద్యాశాఖ కమీషనర్ రెమెడియల్ క్లాసులంటూ నిర్ణయించటం విడ్డూరంగా ఉందని, నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలనీ యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ డిమాండ్ చేశారు.

మే 7 యుటియఫ్ జిల్లా కార్యాలయంలో విద్యాశాఖ అసంబద్ధ నిర్ణయాలపై ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ యాప్‌ల పేరుతో ఉపాధ్యాయులకు యాతను గురిచేస్తున్నారని విస్మయం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.వి.సుబ్బరాజు, జాబీర్, జిల్లా కార్యదర్శులు రవికుమార్, మస్తానయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సివి రమణ, నాయకులు లక్ష్మీనారాయణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **–సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# డిపార్ట్‌మెంట్ పరీక్షల శిక్షణా తరగతులు

### కృష్ణా జిల్లా




డిపార్ట్‌మెంట్ పరీక్షలపై అవగాహన తరగతులను జిల్లాశాఖ ఆధ్వర్యంలో మే 28,29 తేదీలలో రెండు రోజులు విజయవాడ ఎం.వి.విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. శిక్షణా తరగతులను ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, విద్యా సంవత్సరం ప్రారంభించకముందే అకడమిక్ క్యాలెండర్ ఇవ్వాలని 27% ఐ.ఆర్. ప్రకటించాలని కోరారు.

మొదటి రోజు శిక్షణా తరగతులలో భాగంగా ఇ.ఓ.టెస్ట్‌పై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సంజీవరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి. మనోహర్‌కుమార్ అవగాహన కల్పించారు.

రెండవ రోజు శిక్షణా తరగతులకు ప్రారంభించిన ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ పరీక్షలలో నెగెటివ్ మార్కులు తొలగించాలని, ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలని, 50 సం॥లు నిండిన వారికి మినహాయింపు ఇవ్వాలని కోరారు. రెండవ రోజు శిక్షణలో భాగంగా జిఓ టెస్ట్‌పై ప్రకాశం జిల్లా అకిమిడక్ కన్వీనర్ సి హెచ్.హనుమంతరావు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్‌పి మనోహర్‌కుమార్ అవగాహన కల్పించారు.

ముగింపు సభలో పాల్గొన్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నూతన ప్రభుత్వం కృషి చేయాలని, అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలోనే అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె.లెనిన్‌బాబు, జిల్లా సహాధ్యక్షులు కె.భగీరధీ, జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య, జి.శాంత కుమారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాయిరున్నీసాబేగం, ఎం.శ్రీనివాస రావు, జి.రమేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, ఎ.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

జిల్లాశాఖ ఆధ్వర్యంలో మే 21,22 తేదీలలో రెండు రోజులు డిపార్ట్‌మెంట్ పరీక్షలపై అవగాహనా తరగతులను గుంటూరు యుటియఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. తరగతులకు జిల్లా అధ్యక్షులు ఎం.డి.గౌస్ అధ్యక్షత వహించారు. తరగతులను రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రారంభిస్తూ ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు, విద్యారంగ కోసం యుటియఫ్ పనిచేస్తుం దన్నారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటం చేస్తూనే, వృత్తి పరంగా అవసరమైన అంశాలపై శిక్షణ యిస్తుందని అన్నారు.

మొదటి రోజు శిక్షణలో భాగంగా ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు ఇఓ టెస్ట్‌లోని పెన్షన్ సమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్ ఇఓ టెస్ట్‌పై అవగాహన కల్పించారు. సిహెచ్.హనుమంతరావు మాదిరి ప్రశ్నా పత్రంపై అవగాహన కల్పించారు.



రెండవ రోజు శిక్షణా తరగతులను రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి. బాబురెడ్డి ప్రారంభిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకొనేందుకు ఉపాధ్యాయులు సమాజంతో మమేకం కావాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై జరిగే పోరాటంలో పాల్గొనడం ద్వారా మరింత చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ పరీక్షలలో మైనస్ మార్కులు రద్దు చేయాలని, ఆన్‌లైన్ పరీక్షలు జరగడం సరికాదని అన్నారు. రెండవ రోజు శిక్షణలో భాగంగా జిఓ టెస్ట్‌పై ప్రకాశం జిల్లా కార్యకర్త సిహెచ్ హనుమంతరావు, కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, కన్వీనర్ ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**తెనాలి :**

తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో డిపార్ట్‌మెంట్ పరీక్షలపై అవగాహన తరగతులను మే 30,31 తేదీలలో నిర్వహించారు. తరగతులను ప్రారంభించిన రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటియఫ్ ఉపాధ్యాయ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్ మాట్లాడుతూ శిక్షణా తరగతుల ద్వారా ఉపాధ్యాయులు డిపార్ట్‌మెంట్ పరీక్షలలో ఉత్తీర్ణులు కావడం సులభమవుతుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తిపరమైన అంశాలతోపాటు సామాజిక సమస్యల పట్ల కూడా స్పందించాలన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మొదటి రోజు శిక్షణలో భాగంగా ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్ ఇఓ టెస్ట్‌పై అవగాహన కల్పించారు.

రెండవ రోజు శిక్షణా తరగతులలో ప్రకాశం జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ సిహెచ్.హనుమంతరావు జిఓ టెస్ట్‌పై అవగాన కల్పించారు. తరగతులకు సీనియర్ కార్యకర్త అహ్మద్ హుస్సేన్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు గయాసుద్దౌలా, జి.శాంతారావు, కె.సాంబశివరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.వి.కేదార్‌నాథ్, పి.ఎల్.జి.సూర్యప్రకాశరావు, స్మిత్, శ్రీనివాసరావు, అమర భాస్కర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభలు

గుంటూరు జిల్లా

### దాచూరి రామిరెడ్డి వర్ధంతి



**తెనాలిలో :** ఉపాధ్యాయ ఉద్యమానికి దాచూరి రామిరెడ్డి సేవలు మరువలేనివని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో రామిరెడ్డి వర్ధంతి మే 30న నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘంకోసం జీవితాన్నే త్యాగం చేసిన అమరజీవి దాచూరి అన్నారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రామిరెడ్డి కృషి ఉపాధ్యాయులందరికీ ఆదర్శమన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో నడిపించిన వ్యక్తి దాచూరి అన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుతోనే ఉపాధ్యాయుల శ్రేయస్సు ముడిపడి వుందని నమ్మిన మహనీయుడు రామిరెడ్డి అన్నారు.

జిల్లా అధ్యక్షుడు ఎం.డి.గౌస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజంతో కలిసి నడవలసిన అవసరం వుందని రామిరెడ్డి భావించారన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రామిరెడ్డి స్ఫూర్తితో సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని అన్నారు. తొలుత రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలతో అంజలి ఘటించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు గయాసుద్దౌలా, జి.శాంతా రావు, కె.సాంబశివరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.వి.కేదార్ నాథ్, సీనియర్ నాయకులు అహ్మద్‌హుస్సేన్, సూర్యప్రకాశ రావు, హరిబాబు, ఆర్.వి.ప్రసాద్, శ్రీనివాసరావు, స్మిత్, నేతాజి, బాలరాజు, కుర్రా శ్రీనివాసరావు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా

### దాచూరి ఆశయాలను కొనసాగించాలి

ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తన జీవితాన్ని ధారపోసిన ఉద్యమనేత దాచూరి రామిరెడ్డిగారి ఆశయాల సాధనకు ఉపాధ్యాయులు కృషిచేయాల్సి ఉందని ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. గిద్దలూరులోని ఎస్.ఎస్ ప్లాజాలో మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి మూడో వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా దాచూరి చిత్రపటానికి ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ సంఘనాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వి.బి.యస్. మాట్లాడుతూ దాచూరి ఎంతో నిరాడంబరమైన జీవితాన్ని గడపడమే కాకుండా సమాజ అభివృద్ధికోసం పరితపించారని చెప్పారు. తన జీవితాన్ని ఉపాధ్యాయ లోకానికే అంకితం చేసిన దాచూరి సేవలు మరువలేనివని చెప్పారు.

యు.టి.యఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి ఉపాధ్యాయులు పాఠశాలను సమాజానికి దగ్గరగా తీసుకెళ్ళాలన్నారు. విద్యారంగంలో కార్పోరేట్ భావజాలం పెంచి పోషిస్తున్న తరుణంలో దాచూరి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. జిల్లా అధ్యక్షులు ఎస్.రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో యు.టి.యఫ్ రాష్ట్ర కోశాధికారి కొమ్మోజి శ్రీనివాసరావు, మనోజ్ ఛారిట్రబుల్ ట్రస్టు నిర్వాహకులు కామూరి శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, యు.టి.యఫ్ సీనియర్ నాయకులు జి.రవీంద్రనాధ రెడ్డి, ఎం.ఇ.ఓ సూరా కాశీరంగారెడ్డి, కావడి వెంకటేశ్వర్లు, కాశీశ్వర రావు, అమరేశ్వరరావు, ఎస్.అంకిరెడ్డి, అక్కి రాజశేఖరరెడ్డి, మాలకొండారెడ్డి, శేషయ్య, పాలుగుళ్ళ రమణారెడ్డి, బి.రంగారెడ్డి, వై.మురళీ మోహన్ రెడ్డి, సిహెచ్.ఆవులరాజు, జి.శాయన్న, ఎస్.జయ చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వరెడ్డి, డి.ఖాశీం, ఎస్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### బడి మారాలి... హాజరు పెరగాలి

**గిద్దలూరు పట్టణం :** మన బడి మారాలి... అందులో పదుగురు చేరాలి... ప్రభుత్వ పాఠశాలలకు పున:వైభవం రావాలని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. గిద్దలూరులోని ఎస్ఎస్ ప్లాజాలో యుటియఫ్ వ్యవస్థాపకుడు దాచూరి రామిరెడ్డి మూడో వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకంలాగే ప్రస్తుతం విద్యారంగమూ విద్యశ్రీగా మారిపోయే ప్రమాద ముందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమేణా విద్యావ్యవస్థ కుంటు పడుతోందని, దీన్ని ప్రక్షాళన చేయాలంటే సమాజంలోని పిల్లలందరూ ఒకే రకమైన బడిలో చదవాలని సూచించారు. ప్రభుత్వ విధానాలు విద్యారంగాన్ని కూలదోసే విధంగా ఉన్నాయని, పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. సర్కారు బడుల బలోపేతానికి రాజకీయ పార్టీలు స్పష్టమైన ఎలాంటి హామీలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం విద్యారంగానికి 25 శాతం నిధులు కేటాయిస్తోందని, ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చేసిందని చెప్పారు. కేంద్రీయ విద్యాలయాల తర్వాత అక్కడి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని గుర్తు చేశారు. మన రాష్ట్రంలోనూ అదే మొత్తంలో నిధులు కేటాయించి... ఢిల్లీ మాదిరిగానే పాఠశాలలను అత్యాధునికంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల సైతం పిల్లల తల్లిదండ్రులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని కోరారు. కేరళలో ప్రభుత్వ పాఠశాలల్లో 90 శాతం ప్రవేశాలు జరుగుతున్నాయని, అక్కడి ప్రభుత్వం విద్యాభ్యాసాన్ని యజ్ఞంలా చేపడుతోందని ప్రశంసించారు. సిపిఎస్ విధానాన్ని పలు రాష్ట్రాలు రద్దు చేస్తామని ప్రకటిస్తున్నా.... కేంద్రం ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం విద్యారంగాన్ని కార్పొరేట్ సంస్థలు శాసిస్తున్నాయని యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి దుయ్యబట్టారు. కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు కొమరోలు మనోజ్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ రమణారెడ్డి భోజన వసతి కల్పించారు. యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రవి, వీరాంజనేయులు, రాష్ట్ర కోశాధికారి కొమ్మోజి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రమణారెడ్డి, ఎంఇఓలు కాశీరంగారెడ్డి, కె.వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు ఏసోబు, నాయకులు పి.రమణారెడ్డి, రంగారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు రవీంద్రరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే దాచూరికి నివాళి



**చీమకుర్తి :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే దాచూరి రామిరెడ్డికి నిజమైన నివాళని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డా॥బి. జవహర్ పేర్కొన్నారు. యుటియఫ్ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ స్థానిక దాచూరి రామిరెడ్డి భవనంలో మే 4న జరిగింది. సభకు యుటియఫ్ మండల అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా॥ బి.జవహర్ మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి చూపిన మార్గం ఉపాధ్యాయ లోకానికి చుక్కానిలాంటిదని పేర్కొన్నారు. ఉపాధ్యాయ లోకంలో రామిరెడ్డి ఒక ఐకాన్‌లాంటి వారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. స్థానిక దాచూరి రామిరెడ్డి భవనాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు.

యుటియఫ్ జల్లా అధ్యక్షులు ఎస్.రవి మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి జీవితం ఆదర్శదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళన్నారు. ఒంగోలు గెలాక్సీ గ్రానైట్ అధినేత చలువాది బదరి నారాయణ మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి ఉపాధ్యాయ రంగంలో, ఎమ్మెల్సీగా విశిష్ట సేవలందించారన్నారు. ఉపాధ్యాయ లోకానికి ఆయన పెద్దదిక్కు అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసిన రామిరెడ్డి జీవితం స్ఫూర్తిదాయక మన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యాచారి, యుటియఫ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పి.హేమలత, సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు, జెవివి మండల కార్యదర్శి చలువాది రమేష్, బొద్దికూరపాడు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బండి శ్రీనివాసరావు, యుటియఫ్ మండల కార్యదర్శి పి.రమేష్‌కుమార్, జిల్లా నాయకులు ఎస్‌కె శిలార్, ఎన్.హరిప్రసాదరావు, టి.మాధవి మాట్లాడారు.

**రామిరెడ్డి చిత్రపటం బహూకరణ :** దాచూరి రామిరెడ్డి వర్ధంతి సందర్భంగా రామచంద్రాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటేశ్వర్లు (జివి) చిత్రించిన దాచూరి రామిరెడ్డి చిత్రపటాన్ని బహూకరించారు.

**సేవా కార్యక్రమాలు :** దాచూరి రామిరెడ్డి వర్ధంతి పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ఎంఆర్‌సిలో పనిచేస్తున్న ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ ప్రసాదు, కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్, సిబ్బంది డి.నాగేశ్వరరావులకు దుస్తులు బహూకరించారు. యుటియఫ్ కోశాధికారి చలువాది శ్రీనివాసరావు, నాయకులు పి. దేవదాసు, మన్నం సుబ్బారావు, చల్లా శ్రీనివాస్, బి.వసంతరావు, జి. దామోదరరావు, ఎస్‌పి వెంకటేశ్వర్లు, పర్వతం వెంకటేశ్వర్లు, జి. ప్రతాప్, వివిధ ప్రజా సంఘాల నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, పులి ఓబులరెడ్డి పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### అలుపెరుగని పోరాట యోధుడు దాచూరి రామిరెడ్డి

దాచూరి రామిరెడ్డి 1958లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించింది మొదలుకొని తన ఊపిరి ఆగిపోయేవరకు ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం, ఉపాధ్యాయుల హక్కుల కోసం, సమాజ భద్రతకోసం జీవితన్ని త్యాగం చేసిన నాయకుడు అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ అన్నారు. కడప యుటియఫ్ ఆఫీసులో మే 7న జరిగిన దాచూరి 3వ వర్ధంతి సభ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.

ఉపాధ్యాయులు సమస్యలపై మంచి పరిజ్ఞానం కలిగి, పోరాటాలు చేయడంలో, వ్యూహరచనలో, ఐక్యఉద్యమాల నిర్వహణలో రాటుదేలిన సారథి 1981-84 మధ్య ఉపాధ్యాయులు సాధించుకున్న రీగ్రూపింగ్ స్కేళ్లు, ప్రధానోపాధ్యాయుల స్కేళ్లు, బిఇడి అర్హత లేకుండా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు 15 సం॥ల టైం స్కేలు, భాషా పండితుల 1983 అప్‌గ్రేడేషన్, ఎయిడెడ్ టీచర్ల డైరెక్టు పేమెంట్, ఎయిడెడ్ ఉద్యోగుల రక్షణ, రిటైర్మెంట్ సౌకర్యాల వంటివి ఆయన నేతృత్వంలో జరిగిన ఉమ్మడి పోరాట విజయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యస్.వి.సుబ్బరాజు, జిల్లా కార్యదర్శులు వై.మస్తానయ్య, సి.వి.రమణ, మండల నాయకులు లక్ష్మీ నారాయణ, వీరనారాయణ, మస్తాన్‌బాష, శ్రీహరి, జి.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా

### ఆదర్శనేత దాచూరి రామిరెడ్డి





**ఎమ్మిగనూరు :** యుటియఫ్ వ్యవస్థాపక కార్యదర్శి ఆదర్శనేత దాచూరి రామిరెడ్డి ఆశయాలు ముందుకు తీసుకెళ్లడం మన అందరి కర్తవ్యమని జె.యల్లప్ప, సీనియర్ నాయకులు జ్ఞాన ప్రకాష్ అన్నారు. యుటియఫ్ కార్యాలయంలో దాచూరి రామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అక్కడ ఉన్న యువకులకు వయోజన విద్య, ప్రాథమిక విద్య అందించాలని కార్యకర్తలు తెలపడంతో శిక్షణ ఇప్పించారన్నారు. 1958లో ఎస్‌జిటి ఉపాధ్యాయుడిగా వృత్తిలో ప్రవేశించి, 1959లో ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం రావూరి సమితి ప్రధానకార్యదర్శిగా ఉద్యమ జీవితాన్ని ప్రారంభించారన్నారు.

చెన్నుపాటి ఆశయాలతో ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణం కొరకు అప్పారి వెంకటస్వామి, నాదేళ్ల సీతారామాచారి, సూర్యనారాయణ రాజులతో కలిసి 1974 ఆగస్టు 10న ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఏర్పాటులో కీలకపాత్ర పోషించారన్నారు. యుటియఫ్ ఆవిర్భావం నుంచి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ 1976 నుంచి 2000 వరకు రాష్ట్ర అధ్యక్షులు, ప్రధానకార్యదర్శిగా పనిచేసిన ఫ్యాప్టో ఏర్పాటు ద్వారా ఐక్యఉద్యమాలను నిర్మించారన్నారు. దాచూరి రామిరెడ్డి సాధించిన విజయాలు ముఖ్యంగా రీగ్రూపింగ్ స్కేల్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్, ప్రధానోపాధ్యాయుల స్కేలు, భాషా పండితుల అప్‌గ్రేడేషన్ మొదలైన వాటికోసం కృషి చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాఘవేంద్ర, వై.రామాంజనేయులు, వేణుగోపాల్, పెద్దారెడ్డి, లక్ష్మన్న, కౌలన్న, అల్లాబక్షా, సుధాకర్, ప్రసాద్‌రెడ్డి, సిఐటియు నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

### పోరాట యోధుడు రామిరెడ్డి



## ఆణిముత్యాలను సత్కరించిన యుటియఫ్

**బైరెడ్డిపల్లె :** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో పదికి పది పాయింట్లు సాధించిన విద్యార్థులకు స్థానిక యుటియఫ్ కార్యాలయంలో మే 15న సత్కరించి మెమెంటోలు, ప్యాడ్‌లను బహుకరించిన జిల్లా యుటియఫ్ సిపిఎస్ కో–కన్వీనర్ శివకుమార్‌కు అభినంద నలను తెలియజేశారు. కమ్మనపల్లె ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లోకనాథం ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమా నికి హాజరై మాట్లాడుతూ అధిక ఉత్తీర్ణత సాధించి తమ సత్తాచాటిన విద్యా కుసుమాలు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. మండల పరిధిలో 17మంది విద్యార్థులు అధిక ఉత్తీర్ణత సాధించడం విశేషమన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎస్ మండల అధ్యక్షులు మోహన్, ఉపాధ్యాయులు శర్వన, శీను, ఆనంద్, సిఆర్‌పి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ఆళ్లగడ్డ :** ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడిన యోధుడు దాచూరి రామిరెడ్డి అని యుటియఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని స్థానిక యుటియఫ్ కార్యాలయంలో రామిరెడ్డి మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. యుటియఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శిగా అర్ధ శతాబ్దం పాటు ఉపాధ్యాయ సమస్యలపై ఆయన పోరాటం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు మంగరాజు, రాఘవరెడ్డి, ఐజయ్య, జివి రాజు, రామానంద కిశోర్, కుళాయి స్వామి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమ నేతకు ఘన నివాళి



**గోనెగండ్ల :** స్థానిక ప్రాథమిక పాఠశాలలో యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ జాతీయ ఉద్యమ నేత రామిరెడ్డి వర్ధంతిని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన రామిరెడ్డి చిత్ర పటానికి సీనియర్ నాయకులు రామ్మోహన్ నాయక్, పాల్, ఆనంద్ పూలమాలతో నివాళులర్పించారు. ఉపాధ్యాయ ఉద్యమాల్లో క్రియాశీలకంగా పాల్గొని సమస్యలు పరిష్కరించి స్ఫూర్తిగా నిలిచినారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నరసింహుడు, విజయ్, రామచంద్ర, మురళీ, శేఖర్, రామకృష్ణ, జిక్రియా, రాఘవేంద్ర, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

## పశ్చిమగోదావరి జిల్లా

### మున్సిపల్ సమస్యలపై యుటియఫ్ ప్రాతినిధ్యం

డిఎంఏ కన్నబాబు యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి. రమణ కాకినాడ నగరశాఖ అధ్యక్షులు ఎస్.జి.రామకృష్ణ, బిక్కిన వి.వి.ప్రసాద్, ఎండి రబ్బానీ కాకినాడలోని సాలిపేట బాలికోన్నత పాఠశాలలో కలిసి పలు సమస్యలపై మెమోరాండం ఇచ్చారు.

రాష్ట్రంలో వివిధ మున్సిపల్ మేనేజ్‌మెంట్‌కి బదిలీ అయిన ఉపాధ్యాయుల సిఎఫ్ఎంఎస్ నంబర్ జిల్లా ట్రెజరీలో అడ్మిట్ కావడానికి వీలుగా మేనేజ్‌మెంట్ వారీగా క్యాడర్ స్ట్రెంగ్త్ తక్షణం అప్రూవ్ చేసి వారికి జీతాలు ఇవ్వడానికి తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ మేనేజ్‌మెంట్ పరిధిలో విద్య విభాగాన్ని విడదీసి విద్యాశాఖ అధికారిని సిబ్బందిని నియమించాలని, హైస్కూల్ హెచ్ఎంలకి అధికారాలు బదలాయించి సకాలంలో ఇంక్రిమెంట్స్, స్కేల్స్ మంజూరు చెయ్యాలని, సర్వీస్ రిజిష్టర్‌లు అప్‌డేట్ చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది.

మెమోరాండం స్వీకరించిన కన్నబాబు మాట్లాడుతూ క్యాడర్ స్ట్రెంగ్త్ సమస్య తన దృష్టిలో ఉందని, మిగిలిన సమస్యలను కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కృష్ణా జిల్లా

### జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలి



యుటియఫ్ కృష్ణా జిల్లా శాఖ మే 10న కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్‌ని కలిసి వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రాతినిధ్యం చేశారు. కృష్ణా జిల్లా పరిషత్ పరిధిలో గల ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి పిఎఫ్ లోన్లు, పార్ట్ పేమెంట్స్ మరియు ఫైనల్ పేమెంట్స్ సత్వరమే పరిష్కరించాలని, ఉద్యోగుల ఆన్‌లైన్ డేటాలో తప్పులను సరిచేయాలని, 2018-19 ఆర్థిక సంవత్సరం పిఎఫ్ స్లిప్‌లను వెంటనే అప్‌డేట్ చేయాలని, దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న మరణించిన ఉపాధ్యాయుల బూస్టర్ స్కీమ్‌ను పరిష్కరించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ జీవిత భీమాకు సంబంధించి మరణ క్లెయిమ్‌లు సకాలంలో పరిష్కరించబడటంలేదని, మిస్సింగ్ క్రెడిట్స్ సరి చేయించాలని, ఇంకా పాలసీలు జారీచేయబడని ఉద్యోగులు 5500 పైగా ఉన్నారని, వారికి వెంటనే పాలసీ జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు ఇచ్చిన రెడ్డిగూడెం మండల విద్యాశాఖాధికారిపై శాఖాపరమైన ఎంక్వైరీ డిసెంబర్ 1న జరిగినప్పటికీ నేటికి చర్యలు తీసుకోలేదని, ఉపాధ్యాయులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్న రెడ్డిగూడెం మండల విద్యాశాఖాధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఫండ్, కృష్ణా జిల్లా కమిటీ ద్వారా వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు లోన్లు మంజూరు చేయాలని, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ జాయింట్ కౌన్సిల్‌లో సభ్యత్వంగల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం ఏర్పాటుచేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు, కృష్ణా జిల్లా యుటియఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్, జిల్లా సహాధ్యక్షురాలు కె.భగీరధి, జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య, పి.రామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సంజీవరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, విజయవాడ రూరల్ ప్రధానకార్యదర్శి ఎం.రత్నకమల్‌బాబు, విజయవాడ సిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సైదా సాహెబ్, కె.శ్రీనివాసరావు, కార్యకర్తలు పూర్ణచంద్రరావు, కొండలరావు, అనంత్, రమేష్, రమణ, లింగారెడ్డి, ఎ.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలోని మున్సిపల్ మరియు కార్పోరేషన్ హైస్కూల్స్‌లోని అన్ని ఎస్.జి.టి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి



రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ మరియు మున్సిపల్ కార్పోరేషన్ ఉన్నత పాఠశాలల్లోని అన్ని సెకండరీ గ్రేడ్ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలని యుటిఎఫ్ కృష్ణాజిల్లాశాఖ, కృష్ణా- గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావుతో కలిసి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్ కన్నబాబుకి మే 16న ప్రాతినిధ్యం చేసారు. కృష్ణాజిల్లాలోని విజయవాడ కార్పోరేషన్, గుడివాడ మున్సిపాలిటీ మరియు మచిలీపట్నం మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలల్లోని ఎస్.జి.టి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని ఎస్.జి.టి పోస్టులన్నీ 2009-2011 సంవత్సరంలో పూర్తిస్థాయిలో అప్‌గ్రేడ్ కాబడినవని, కానీ మున్సిపల్ మరియు మున్సిపల్ కార్పోరేషన్‌లలో నేటికీ అప్‌గ్రేడ్

కాలేదని డిఎంఎ దృష్టికి తీసుకువచ్చారు.డిఎంఎ వెంటనే దీనిపై తగిన చర్యలు తీసుకొని వచ్చే విద్యాసంవత్సరంలో అప్‌గ్రేడేషన్ పూర్తయ్యేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలని, అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను సమకూర్చాలని, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు కంప్యూటర్ ఆపరేటర్‌లను నియమింపచేయాలని కోరారు.

విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ప్రమోషన్ ప్యానెల్ లిస్టులు ప్రకటించి నెలవారీ ప్రమోషన్‌లు ఇవ్వాలని కోరారు. దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకొని మున్సిపల్ మరియు మున్సిపల్ కార్పోరేషన్ ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ సమస్య ను సత్వరమే పరిష్కరించాలని డిఎంఎ కు ప్రాతినిధ్యం చేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, కృష్ణాజిల్లా యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్, విజయవాడ నగరశాఖ ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసరావు, లింగారెడ్డి, డి.పూర్ణచంద్రరావు, మచిలీపట్నం పట్టణ ప్రధానకార్యదర్శి కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఎపిజిఎల్ఐ సమస్యలు పరిష్కరించాలి.



ఏపిజిఎల్ఐ సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ కృష్ణాజిల్లా శాఖ మే 22న ఆంధ్రప్రదేశ్ జీవిత బీమా జాయింట్ డైరక్టర్ కె.జాన్‌రత్నంకు ప్రాతినిధ్యం చేసారు.

కృష్ణాజిల్లా ఎపిజిఎల్ఐ కార్యాలయం పరిధిలోగల ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి జీవిత బీమా మరణక్లైయింలు సకాలంలో పరిష్కరించబడటంలేదని వెంటనే ప్రయారిటీ ప్రాతి పదికన మంజూరు చేయాలని కోరారు.

ఏపిజిఎల్ఐ మిస్సింగ్ క్రెడిట్స్ మార్చి 2018కు ముందు ఎక్కువగా ఉన్నాయని వాటిని సరిచేయుటకు ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని కేటాయించి సరిచేయించాలని, ఉద్యోగులు,ఉపాధ్యాయులు మిస్సింగ్ క్రెడిట్స్ సరిచేయించుకొనుటకు కార్యాలయానికి వచ్చిన యెడల వెంటనే స్పందించాలని కోరారు.

జిల్లాలోని ఉద్యోగులు వారి జీతములనుంచి ప్రీమియం ఎన్‌హేన్స్ చేసి ఎపిజిఎల్ఐ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపనివారు జిల్లాలో 5,500 మందికి పైగా ఉన్నారని, వారికి డిడివోల ద్వారా వెంటనే సమాచారమిచ్చి జిల్లాలో 100% ఎపిజిఎల్ఐ బాండ్స్ జారీచేయాలని కోరారు.

సిటిజన్ ఛార్టర్ననుసరించి మరణ క్లైయింలు ఎపిజిఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్స్ మంజూరు అయ్యేట్లుగా చూడాలని యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసింది.

జాయింట్ డైరక్టర్ కె.జాన్‌రత్నం సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి, జె.లెనిన్‌బాబు, ఎస్.పి.మనోహర్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు,జిల్లా సహాధ్యక్షురాలు కె.భగీరధి,జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, విజయవాడ రూరల్ ప్రధానకార్యదర్శి ఎం.రత్నకమల్‌బాబు,కంచికచర్ల మండల అధ్యక్షులు జి.వి.గంగాధర్,ఎ.గోపాలకృష్ణలు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### యాంటిసిడెంట్ రిపోర్ట్సు సకాలంలో అందించాలి



కొత్తగా ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులందరూ వారి సర్వీస్ రెగ్యులరైజ్ చేయించుకోవడం కోసం జిల్లాలోని అనేక మండలాలకు చెందిన వేలాదిమంది ఉపాధ్యాయులు యాంటిసిడెంట్ రిపోర్ట్ కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరం గడుస్తున్నా రిపోర్టులు రాక, ఒక వేళ వచ్చినా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోనే పెండింగ్‌లో వుండి పోవడం జరుగుతుందని, దానితో వారు డిఇఓ కార్యాలయం చుట్టూ తిరగవలసి వస్తోందని, ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలని, డిఇఓ ఆర్ఎస్ గంగాభవానికి యుటియఫ్ జిల్లా కమిటీ మే 18న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

వేలాదిమంది ఉపాధ్యాయులు ప్రొబేషన్ డిక్లరేషన్, రెగ్యులరైజేషన్ చేయించుకోవడానికి రెండు, మూడుసార్లు దరఖాస్తు చేయవలసి వస్తున్నదని డిఇఓకి తెలియజేయడం జరిగింది.

డిఇఓ సానుకూలంగా స్పందించి యాంటిసిడెంట్ రిపోర్టు వచ్చిన పేర్లు, నంబర్లు వెబ్‌సైట్‌లో పెట్టిస్తామని, కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా చూస్తామని, తక్షణం ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

డిఇఓను కలిసిన వారిలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, జిల్లా సహాధ్యక్షులురాలు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎన్.వి.జగదీష్‌కుమార్, రాష్ట్ర ప్రచురణల కమిటీ కన్వీనర్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు ఎండి షకీలా బేగం, జి.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

### మున్సిపల్ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

గుంటూరు జిల్లాలో ఉన్న 7 మున్సిపాలిటీలు, గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయులు, పాఠశాలలో అనేక

సమస్యలు ఎదుర్కొంటున్నాయని జూన్ 12 నుంచి నూతన విద్యా సం॥ ప్రారంభం కానున్న నేపథ్యంలో సమస్యలు పరిష్కరించి మున్సిపల్ పాఠశాలలను బలోపేతం చేయాలని మే 16న యుటియఫ్ గుంటూరు జిల్లా కమిటీ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో డిఎంఏ కె.కన్నబాబును కలిపి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల సమస్యలు...



- మున్సిపల్ ఉపాధ్యాయులందరికీ జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలి. పిఆర్సి ఏరియర్స్‌ను నగదు రూపంలో చెల్లించాలి.
- 2019 ఫిబ్రవరిలో బదిలీ, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు గత మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు. తక్షణం వారికి జీతాలు చెల్లించాలి. డిప్యుటేషన్‌లు రద్దుచేసి సొంత పాఠశాలలకు పంపించాలి.
- హెల్త్‌కార్డ్స్ జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, అందరికీ హెల్త్‌కార్డ్స్ జారీ చేయాలి.
- పండిట్, పిఇటి ప్రమోషన్స్‌లో ఎస్‌జిటిలకు అవకాశమివ్వాలి. ఆ పోస్టు లేని చోట ఎస్‌జిటి పోస్టు ఇవ్వాలి.
- పిల్లల సంఖ్యకు తగిన విధంగా పోస్టులు మంజూరు చేయాలి.
- పట్టణ, నగర శివారు ప్రాంతాలలో కొత్తగా మున్సిపల్ పాఠశాలలను ప్రారంభించాలి.
- 80మంది కంటే ఎక్కువ పిల్లలున్న పాఠశాలలకు ఎల్ఎఫ్ఎల్ పోస్టు కేటాయించాలి.
- యుఎల్‌బి కో-ఆర్డినేటర్ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. దాని స్థానంలో మండలంలో లాగా సిఆర్‌పిలను నియమించాలి.
- ఎస్‌జిటిల సీనియార్టీ లిస్టులు మెరిట్-కం-రోస్టర్‌లో తయారు చేయాలి. నిబంధనల ప్రకారం సీనియార్టీ లిస్టులు తయారు చేయాలి. సర్వీస్ రిజిష్టర్‌లు అప్‌డేట్ చేయాలి.
- గుంటూరు కార్పొరేషన్‌లోని కొన్ని పాఠశాలల్లో అందరు ఉపాధ్యాయులు బదిలీ అయిన చోట తక్షణం ఉపాధ్యాయులని నియమించాలి.
- అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల ఎస్ఆర్‌లు ఇఎల్ తదితర అంశాలు అప్‌డేట్ చేయాలి.
- అప్‌గ్రేడ్ అయిన ప్రాథమికోన్నత పాఠశాలలకు పోస్టులు శాంక్షన్ చేయాలి.
- తెలుగు మీడియంలో పిల్లలున్న పాఠశాలలకు తెలుగు మీడియం పుస్తకాలు అందించాలి.

పై సమస్యలను డిఎంఏ కన్నబాబుతో చర్చించిన ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామన్నారు. డిఎంఏను కలిసిన వారిలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి ఎన్.వి.జగదీష్‌కుమార్, మున్సిపల్ కన్వీనర్స్ సిహెచ్.రాము, కోటిరెడ్డి, చిన్నయ్య తదితరులున్నారు.

## యుటియఫ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



కాకినాడ నగరంలోని డిఇఓ కార్యాలయం వద్ద యుటియఫ్ కాజులూరు మండలశాఖ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టారు. మొదటిరోజు కాజులూరు ఎంఇఓ కెబి కృష్ణవేణి మజ్జిగ పంపిణీ ప్రారంభించగా రెండవ రోజు డిఇఓ ఎస్.అబ్రహాం ప్రారంభించారు. విద్యారంగ సమస్యలపై పోరాటంతోపాటు సమాజ సేవలో కూడా భాగస్వాములవుతున్న యుటియఫ్ కార్యకర్తలను డిఇఓ అభినందించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ సీనియర్ నాయకులు ఎస్ఎస్‌వి చలపతి మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ నినాదాలుగా యుటియఫ్ పనిచేస్తోందని చెప్పారు. ఎండ తీవ్రత పెరుగుతుండడంతో ప్రభుత్వంతో పాటు సంఘాలు, సంస్థలు కూడా ముందుకు రావాలన్నారు. యుటియఫ్ కృషిని పలువురు అభినందించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.సత్తిబాబు, సిహెచ్.ఎన్.శ్రీనివాస్, రవిశంకర్, ఐ.ప్రసాదరావు, ఎం.వి.రమణ, రామకృష్ణ పాల్గొన్నారు. ఎస్ఎస్ఏ అధికారులు విజయలక్ష్మి, ఇంటి వెంకరావు, సిఐటియు నగర అధ్యక్షులు పలివెల వీరబాబు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### పిఎఫ్ ఖాతాలను సిఎఫ్ఎంఎస్‌తో వెంటనే అనుసందించాలి

2018 జులై నుంచి పదవీ విరమణ పొందిన, చనిపోయిన ఉపాధ్యాయుల ఫైనల్ పేమెంట్లు, పిల్లల చదువులు, పెండిండ్ల కొరకు పిఎఫ్ ఋణంకోసం చేసుకొన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలనీ యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ మరియు రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ జిల్లా పరిషత్ డిప్యూటి ముఖ్యకార్యదర్శి నిర్వహణ అధికారికి ప్రాతినిధ్యం చేశారు. పిఎఫ్ ఖాతాలన్నింటిని వెంటనే సిఎఫ్ఎంఎస్‌తో అనుసంధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.వి.సుబ్బరాజు మరియు యస్.జాబిర్ పాల్గొన్నారు.

## ఉద్యమ శిక్షణా తరగతులు



విశాఖలో



ఒంగోలులో



కృష్ణాలో



అనంతపురంలో



చిత్తూరులో



గుంటూరులో



కర్నూలులో



పశ్చిమగోదావరిలో



తూర్పుగోదావరిలో

## డిపార్ట్‌మెంట్ పరీక్షల శిక్షణా తరగతులు



కడపలో



కృష్ణాలో



గుంటూరులో

## దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభలు



ప్రకాశం జిల్లా గిద్దలూరులో




కర్నూలులో




కడపలో

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 07/06/2019 Dt. of Posting 11,12/06/2019 No.of Pages : 36 Licence No. D/VJ/159/2018-20


ప్రమోషన్స్ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి ఫ్యాప్టో ప్రాతినిధ్యం


సిఆర్‌టిల సమస్యలపై గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శికి యుటియఫ్ ప్రాతినిధ్యం


ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల సమస్యలపై పిడిఎఫ్ ప్రాతినిధ్యం




రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం

## ఎన్‌ఎఫ్‌డబ్ల్యుటి సమావేశం



కన్వీనర్ పి.డి.శ్రీదేవి


ఐద్వా జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.పుణ్యవతి



ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు షేక్ సాబ్జీ



ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు రాజేంద్రన్



పాల్గొన్న మహిళా ప్రతినిధులు

To

______________________

______________________

______________________

______________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao